Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 204 Issue No :204 | మంగళవారం Tuesday | డిసెంబర్ 16, 2025 16 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# శ్రీవారికే శరగోపురం పెడతారా..?

(ముత్యాల పవన్ కుమార్)

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి

శ్రీవారి హుండీ సొమ్ము ను లెక్కించే " పరకామణి " తోనే పరాచకాలు ఆడుతున్న తీరు చూస్తుంటే అయ్యో కలికాలం పూర్తి కావస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల శ్రీవారి గుడి కి వున్న ప్రాధాన్యత, ప్రపంచానికి తెలిసిందె. ఆధ్యాత్మిక తో పాటు పర్యాటక స్థలంగా ప్రపంచంలో వాటికన్ సిటీ తరువాత శ్రీవారు కొలువై ఉన్న తిరుమల ప్రసిద్ధి గాంచింది.నిత్య కళ్యాణం పచ్చతోరణం లా తిరుమల శ్రీవారి అనుగ్రహముతో ఆ ప్రాంతం మెరిసిపోతుంటుంది. లక్షలాది భక్తులలో నిత్యం కళ కళ లాడి పోతుంటుంది..

- పరాయి దేశాల నోట్లు పరుల పాలు అవుతుంటే..
- శ్రీవారి కానుకలపైనే సీత కన్ను వేస్తారా..
- సెక్యూరిటి సిబ్బంది చేతగాని తనమే గా..
- శ్రీవారికే ఇలా అయితే సామాన్యుల గతేమిటి..
- హుండీ దొంగతనం చేసి హుందాతనం మాటలా..
- ఆలయాలకు తప్పలేదు అపవిత్రత..

ఏడుకొండల వాడ ఏమిటయ్యా ఈ దుర్మార్గం...!

అలాంటి శ్రీవారి గుడిలో వుండే హుండీలో కోట్లాదిమంది భక్తులు తమ భక్తితో, ఇష్టంతో, శ్రీవారి పై నమ్మకం తో వందలు, వేలు, లక్షలు, కోట్ల రూపాయల కానుకలు వస్తు,వాహన, నాణేల ఇలా అనేక రూపాల్లో వేస్తుంటారు.. ఆలా హుండీలో వేసిన సొమ్ము ను బయటకు తీసి లెక్కించంటమే పరకామణి అంటారు.. అక్కడ లెక్కించే వారిలో, కొంతమంది మినహా, మిగతా వారందరూ, భక్తితో పాల్గొంటారు.. శ్రీవారి సొమ్మును దొంగలించాలంటే, బయపడతారు..

2 లో



## లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు నేడు (11వరోజు) ప్రారంభమయ్యాయి. నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేటాయింపుల బిల్లును ప్రవేశపెట్టనున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం వ్యయ అవసరాలను తీర్చడానికి.. భారత సంఘటిత నిధి నుండి కొన్ని అదనపు మొత్తాలను చెల్లించడానికి, కేటాయించడానికి అనుమతి కోరుతూ నేడు లోక్‌సభలో అప్రాప్రియేషన్ (నెం. 4) బిల్లు 2025ను ప్రవేశపెట్టనున్నారు.

- మిగతా 2లో..



## దీన్ని సభలో ఎందుకు లేవనెత్తాలి ?

ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : ఇటీవల కాంగ్రెస్ చేపట్టిన ర్యాలీలో ప్రధాని మోడీనుద్దేశించి 'మోడీ మీ కోసం సమాధి ఈరోజు కాకపోతే రేపు అయినా తవ్వబడుతుంది' అని జైపూర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంజు లతా మీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీనా అన్న ఈ వ్యాఖ్యలపై సోమవారం లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోనియాగాంధీని, కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ చర్చపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ స్పందించారు. అసలు ఈ అంశంపై పార్లమెంటులో చర్చ ఎందుకు? అని ప్రియాంక ప్రశ్నించారు.

- మిగతా 2లో..



## వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

మంత్రి సత్యకుమార్ యాదవ్

- నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడిన నేత వాజ్‌పేయి అని సత్యకుమార్ కితాబు
- మోదీ పాలనలో దేశంలో పెద్ద ఉగ్రదాడులు లేవని వ్యాఖ్య
- విశాఖ, అమరావతిలో త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టులు వస్తాయన్న మంత్రి

వివరాలు 2లో..

## "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

- మంత్రి నారా లోకేశ్ పోస్టుతో సర్వత్రా ఆసక్తి
- మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర సోషల్ మీడియా పోస్ట్
- ఈ నెలలో వైజాగ్‌కు ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారంటూ వెల్లడి
- ఎవరో ఊహించగలరా అంటూ నెటిజన్లకు సవాల్
- లోకేశ్ పోస్ట్‌తో సర్వత్రా ఉత్కంఠ, ఊహాగానాలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది."వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది.

2 పేజీలో..



## సమష్టి కృషితో భవానీ దీక్షా విరమణలు విజయవంతం

- భక్తుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తీకరణ
- పటిష్ట ప్రణాళికల ఆధారిత ఎస్‌వోపీతో సత్ఫలితాలు
- ఇంద్రకీలాద్రిపై మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో..



## 'నో హెల్మెట్... నో పెట్రోల్'

- హెల్మెట్ వాడకంపై తిరుపతి పోలీసుల చర్యలను మెచ్చుకున్న సీఎం
- "నో హెల్మెట్ - నో పెట్రోల్" నిబంధన మంచి ఆలోచనన్న చంద్రబాబు
- 700 మంది పోలీసులతో బైక్ ర్యాలీ నిర్వహణను అభినందించిన సీఎం
- ర్యాలీలో స్వయంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ
- ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ప్రజలకు సీఎం విజ్ఞప్తి

2 పేజీలో..

## చైనా పార్టులు వద్దు..

రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

- భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం
- కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ
- జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం



2 పేజీలో..

## పీపీపీ మోడల్ ద్వారా వైద్య రంగంలో విప్లవం

- గతంలో 20 ఏళ్లలో పూర్తయ్యే మెడికల్ కాలేజీల నిర్మాణాలు కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతాయి
- మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700%-%2000కి పెరుగుతాయి
- పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు
- యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత, కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది
- జగన్ హయాంలో 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయ్యాయి
- వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు...గత ఐదేళ్లలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేంద్ర నిధులేబీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్య లో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు.

ప్రజాభూమి
మంగళవారం, డిసెంబర్ 16, 2025


# శ్రీవారికే శఠగోపురం పెడతారా..?

శ్రీవారి శఠగోపురం తలను తాకితే సకల పాపాలు పోయి అఖండ వైభవం కలుగుతుందని శ్రీవారి భక్తుల విశ్వాసం కానీ ఒక పాపి అలాంటి శ్రీవారికే వందల కోట్ల సొమ్మును, గత 40 ఏళ్లుగా చాటు మాటున దొంగిలిస్తేనే వున్నాడన్న విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే ప్రపంచంలోని శ్రీవారి భక్తులు అపదమొక్కులవాడైన శ్రీవారికే శఠగోపురం పెట్టేందుకు సిద్ధమవ్వడం చూసి సనాతన ధర్మానికి ఎంత చీడ పడుతుందని ఆవేదన చెందుతున్నారు. శ్రీవారు చూడదులే అని చక్కగా గుట్టుచప్పుడు కాకుండా చెలామణి అవుతుంటే శ్రీవారు కళ్ళు తెరిచారు.. ఆ దొంగను పట్టిస్తే, రాజకీయ దొంగలు ఆ దొంగను బెదిరించి కోట్లు దోచేసారని బయట పడుతున్న విషయాలు చూస్తే దేవుడి కే ఎసరు పెట్టె వారు రాజకీయ ముసుగు వేసుకున్నారా అని ఆందోళన చెందుతున్నారు. అందరి గుట్టును శ్రీవారే రట్టు చేసారని పాలకుల తెలివి తక్కువ తనం న్యాయస్థానంకి చేరింది. హుండీ సొమ్మును దోచుకున్న వ్యక్తిని, ఆ వ్యక్తిని దోచుకున్న రాజకీయ దొంగల గుట్టును, చట్టం ద్వారా విచారణ చేయించి బయట పెట్టిస్తున్నాడని శ్రీవారి భక్తుల్లో ఉంది.పరకామణి సొమ్ము ను దోచుకున్న దొంగను తాను పట్టిస్తే.. రాజకీయ, అధికార దొంగలు వదిలేస్తారా!! అని శ్రీవారికి కోపం వచ్చిందనే నానుడి వినిపిస్తోంది. కానుకుల ద్వారా భక్తులు సొమ్మును దోచుకున్న వారిని, వారికి మద్ధతిచ్చే వారిని, శ్రీవారు వదిలేయరని .ఒక సమయం లో పాలకుల మెత్త వైఖరిని, ప్రతిపక్షం మద్ధతు, హుండీ దొంగను కాపాడుకోవాటానికి ప్రయత్నం జరిగినట్లు ప్రచారం సాగినా శ్రీవారు సొత్తు ఊరికే పోదు అన్న నానుడి లేకపోలేదు. కోట్లాది మంది భక్తులు, తనకు భక్తి తో ఇచ్చిన హుండీ సొమ్మును దోచుకున్న దొంగను, రాజకీయ దొంగలు దోచుకోగా.. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న లా, మరికొందరు రాజకీయ ముసుగులో, మీడియా ముసుగులో కోట్లు దోచుకోవటానికి ప్రయత్నించినా, వారికి కాలం కలిసి రాలేదట.. కానీ వారు చేసిన బెదిరింపులు అప్పుడు బయట పడకపోయినా, మరొక విధంగా శ్రీవారే, మరొక దారిలో బయట పెట్టించి, వారిని బజారున పెట్టారన్న చర్చ ఆధ్యాత్మిక రంగంలో నడుస్తోంది. శ్రీవారితో పెట్టుకుంటే, ఎలాంటి వి ఎదురవ్వుతాయో అనుభవంతో కానీ, చాలా చాలా మందికి తెలిసొచ్చేలా పూర్తి స్థాయి విచారణ చేపట్టి దేవుడు సొమ్మునే దొంగలించడానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీవారి భక్తుల నుండి వ్యక్తమవుతోంది.

# సంపాదకీయం

## బిజెపి స్వయంకృతం !



పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోపక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పకోదగ్గ రీతిలో రాష్టానిక నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూముఅల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్టానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పడూ లేనంతగా కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ది చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్‌ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పలా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది.
తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

## పీపీపీ మోడల్ ద్వారా
# వైద్య రంగంలో విప్లవం

కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పీపీపీ మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదే పనికి 20 ఏళ్లు పడుతుందని వివరించారు. పీపీపీ విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700%-%2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని, పీపీపీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హై-క్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సీపీ పాలనలో వైఫల్యాలు**

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలను కూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిందని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

**ప్రజలకు భవిష్యత్ లాభాలు**

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పీపీపీ మోడల్ ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700%-%2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్‌సీపీ చేసే 'నాటకాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. పీపీపీ మోడల్ ద్వారా పేదలకు, మధ్యతరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

**కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం**

వైఎస్సార్‌సీపీ "కోటి సంతకాల సేకరణ" పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాదుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి ముందడుగు వేస్తోంది, వైసీపీ చేస్తున్న వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

## సమష్టి కృషితో భవానీ దీక్షా విరమణలు విజయవంతం

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :** సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, భాగస్వామ్యంతో భవానీ దీక్షల విరమణల ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం భవానీ దీక్షల విరమణల కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవానీ భక్తులతో మాట్లాడి ఏర్పాట్లపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదానం, లడ్డూ ప్రసాదం కేంద్రాలతో పాటు క్యూలైన్లలోని భక్తులతో మాట్లాడారు. అనంతరం ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ లక్ష్మీశ.. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులతో కలిసి మాట్లాడారు. దాదాపు ఆరు లక్షల మంది భవానీ భక్తులు వస్తారని ముందే అంచనా వేసుకొని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశామని.. ఇప్పటి వరకు 5.27 లక్షల మంది వచ్చారని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, విజయవాడ నగరపాలక సంస్థ, అగ్నిమాపక, ఇరిగేషన్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆధునిక సాంకేతికత, డ్రోన్ అనలిటిక్స్ సహాయంతో, అనుసంధానంతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ) మంచి సేవలందించిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూశామని, హోల్డింగ్ ప్రాంతాలు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, పుణ్య స్నానాలు, కేశఖండన శాల వద్ద ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈసారి భక్తులు కోరినన్ని లడ్డూలు అందించినట్లు తెలిపారు. నాలుగువేల మంది పోలీసు సిబ్బందితో దాదాపు ఆరువేల మంది అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో సేవలందించారన్నారు. 21.25 లక్షల లడ్డూలు అందించామని, 2,13,645 మంది అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. పటిష్ట ప్రణాళికల ఎస్‌వోపీతో సత్ఫలితాలు వచ్చాయని.. అందుకే దసరా మహోత్సవాలను డాక్యుమెంటేషన్ చేశామని.. భవానీ దీక్షా విరమణలను కూడా దీనికి జతచేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు ఉత్సవాలకు ఈ పుస్తకం కరదీపికలా, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.



100 శాతం విజయవంతం: పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ
అందరి భాగస్వామ్యంతో భవానీ దీక్షా విరమణల కార్యక్రమం 100 శాతం విజయవంతమైందని ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. ఆలయ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం బ్రహ్మాండంగా సాఫీగా జరిగిందన్నారు. అన్ని వర్గాల నుంచి సానుకూల ఫీడ్‌బ్యాకు లభించిందని తెలిపారు. నిర్మాణాత్మక సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.
ఆలయ ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ.. భవానీ భక్తులకు మంచినీటి బాటిళ్లతో పాటు బిస్కట్లు, పాలు అందించామని.. 15 లక్షలకు పైగా నీటి బాటిళ్లు అందించామని తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా భవానీ భక్తులకు ప్రత్యేకంగా ఉచిత దర్శన ఏర్పాట్లు కొనసాగుతాయని వీకే శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.

## 'నో హెల్మెట్ - నో పెట్రోల్'



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం 'నో హెల్మెట్ – నో పెట్రోల్' నిబంధనను తీసుకురావడం హర్షణీయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ నిబంధనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు 700 మంది పోలీస్ సిబ్బందితో భారీ ఎత్తున హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించడాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్వయంగా పాల్గొనడం ద్వారా ప్రజలకు మంచి సందేశం ఇచ్చారని కొనియాడారు. ఉన్నతాధికారుల భాగస్వామ్యం సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ప్రజల్లో కూడా బాధ్యతను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చే నిబంధనలు, సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు సూచించారు.

# చైనా పార్టులు వద్దు..

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు.ది ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.





## లోక్‌సభలో గందరగోళం

అలాగే ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టానికి పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజన అనేపేరు మార్చేందుకు ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేడు లోక్‌సభలో ఒక కాంగ్రెస్ ఎంపి ప్రధాని మోడీనుద్దేశించి దుర్భాలాషలాడారని ఆరోపించారు. ఒక ర్యాలీలో కాంగ్రెస్ ఎంపి ఆ పార్టీ అగ్రనాయకుల సమక్షలో ప్రధాని మోడీకి సమాధి తవ్వాలని రెచ్చగొట్టేలా మాట్లాడారు. దీనికి కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో సభ మధ్యాహ్నం 12కి వాయిదా పడింది.




## దీన్ని సభలో ఎందుకు లేవనెత్తాలి ?

నేడు పార్లమెంటు వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర పార్లమెంటరీ మంత్రి కిరణ్ రిజిజు తానే స్వయంగా సభా కార్యకలాపాలకు ఎందుకు అంతరాయం కలిగిస్తున్నారని మీరు (మీడియా) అడగరు. కనీసం వేదిక నుంచి ఎవరు అనలేదు. మోడీనుద్దేశించే అన్నవ్యాఖ్యలు అస్పష్టంగా ఉన్నాయి. అయితే, ఈ విషయాన్ని సభలో ఎందుకు లేవనెత్తుతున్నారు? వారు (అధికార పక్షం) సభను నడపాలని కోరుకోవడం లేదు. ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాలని మేము డిమాండ్ చేశాము. కానీ వారు కాలుష్యంపై చర్చ జరగనివ్వడం లేదు' అని ఆమె అన్నారు.
కాగా, ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేపట్టిన ర్యాలీలో జైపూర్ మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంజు లతా మీనా మాట్లాడుతూ 'మోడీ త్వరలోనే నీ సమాధి తవ్వబడుతుంది. నేడు కాకపోతే రేపు అని ఆమె ప్రజలనుద్దేశించి అన్నారు. మోడీ ఓట్లను రిగ్గింగ్ చేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ కూడా వారికి సహకరిస్తుంది. ప్రధాని ఉపాధి, యువత, మహిళలు, రైతుల గురించి మాట్లాడరు. ఆయన ఎప్పటికప్పుడు ప్రజల్ని సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తారు అని ఆమె అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే పార్లమెంటులో జెపి నడ్డా, కిరణ్ రిజుజు కాంగ్రెస్ మండిపడ్డారు.

## వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

**ప్రజాభూమి ప్రతినిధి, నెల్లూరు :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్ఫూర్తిగా తీసుకునే ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని పాలిస్తున్నారని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వాజ్‌పేయి వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, పాలనా శైలి మోదీకి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. నెల్లూరులో జరిగిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర' సభలో ఆయన ప్రసంగించారు. వాజ్‌పేయిని అత్యంత దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయన గొప్పతనాన్ని అర్థంచేసుకున్నానని సత్యకుమార్ చెప్పారు. 63 ఏళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా, బీజేపీ కేవలం రెండు సీట్లు గెలిచినప్పుడు కూడా ఆయన మనోస్థైర్యం కోల్పోలేదని గుర్తుచేశారు. "అపజయాన్ని అంగీకరించను, కాలం రాసిన రాతను మారుస్తా" అంటూ కవిత్వం ద్వారా ఆయన చూపిన ఆత్మవిశ్వాసమే బీజేపీకి కొత్త మార్గం వేసిందని తెలిపారు. వాజ్‌పేయి వేసిన బాటలోనే నరేంద్ర మోదీ వంటి ఎందరో నేతలు ఎదిగారని, ఆయన స్ఫూర్తితోనే మోదీ దేశ ప్రధాని అయ్యారని సత్యకుమార్ కొనియాడారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్టానికి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే విశాఖపట్నం, అమరావతిలో మెట్రో రైలు ప్రాజెక్టులు రానున్నాయని మంత్రి ప్రకటించారు.
రక్షణ, వ్యవసాయ రంగాల్లో వాజ్‌పేయి నాటిన విత్తనాలే నేడు ఫలాలు ఇస్తున్నాయని చెప్పారు. పాకిస్థాన్‌కు స్నేహహస్తం అందించినా కుట్రలు ఆపకపోవడంతో సమరానికి సిద్ధమై బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. గడచిన 11 ఏళ్ల మోదీ పాలనలో దేశంలో ఒక్క పెద్ద ఉగ్రదాడి కూడా జరగలేదని, సర్జికల్ స్ట్రైక్స్‌తో భారత్ తన సత్తా చాటిందని తెలిపారు.

# భవాని దీక్ష విరమణ ఏర్పాట్లు విజయవంతం



## 80 మెట్రిక్ టన్నుల భవాని దుస్తులను తొలగించాం విఎంసి సిబ్బందిని అభినందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర భవాని దీక్ష విరమణ ఏర్పాట్లలో చివరి రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, మోడల్ గెస్ట్ హౌస్, వాటర్ పాయింట్లు, టాయిలెట్ల పాయింట్లు, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియా, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవాని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అధిక మొత్తంలో వాటర్ పాయింట్లలో త్రాగునీటి వాటర్ బాటిల్ స్టాక్ లను పెట్టుకుంటూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన భవాని దీక్ష విరమణ ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించినందుకు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, వి ఎం సి సిబ్బంది, వారి కృషిని అభినందించారు. త్రాగునీటి సౌకర్యాలలో ఎటువంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ బాటిల్ స్టాక్ లను నింపుకుంటూ క్యూ లైన్ లో వచ్చే వారికి త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో హెడ్ వాటర్ వర్క్స్ నుండి వాహనాల సౌకర్యాలతో స్టాక్ పాయింట్లలో ఎప్పటికప్పుడు త్రాగునీరును స్టాక్ చేసుకుంటూ, అక్కడనుండి ఏర్పాటు చేసిన 68 ప్రదేశాలలో వాటర్ పాయింట్లలో త్రాగునీరు అందుబాటులోకి తీసుకొస్తూ, కమాండ్ కంట్రోల్ రూమ్ సహాయంతో అవసరమైన ప్రతినిత్యం వెంటనే వాటర్ బాటిల్స్ ఉండేటట్టు చూసుకున్నాం అని అన్నారు. 300 ఇంజనీరింగ్ అధికారులు, వెహికల్ డిపో సిబ్బంది సమన్వయంతో 22 లక్షల వాటర్ బాటిళ్ళు, 8 లక్షల వాటర్ ప్యాకెట్లు, ఎటువంటి అంతరాయం లేకుండా పంపిణీ చేశామని అన్నారు. 28 ప్రదేశాలలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన మరుగుదొడ్లను ప్రజలకు అందిస్తూ, మరుగుదొడ్లు పరిసర ప్రాంతాలలో కూడా ఎటువంటి దుర్వాసన రాకుండా 15,000 లీటర్స్ సెంటెడ్ ఫినాల్ తో ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నారని , 25 గల్ఫర్ వాహనాలతో ఎప్పటికప్పుడు మరుగుదొడ్ల వ్యర్థాలను తొలగిస్తున్నారని, తాత్కాలిక మరుగుదొడ్ల విషయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసుకున్నారు అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 8 చెప్పుల స్టాండ్ మరియు సామాన్లు భద్రపరచు ప్రదేశమును ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి సామాన్లను ఉచితంగా భద్రపరిచారని తెలిపారు. 350 మంది ఎస్టేట్ విభాగం నుండి ఈ ఏర్పాటులలో దీని నిమిత్తం పని చేశారని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేకంగా 1690 పారిశుద్ధ్య కార్మికులతో మూడు షిఫ్ట్ లలో పారిశుద్ధ్యంలో ఎటువంటి లోటు లేకుండా ఎప్పటికప్పుడు తాగేసి పడేసిన వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పాల గ్లాసుల వ్యర్థాలను తొలగిస్తూ, ఘాట్ల వద్ద భవానిల దుస్తులు తొలగిస్తూ, గిరి ప్రదక్షిణ, దర్శనాల రహదారుల్లో 3500 డస్ట్ బిన్నులు, 25 ప్రదేశాలలో 60 కంపాక్టర్ బిన్నులను, ఆ వ్యర్థాలను తొలగించేందుకు ట్రాక్టర్లు, డీసీఎం వాన్లు, సిఎన్జి ఆటోలు, కంపాక్టర్ వంటి వాహనాలను ఉపయోగించి పారిశుద్ధ్య నిర్వహణ చేస్తూ, 250 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ పౌడర్ దర్శన రహదారుల్లో వేశారని, భవాని విడిచిన దుస్తులను, కన్వేయర్ బెల్ట్, వాహనాల సహాయంతో ఎప్పటికప్పుడు తొలగిస్తూ, మెరుగైన పారిశుధ్య నిర్వహణ తో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణన్ని కల్పించామని అన్నారు. ఇప్పటివరకు దాదాపు 380 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను, 80 మెట్రిక్ టన్నుల భవాని దుస్తులను తొలగించారని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ప్రత్యేకంగా గిరి ప్రదక్షణ మార్గం లో 200 మంది సిబ్బందికి విధులు కేటాయించామని, భవాని దీక్ష విరమణ లో ఎక్కడ అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు వివిధ ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న వారు, వారి అవసరాలను, డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తూ, కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు మూడు షిఫ్ట్ లలో పని చేస్తున్న సిబ్బంది తో మాట్లాడి ఎక్కడ ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకున్నామన్నారు. భవాని దీక్ష విరమణ ఏర్పాట్లలో విజయవాడ నగరపాలక సంస్థ వారు చేయవలసిన ఏర్పాట్లలో విజయవంతంగా నిర్వహించినందుకు వివిఎంసి సిబ్బందిని అభినందించారు.



## అకడమిక్ ఇన్స్ట్రక్టర్ ల నియామకం

పెద్ద దోర్నాల ప్రజాభూమి
దోర్నాల మండలంలో ఇద్దరు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ లను నియమించడం జరిగిందని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు. దోర్నాలమండలంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్,తిమ్మాపురంనందు చెల్లి. మల్లేశ్వరిని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,బి.సి చిన్నగుడిపాడునందు లింగాల సలోమిని అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గానియమించడం జరిగింది. ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ తెలిపారు.నియామక పత్రాలను అందించడం జరిగింది. సోమవారం విధులలోచేరడం జరిగింది.వీరికి గౌరవ వేతనం క్రింద నెలకు రూ. 10000/- ఇవ్వడం జరుగుతుందిఅని మండల విద్యాశాఖ అధికారిబి. మస్తాన్ నాయక్ తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



పెద్ద దోర్నాల ప్రజాభూమి
పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని శ్రీశైలం రోడ్డు డివైడర్ పై ఉన్న,వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మొగిలి గుప్తా పప్పతి పెద్ద సుబ్బారావు బొగ్గర రమేష్ యక్కలి యోగి నారాయణలు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక దృఢ నిశ్చయముతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని నిస్వార్థ సేవను నింపాలని, ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాటలేదని అన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మాత్మతోనే నాంది ఫలితాలు అన్నారు. రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి జరుపుకుంటున్నామన్నారు.సందర్భంగా శ్రీశైలం రోడ్డు డివైడర్ పై ఉన్నశ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం



వద్ద ఉన్న విగ్రహాలకు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులుపూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు అన్నారు.ఈసందర్భంగా తంగిరాల రామిరెడ్డిమాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. పొట్టి శ్రీరాములుతన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని. ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని,దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు.భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. శ్రీరాములు దీక్ష,త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు.ఈచారిత్రక ఘట్టం దేశంలోని ఇతర భాషా సమూహాలకూ స్ఫూర్తినిచ్చి,భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష,సంస్కృతి,తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములుచేసినఈ మహోన్నత త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. ఆశయాలకు అనుగు ణంగా, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మొగిలి గుప్తా,మొగిలి సాయికుమార్,మొగిలి లక్ష్మీనారాయణ అప్పతి పెద్ద సుబ్బారావు తంగిరాల రామిరెడ్డి బొగ్గలకు రమేష్ గజవల్లి బాల శేఖర్ హెచ్చ సుబ్బారావు యక్కలి. యోగి నారాయణ ఊటుకూరి ఆర్యవైశ్య సంఘం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవాని స్వాములకు తప్పిన పెను ప్రమాదం

పెద్ద దోర్నాల ప్రజాభూమి
ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఫారెస్ట్ చెక్ పోస్ట్(గణపతి)సమీపంలోనీ మూలమలుపు వద్ద విశాఖ పట్నం నుండి శ్రీశైలం వెళుతున్న శ్రీ దుర్గా ట్రావెల్స్ ప్రైవేట్ టూరిస్ట్ బస్సు బ్రేకు ఫెయిల్ అయి అదుపుతప్పి సోమవారం ఉదయం డివైడర్ మధ్య లోదూసుకే వెళ్ళింది.బస్సులో భవాని






స్వాములు40 మంది ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.దోర్నాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.భవాని స్వాములకు తప్పిన పెను ప్రమాదం.



## దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి

పెద్ద దోర్నాల ప్రజాభూమి
ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలవేసిఆత్మార్పణ దినోత్సవాన్ని చరిత్ర విభా గం సీహెచ్.కృష్ణ రెడ్డి రాజనీతి శాస్త్రం విభాగం బొట్టుకు ఎల్లా రావు ఆధ్వ ర్యంలో సోమవారంఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పోరాట పటిమ అకుంఠిత దీక్ష ఆయన మనోబలం గురించి విద్యార్థులకు వివరించారు. మన రాష్ట్రం ఉన్నంతవరకు శ్రీరాములు అమరజీవిగా ఉంటారని ఆయన సేవలను కొనియాడురు. పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించామన్నారు.ఈకార్యక్రమంలోభాగంగా కళాశాలలోనిర్వహించిన క్విజ్,వకృత్వ పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాలలో రైతులు సాగుచేసిన మిరప పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి



పెద్ద దోర్నాల ప్రజాభూమి
దోర్నాల పెద్దారవీడు మండలలోని బొమ్మలాపురం, సానికవరం,చాట్లమిట్ట గ్రామాలలో రైతులు సాగుచేసిన మిరప తోటలను సందర్శించి రైతులకు తామర పురుగు నివారణకు మార్గాలు సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉద్యాన శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు తామర పురుగు నివారణకు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.మిరప సాగు చేసే రైతులు రక్షక పంటగా జొన్న, సజ్జ వంటి పంటల చేను చుట్టూ రెండు లేదా మూడు వరసలు విత్తుకోవాలని తద్వారా రసం పీల్చు పురుగు, లాల్వ ఉధృతిని అరికట్టవచ్చని తెలిపారు.

బులుగు రంగు, పసుపు రంగు జిగురుఅట్టలను ఎకరాకు 40 చొప్పున పంట కంటే ఎత్తులోపెట్టుకోవడం ద్వారా తెల్ల దోమ, తామర పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని సూధచిం చారు. కొత్తగా నాటిన మిరపలో ఫిప్రోనిల్ గుళికలను ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లుకోవడం ద్వారా తామర పురుగును 45 రోజుల వరకు పంటకు ఆశించకుండా నివారించుకోవచ్చని తెలిపారు.బవేరియా బాసి యానా లేదా వర్టిసీలియం లెకాని లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున 5 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పిచికారి చేయడం ద్వారా తామర పురుగును నియంత్రించవచ్చని తెలిపారు.10000 పి.పి.ఎమ్ వేపనూనె 2 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పురుగు మందుతో కలుపుకొని పిచికారి చేయడం ద్వారా తామర పురుగును సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. రైతు సోదరులు కేవలం పురుగుమందులు మాత్రమే కాకుండా జీవనియంత్రణ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా తామర పురుగును సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. అన్ని మ ండ లాల్లో



మిరప పండించే గ్రామాల్లో పర్యటించి రైతులకు తామరపురుగు నివారణకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త మేయర్ ప్రజల సమస్యపై దృష్టి

ప్రజాభూమి,కడప సిటీ :
సోమవారం నాడు కడప నగ రంలోని రాజంపేట బైపాస్ రో డ్డు వైఎస్ఆర్ సర్కిల్ వద్ద గల వై ఎస్ ఆర్ మెమోరియల్ పా ర్క్ ను,నేషనల్ హైవే పై ఏర్పడిన రోడ్ గుంతలను ఆయన మార్నింగ్ విజిట్లో భాగంగా ఈరోజు పాక సురేష్ కుమార్,డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నగ రపాలక సంస్థ అధికారులు, నే షనల్ హైవే అధికారులు,ఆర్ &బి అధికారులతో కలిసి సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ మెమోరియల్ పార్క్ వద్దగ ల రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు పైకి ఎక్కు స్టెప్స్ కుసపోర్ట్ దే బ్బ తినందున కడప వెంటనే సపోర్ట్ స్టాండ్,పార్క్ సుందరీ కరణ పనులను నగరపాలక సంస్థ అధికారులు ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ ధనలక్ష్మి, ఆర్టికల్చ ర్ ఏఈ శ్రీకాంత్, AE ప్రశాంత్ లకు పార్కు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్&బి ఏఇ గిరీశ్వరావు, నేషనల్ హైవే డిఇ చంద్ర శేఖర్ రెడ్డి,ఏఇ విశ్వ నాథ్ లతో కడప - తిరుపతి హైవే రోడ్డు పై ఏర్పడిన గుంతల వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని, యాక్సిడె ట్లు జరగకుండా ఉండేందుకు వెంటనే రోడ్డు ప్యాచ్ వర్క్ ల ను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కా ర్పొరేటర్ బాలస్వామి రెడ్డి,రెడ్డయ్య ,4వ డివిజన్ ఇంచార్జ్ ఆర్ వి రమణ,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వినోద్ 2వడివిజన్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి,మూడవ డివిజన్ ఇన్చార్జులు నజీర్, బుజ్జి పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు

### - పేదలకు దుప్పట్లు పంపిణీ




ప్రజాభూమి, వేంపల్లె
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం అవోపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దాతల సహకారంతో పేదల కు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన త్యాగశీలి, మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, దాతలు, అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విషపు గుళికలు తిని వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాభూమి,పులివెందుల టౌన్
కట్టుకున్న భార్య అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో భార్య బాధలు చూడలేక ఒక వృద్ధుడు మూడు లక్షల రూపాయలు అప్పు



చేసి భార్యకు వైద్యం చేయించాడు. అయితే వైద్యం కోసం చేసిన అప్పు తీర్చలేక విషపు గుళికలు తిని జగన్మోహన్ రెడ్డి (61) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. పులివెందుల పట్టణం జెండా మాన్ వీధికి చెందిన జగన్ మోహన్ రెడ్డి అనే వృద్ధుడు ఆటో నడుపు కుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. జగన్మోహన్ రెడ్డి కొడుకు, కూతురు ఉండగా వారికి వివాహాలు అయిపోయాయి. అయితే జగన్ భార్య పద్మావతి అనారోగ్య పాలు కావడంతో ఆమె వైద్య చికిత్స కోసం దాదాపు మూడు లక్షల రూపాయలు అప్పు చేశాడు. తీసుకున్న అప్పుకు వడ్డీలు చెల్లించలేక జీవితంపై విరక్తి కలిగి తన నివాసంలో విషపు గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి జగన్మోహన్ రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రుల చికిత్స పొందుతూ సోమవారం జగన్మోహన్ రెడ్డి మృతి చెందాడు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిమోతి తెలిపారు.

## మద్దిమానుగురప్ప స్వామిని దర్శించుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజా నాగేంద్ర

ప్రజాభూమి పోరుమామిళ్ల :
మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజా నాగేంద్ర మద్దిమాను గురప్ప స్వామిని దర్శించుకుని పూజలుఆచరించి తీర్థ ప్రసాదములు తీసుకున్నారు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ మాట్లాడుతూ .. ఈ మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానం మన ప్రాంతమే కాకుండా కర్నూలు నంద్యాల అనంతపురం సత్య సాయి అన్నమయ్య చిత్తూరు జిల్లాల నుంచి భక్తులు విరివిగా వస్తుంటారు.

భక్తులందరికో ఇలవేల్పు దైవం ఈ మద్దిమాను గురప్ప స్వామి కొన్ని తరాలుగా భక్తులకు కొంగు బంగారమై ఇక్కడే పొంగళ్ళు పెట్టుకొని పుట్టు వెంట్రుకలు తీయించు కుంటూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల ఆచరిస్తూ ఉంటారు భక్తులందరికీ అన్నిసౌకర్యాలు ఉన్నాయి ఈ దేవస్థానం ఇంతకు పదింతలుగా అభివృద్ధి చెందాలని



భక్తుల కోరికలు నెరవేరాలని స్వామివారిని ప్రార్థించాను అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భర్త మరియు పోరుమామిళ్ల మండల బిజెపి అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు ఆచరించారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 16, డిసెంబర్ 2025

## ఎంపీ క్యాంపు కార్యాలయంలో వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములుకు నివాళులు




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

మాజీ హోం మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక నేతలు కార్యాలయ సిబ్బంది పటేల్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహానుభావులు దేశం కోసం చేసిన కృషిని, త్యాగాలను ప్రస్తు తించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది సంస్థానాలన్నిటినీ విలీనం చేసి దేశ సమైక్యతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని వక్తలు కొనియాడారు. అదేవిధంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని సంకల్పించి 58 రోజుల కఠోర నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తుచేసుకున్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఫౌండేషనల్ లిటరసీ-న్యూమరసి కార్యాచరణ పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ప్రాథమిక తరగతుల (1 నుంచి 5) విద్యార్థులు భాషా, గణిత నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-2) కొవ్వలి ఆనంద్‌కుమార్ సూచించారు. హామీతో కూడిన పునాది అక్షరాస్యత-సంఖ్యాజ్ఞానం 75 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 6వ రోజు కార్యక్రమాలను ఆయన ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఆగిరిపల్లి మెయిన్‌లో పర్యవేక్షించారు. 3వ తరగతిలో 'సున్నా పరిచయ భావన'పై దోశమ్మ-దోశ ఆటను ఉపాధ్యాయిని సర్నాల అరుణ నిర్వహించగా, 5వ తరగతిలో కరెన్సీ ద్వారా కూడుకలు చేయుట అనే అభ్యాస కృత్యాన్ని ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి విజయదుర్గ, భీమవరపు హర్షవర్ధని పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశానికి స్ఫూర్తిదాయక మహనీయుడని వక్తలు పేర్కొన్నారు. సత్యం, అహింస మార్గంలో నడు చుతూ తెలుగు ప్రజల ఆకాంక్షను సాధించేం దుకు ఆయన తన జీవితాన్నే అర్పించారని తెలిపారు. నిరాహార దీక్షతో రాష్ట్ర సాధనకు బాటలు వేసిన మహోన్నత త్యాగశీలి పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆగిరిపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకట రత్నం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాము లు 73వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆగిరిపల్లి పెద్దకోతాయి సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీజీ ల విగ్ర హాల వద్ద పొట్టి శ్రీరాముల వారి చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్యవైశ్య ప్రముఖులు జూలూరు చంద్రమౌళీశ్వర రావు, మదుపల్లి గోపాల్, వై.నరసింహామూర్తి, ఎస్.సాంబశివరావు, కే.ముక్తేశ్వరరావు, వై.ప్రణీత్, వై.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రమంతా సంతోషాలు వెల్లివిరియాలి

### హోం మంత్రి అనిత



ప్రజాభూమి – ఏలూరు

శతాబ్దకాలానికి పైగా హేలాపురి ప్రజలందరిచే ఇలవేల్పుగా పూజలందుకుంటోన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రమంతటా సంతోషాలు వెల్లివిరియాలని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు. ఎంతో విశిష్టత కలిగిన ఏలూరు జాతరను చూసేందుకు, అమ్మ ఆశీస్సులు పొందేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఏలూరు తూర్పువీధి, పడమర వీధి జాతర్లలో కొలువుదీరిని అమ్మవార్లను మంత్రి అనిత దర్శించుకున్నారు. తన కుమార్తెతో కలిసి మేడల ప్రాంగణానికి చేరుకున్న హోంమంత్రి అనితకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, తూర్పువీధి జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భానుప్రకాష్, పడమర వీధి జాతర కమిటి అధ్యక్షులు చోడే బాలు తదితరులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకున్న హోంమంత్రి అనిత,అక్కడ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మేడల వద్దకు చేరుకుని, భక్తిపూర్వకంగా నమస్కరించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకి సారెను సమర్పించారు. అనంతరం తూర్పువీధి జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భానుప్రకాష్ హోంమంత్రి అనితకు, ఎమ్మెల్యే బడేటి చంటి దంపతులకు, మేయర్ నూర్జహాన్‌కు నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. హోంమంత్రి పర్యటన నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్, 1టౌన్ సిఐ సత్యనారాయణలు పర్యవేక్షించారు. కార్యక్రమాలలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, తూర్పు వీధి, పడమర వీధి జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- దేశవ్యాప్తంగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం
- ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటి వరకూ 1లక్షకు పైగా యువతకు శిక్షణ
- ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి సమాధానం



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

స్కిల్ ఇండియా మిషన్ ద్వారా యువత కోసం దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు వివరాలు కోరుతూ లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్ (సిమ్) కింద స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వశాఖ (ఎమ్మెస్డీ) పలు పథకాల ద్వారా ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, జన శిక్షణ్ సంస్థాన్ జెఎస్ఎస్ నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్స్ స్కీం (ఎన్ ఎ పి ఎస్) మరియు క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్స్ స్కీమ్ ( సి టి ఎస్) అంటే వివిధ పథకాల కింద నైపుణ్యాభివృద్ధి కేంద్రాల విస్తృత నెట్వర్క్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాల్లోనూ నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారత దేశంలోని యువత భవిష్యత్తులో పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలతో సర్వ సన్నద్ధం అయ్యేలా చేయడం స్కిల్ ఇండియా మిషన్( సిమ్) యొక్క ఉద్దేశ్యం అన్నారు. మారుమూల మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. స్థానిక నైపుణ్య అవసరాలను గుర్తించడం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలకు శిక్షణ లక్ష్యాలను కేటాయించడం కోసం జిల్లా నైపుణ్య కమిటీల (డీఎస్సీఎస్ )ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పిఎంకెవై కింద గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రభుత్వ విద్యా సంస్థల్లో నైపుణ్య కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పిన మంత్రి, అదేవిధంగా భారత ప్రభుత్వం నుండి 100% గ్రాంట్ తో రిజిస్టర్ సొసైటీలు, ఎన్జీవోల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దే అనధికార రీతిలో నైపుణ్య శిక్షణ అందించటం లక్ష్యంగా జెఎస్ఎస్ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లలో (పిఎంకెవై) కింద లక్షకు పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



ప్రజాభూమి – బుట్టాయగూడెం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సిబ్బంది విద్యార్థులు ఘన నివాళులు అర్పించి, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేయడం వల్ల ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. విద్యార్థులు పొట్టి శ్రీరా ములు జీవితాన్ని ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధి రోహించాలని పేర్కొన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు మర్రి వెంకటేశ్వరరావు, వై సునీత, శ్రీనివాస్( హిస్టరీ), శ్రీను (పొలిటికల్ సైన్స్), శాంతిబాబు (కామర్స్), విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు.

## విద్యుత్ సేవలను పునరుద్ధరించడానికి విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది చేసే కృషి ఎంతో అభినందనీయం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




ప్రజాభూమి – ఏలూరు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు 2025లో భాగంగా ఏలూరు జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏలూరులోని జిల్లా పరిషత్ సెంటర్ నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు జరిగిన అవగాహన ర్యాలీలో దెందులూరు ఎమ్మెల్య పాల్గొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ను ఆదా చేయాలని కోరుతూ ప్రతిజ్ఞ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సహజ ఇంధన వనరుల విని యోగాన్ని పెంచడం కోసం కేంద్రం రాష్ట్రం లోని ఎన్డీఏ ప్రభుత్వాలు సబ్సిడీపై ప్రజలకు సోలార్ విద్యుత్తు యూనిట్లను అందిస్తున్నా యని, ప్రజలు సోలార్ విద్యుత్ ను ఉపయోగించడం ద్వారా కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో తమవంతు బాధ్యత నిర్వర్తించాలని దెందులూరు ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విద్యుత్ సేవలను పునరుద్ధరించడం కోసం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది చేసే కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు.దెందులూరు నియోజకవర్గం పరిధిలో సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు ముమ్మర కృషి చేస్తున్నామని, ఇప్పటికే గృహ వినియోగ సోలార్ విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీ నిమిత్తం బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ప్రజలు సౌర విద్యుత్ వినియోగించుకునేలాగా సిబ్బంది వి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ అవగాహన ర్యాలీలో ఏలూరు జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ సాల్మన్ రాజు, డీఈఈ అంబేద్కర్ సహా పలువురు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయుడు గూడెం గ్రామంలో గడ్డివామి దగ్ధం

ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం నాయుడుగూడెం గ్రామంలో పొలం నుంచి తెచ్చి ఇంటిలో పశువుల మేత కోసం ఉంచుకున్న గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది సంఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఏలూరు ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.గ్రామానికి చెందిన అక్కినేని వీరభద్ర రావు అనే రైతుకి సంబంధించినదిగా ఏలూరు జిల్లా ఫైర్ ఆఫీసర్ తెలిపారు. కాలిపోయిన వరిగడ్డి విలువ 50 వేలు ఉంటుందని తెలిపారు. గ్రామంలో జరిగిన ఒక అంతిమయాత్రలో భాగంగా తారాజువ్వ పడి ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు.

# కేంద్రం అభ్యంతరం లేదని ప్రకటించినా అమలు కాని కాపు రిజర్వేషన్లు

### కాపుల 5% రిజర్వేషన్ కోసం ఎదురుచూపులు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ఏపీలో దీర్ఘకాలికంగా సమస్యగా ఉన్న 5% కాపు రిజర్వేషన్ కోసం కాపులంతా ఎదురు చూస్తున్నారు. దేశంలో ఐదు శాతం, 15% ఉన్న కులాల వారికి రిజర్వేషన్లు కల్పించి అంతకంటే ఎక్కువ శాతం ఉన్న కాపు కులానికి రిజర్వేషన్లు ఇవ్వడంలో జాప్యం చేయడం అత్యంత దురదృష్టకరమని పలువురు కాపు సామాజిక వర్గం ప్రతినిధులు వ్యాఖ్యానించడం గమనార్హం.ఏపీ రాష్ట్రంలో 20 నుంచి 25శాతం అనగా కోటి మందికి పైగా జనాభా ఉన్న కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలకు ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి 2017లోనే అప్పటి, ఇప్పటి సీఎం చంద్రబాబు నాయుడు శాసనసభలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయం తెలిసిందే. బీసీల రిజర్వేషన్ రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ రిజర్వేషన్ కోటాను ప్రతిపాదించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపిన విషయం తెలిసిందే. కేంద్రం కూడా సీఎం చంద్రబాబు హయాంలో ఇచ్చిన కాపు రిజర్వేషన్లు తీర్మానం చెల్లుతుందని, ఓబిసి రిజర్వేషన్లకు రాష్ట్ర పరిధిలో నిర్ణయం తీసుకోవచ్చని కీలక ప్రకటన చేసిన విషయం కూడా తెలిసిందే.

**కాపు రిజర్వేషన్ అమలకు సరైన వాతావరణం ఇదే:** కాపు రిజర్వేషన్లు అమలకు ఏపీ రాష్ట్రంలో సరైన వాతావరణం నెలకొందని కాపు, ఒంటరి, తెల్లగా, బలిజ సామాజిక వర్గానికి చెందిన పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో అత్యధిక జనాభా ఉన్న కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ధర్మబద్ధమైన విషయం అని పలువురు అంటున్నారు. 2017లో కాపుల కోసం ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ శాసనసభలో తీర్మానం చేసిన చంద్రబాబునాయుడు మళ్లీ ఇప్పుడు సీఎంగా ఉండడం ఒక శుభ పరిణామం అయితే దానికి కేంద్రం కూడా మద్దతుగా అభ్యంతరం లేదని కీలక ప్రకటన చేయడం మరొక శుభ పరిణామం అని పలువురు అంటున్నారు. దీనికి తోడు మళ్లీ ఇప్పుడు ప్రస్తుతం కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఏ కులానికి ఇబ్బందులు లేకుండా కేటాయించడానికి తాను కూడా కట్టుబడి ఉన్నానని ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఎన్నికల్లో హామీ ఇవ్వడం కూడా అన్నిటికంటే గొప్ప శుభ పరిణామం కాపు సామాజిక వర్గం ప్రజలు అంటున్నారు.

**కాపు రిజర్వేషన్లు అమలు చేయించే సత్తా కలిగిన నేతల ముందుకు రావాలి:**

కాపు రిజర్వేషన్లు అమలు చేయించడానికి అన్ని రకాలుగా ఏపీలో వాతావరణం అనుకూలంగా ఉన్న ప్రస్తుత తరుణంలో కావలసిందల్లా ఈ రిజర్వేషన్లు అమలు చేయించే సత్తా గల కాపు నేతలు ముందుకు రావాల్సి ఉందని కాపు సామాజిక వర్గం ప్రజలు అంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు, ఏపీ రాష్ట్రంలో ఉన్న కాపు సామాజిక వర్గ అధికార పార్టీ మంత్రులు, అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, రాష్ట్రంలోని అన్ని కాపు సంఘాల రాష్ట్ర స్థాయి నాయకులు కమిటీగా ఏర్పడి ఈ ఐదు శాతం రిజర్వేషన్లు కాపులకు సాధించే దిశగా కృషి చేయాలని ఏపీ రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గం ప్రజలు గట్టిగా కోరుతున్నారు. అయితే మనందరి ఓట్లతో గెలిచిన కొందరు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు రాజకీయ లబ్ధి కోసం కొర్రీ లు పెట్టి జారి పోకుండా చూసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఈ ప్రస్తుత కాలం అనగా 2029 కాదు అంతకుముందు ఏడాది 2028 లోగా చిత్తశుద్ధితో అమలు చేయించాలని కోరుతున్నారు. ఇప్పుడు గనుక ఇంత గొప్ప అనుకూలమైన వాతావరణంలో అమలు చేయించుకోకపోతే ఇక లైఫ్ లో అమలు చేయించుకోలేమని, ఇది ఈ సామాజిక వర్గానికి ఆఖరి ఛాన్స్ గా భావించి కాపునేత లంతా కృషి చేయాలి అని మరికొందరు వ్యాఖ్యానించడం విశేషం.

## తెలుగు ప్రజలకు ఎప్పటికీ చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు




ప్రజాభూమి – బుట్టాయగూడెం

తెలుగు ప్రజలకు(పొట్టి శ్రీరాములు ఎప్పటికీ చిరస్మరణీయుడని కోట రామచంద్రపురం, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. కె.ఆర్.పురం, ఐ టి డి ఏ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి వో రాములు నాయక్ ముందుగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, తెలుగు భాషా సంరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహాత్ముడని అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేపట్టిన అమరణ నిరాహార దీక్ష తెలుగు జాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే 1953లో ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. స్వార్థం లేని సేవ, అహింసాత్మక పోరాటం, ప్రజల కోసం జీవితం అర్పించే మనసు – ఇవి పొట్టి శ్రీరాములు జీవిత సందేశాలుగా వివరించారు. నేటి తరానికి ఆయన త్యాగం స్ఫూర్తిదాయకం. ప్రజాసేవలో ఉన్న మనమందరం ఆయన ఆదర్శాలను అనుసరించి, నిజాయితీతో, బాధ్యతతో, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ. అన్ని శాఖల అధికారులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

మంగళవారం 16, డిసెంబర్ 2025


## తెలుగు ప్రజల కొరకు ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహాను భావుడు పొట్టి శ్రీరాములనీ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి ఆత్మార్పణ దినాన్ని పుర స్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో అధికారకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాభిమానం, త్యాగం, సంకల్ప బలం ఆయన జీవనానికి ప్రతీకలన్నారు. ఆయన అమర త్యాగం వల్లే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. అలాంటి మహనీయుడిని ఈ వర్ధంతి రోజున స్మరించుకుంటూ ఆయన ఆశయాలను మన జీవితాల్లో నిలుపుకోవడం ఆయనకు మనం అర్పించగలిగే నిజమైన నివాళి అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భాన, ఆయన మహెూన్నత త్యాగ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆ మహా నీయునికి మా హృదయ పూర్వక వినమ్ర నివాళులు




అర్పిస్తున్నామన్నారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన ఆయన త్యాగం భారత చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస, సేవా మార్గం నేటి తరాలకూ నిత్యస్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు దిశగా మార్గదర్శకుడైన పొట్టి శ్రీరాములు ఆకాంక్షించిన సమానత్వ భరిత, న్యాయ సమాజ నిర్మాణం కోసమే మనమందరం కృషి చేయడం ఆయనకు అందించే నిజమైన స్మరణ అన్నారు పొట్టి శ్రీరాములు అమరత్వం పొందిన ఈ వర్ధంతి దినాన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత ముందంజ వేయాలని కోరుకుంటూ అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి సందర్భంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల పథనిర్దేశకుడు శ్రీ పొట్టిశ్రీరాములు, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, పట్టుదల నిరూపమానమన్నారు. తన జీవితం మొత్తాన్ని భారతమాత సేవకు, ఆ రోజుల్లోని వివక్షను తొలగించడానికి, దళిత ప్రజల దేవాలయ ప్రవేశానికి, కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించడంతో పాటు తెలుగు వాళ్లకు ప్రత్యక రాష్ట్రం కోసమే అంకితం చేసి, అమరజీవిగా చరిత్ర పుటలలో నిలిచిపోయారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 1952 అక్టోబర్ 19న నిరాహార దీక్షను చేపట్టి, 58 రోజుల పాటు కొనసాగించి, 1952 డిసెంబర్ 15న ఆయన అసువులు బాసారన్నారు. ఆ తర్వాత 4 రోజులకు ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారన్నారు. ఆయన ఉద్యమ ప్రభావ ఫలితమే దేశం మొత్తం మీద బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయన్నారు. ఆయన ఆత్మార్పణ చేసిన డిసెంబర్ 15వ తేదీన పవిత్ర మైన దినంగా భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన జీవో తీసుకుని రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, డిఆర్ఓ కే.మాధవి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, సూపరింటెండెంట్ సుబ్బరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.100000 విరాళం



ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యాన్నదానట్రస్ట్ నకు విశాఖపట్నం వాస్తవ్యులు తమ్మా కామేశ్వరరావు జ్యోతి దంపతులు రూ -100,000/- విరాళముగా సమర్పించియున్నారు. వీరికి శ్రీ స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ M.K.T.N.V. ప్రసాద్ శ్రీ స్వామి వారి చిత్రపటం మరియు ప్రసాదములను అందజేయుట జరిగినది.

## మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతికి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకట రామన్ అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మ గౌరవం, స్వీయ పరిపాలన ఆకాంక్ష కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని పేర్కొన్నారు. ఆయన త్యాగం వల్లనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైందని, ఆయన సేవలు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడినవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి.వి. ప్రసాదరావు, డిప్యూటీ ఎంపిడిఓ పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామస్వరూప్, గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపిడిఓ కె. రమేష్ బాబు, ఎపిఎం ఆర్.యం.డి. గంగాధర్, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు మరమ్మత్తులు సరఫరాకు అంతరాయం

### విద్యుత్ వినియోగదారులు సహకరించలని విజ్ఞప్తి



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండలంలోని ది.17.12.2025 మరియు 18.12.2025 నాడు 33/11 కె. వి బుట్టాయిగూడెం సబ్‌స్టేషన్ నందు గల ఒక పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేయుట నిమిత్తం 11 కె. వి తోటపల్లి ఫీడర్‌కు సంబందించిన అగ్రికల్చర్ రైతులకు 3 ఫేజ్ సప్లై ఉదయం గం .5.00 నుంచి ఉదయం 9.00 వరకు మరియు సాయంత్రం 4 .00 నుంచి సాయంత్రం 6.00 వరకు అలాగే 11 కె. వి వెంకటరెడ్డి పేట మరియు 11 కె. వి లక్ష్మీపురం ఫీడర్ కు సంబందించిన రైతులకు ఉదయం 9.00 నుంచి సాయంత్రం 4.00 వరకు 3 ఫేజ్ సప్లై ఇవ్వబడును. కావున విద్యుత్ అంతరాయమునకు ఈరెండు రోజులు రైతులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి వెంకటరమణ తెలియజేసారు.

## గుమ్మడి వారి హాఫ్ సారీ కార్యక్రమంలో ఉచ్చిల రవి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

గుమ్మడి చినబాబు (చిట్టిబాబు), గుమ్మడి స్వాతి దంపతుల కుమార్తె శరణ్య హాఫ్ సారీ కార్యక్రమం నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగిందని తెలిపారు, కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు ఉచ్చిల రవి కుమార్ , బిల్డర్ సిహెచ్ విజయ్ కుమార్, పల్లె కృష్ణ, బడుగు యాకోబ్ , గుబ్బల శ్రీనివాస్, జక్కరయ్య, ఉచ్చిల ప్రశాంత్, వినయ్, ప్రసాద్ నాయుడు, గోపి, నరేష్, భాను, సత్య నారాయణ, పెనుమాల రవి, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలి

### కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులకు సూచించారు సోమ వారం స్థానిక కలెక్టరేట్లోని ప్రజల నుంచి అర్జీలను సుమారుగా 255 స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పూర్తిగా విచారించి తగు పరిష్కార మార్గాలు చూపుతూ ఎండార్స్మెంట్ చేయాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పారదర్శకంగా అర్జీల పరిష్కార ప్రక్రియలను నిర్వహించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిర్యాదులను వెబ్సైట్ ద్వారా




ఆన్‌లైన్లో స్వీకరించి వచ్చిన తర్వాత సంబంధిత శాఖలకు పంపబడతాయన్నారు, పరిష్కార తర్వాత పౌరులకు ఫిర్యాదు స్టేటస్ సమాచారం ఇస్తారన్నారు. ప్రతి సోమవారం ప్రజల ఫిర్యాదులను అధికారులకు ప్రత్యక్షంగా తెలపవచ్చునన్నారు.

పౌరులు తమ ఫిర్యాదుల స్థితిగతులు 1100 ఫోన్ చేసి తెలుసుకునే అవకాశం ఉందన్నారు అధికారుల పనితీరును మెరుగుపరచడానికి, పారదర్శకతను పెంచడానికి స్టేటస్ ట్రాకింగ్ హెల్ప్ లైన్, వెబ్, యాప్, విభిన్న మార్గాల్లో ఫిర్యాదు చేసుకునేలా పౌరులకు సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు ఈ వేదిక ప్రజలకు నేరుగా ప్రభుత్వ అధికారులతో సంభాషించుకునే మార్గాన్ని అందిస్తోందనీ అదే సమయంలో అధికారుల పనితీరు పర్యవేక్షణ కూడా పెరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి డి.ఆర్.ఓ. కే. మాధవి సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ డి. ఎల్. డి. ఓ. రాజేశ్వరరావు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## థ్రెడ్ ఆర్ట్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటం

- 15 రోజులు శ్రమించి రూపొందించిన యువకులు.
- యువకులను అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – మండలంలోని ఉచ్చిలి గ్రామానికి చెందిన పలువురు యువకులు థ్రెడ్ ఆర్ట్ లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటాన్ని రూపొందించి



ఆయనకు వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బహూకరించారు. థ్రెడ్ ఆర్ట్ ను యూట్యూబ్ లో చూసి నేర్చుకుని ఈ చిత్రాన్ని రూపొం దించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే బండారు కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అందుకు అభిమానంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు. ఈ థ్రెడ్ ఆర్ట్ ను ఆయన ఎంతగానో మెచ్చుకున్నారని యువకులు తెలిపారు. యూట్యూబ్ లో నేర్చుకునే ఇంత అద్భుతంగా రూపొందించడాన్ని ప్రశంసిస్తూ ఎమ్మెల్యే యువకులను అభినందించారు. ఈ ఆర్ట్ కు మరింత ప్రోత్సాహం అందిస్తానని ఎమ్మెల్యే బండారు యువకులకు హామీ ఇచ్చారు.

## కోటి సంతకాల సేకరణ ప్రతులను తాడేపల్లికి పంపించిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

### –భారీ సంఖ్యలో పాల్గొన్న వైయస్సార్సిపి శ్రేణులు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సేకరించిన సంతకాల ప్రతులను తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి పంపింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెంలో జెండా ఊపి ప్రతులను పంపించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. కోటి సంతకాల సేకరణలో భాగంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. 'జై జగన్ జై జై జగన్' నినాదాలతో సెంటర్ మార్మోగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని విజయవంతం చేశారు.

## అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం/కాజులూరు

తాళ్ళరేవు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కాజులూరు మండలా కి సంబంధించిన అంగన్వాడి టీచర్స్‌కు 88 ఫోన్లు మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదగా పంపిణీ చేశారు.ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ లబ్ధిదారుల యొక్క డేటాను ప్రభుత్వం అందజేసినటువంటి ఈ ఫోన్లో రియల్ టైం మానిటరింగ్ గా విని యోగిస్తూ అంగన్వాడీ నుండి ఇచ్చేటువంటి సేవలను మరింత చేరువలో ప్రజలకు అందించాలనే



ఉద్దేశంతో ఏర్పాటు చేయబడినటువంటి ఈ ఫోన్లను ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త కూడా డిపార్ట్మెంట్ యొక్క పనుల నిమిత్తం ఉపయోగించి ప్రజలకు, లబ్ధిదారులకు అంగన్వాడీ నుండి వచ్చేటువంటి లబ్ధిని మరింత దగ్గరగా చేరవేసేందుకు ఉపయోగించాలని ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వై శ్రీదేవి, బ్లాకు కోఆర్డినేటర్ డి శ్రీనుబాబు ,సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఇందన పొదుపు భవిష్యత్తు అవసరాలకు మధుపు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

నేటి ఇంధన పొదుపు భవి ష్యత్తు అవసరాలకు మదుపు అని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి నిర్వహించిన జాతీయ అందాల పొదుపు వారో త్సవాల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఇంధన శక్తి ఆదా, ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన పెంచడం, విద్యార్థులుసంస్థలుసామాన్య ప్రజల్లో ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంధన సామర్థ్యం, ఇంధన పొదుపు వల్ల పర్యావరణ రక్షణ, వాయు కాలుష్యం తగ్గింపు, కార్బన్ ఉద్గారాలు తగ్గించే ప్రయో జనాల పై ఈ వారోత్సవాల్లో అవగాహన పెంచాలన్నారు. విద్యుత్, ఇంధన వినియోగంలో ప్రతి యూనిట్ ఆదా అంటే కుటుంబం, సంస్థ, దేశానికి అర్థిక లాభం, శాశ్వత అభివృద్ధికి బలమనే సందేశం ప్రజలకు సంపూర్ణంగా చేరాల న్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వ్యాస, చిత్రలేఖన, క్విజ్, పోస్టర్, చిన్న ప్రసంగ పోటీలు ఇంధన పొదుపు, పునరుత్పాదక శక్తి అంశాలపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత కోసం ఎనర్జీ సేవింగ్ సంకల్పం కార్య క్రమం తీసుకుని ప్రతిరోజూ కనీసం ఒక ఇంధన పొదుపు చర్యను పాటించాలనే ప్రతిజ్ఞ ప్రమాణం చేయించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆసుప త్రులు, స్థానిక సంస్థల్లో లైటింగ్, ఏసీ, పంపులు వంటి వినియోగంపై సాదాసీదా ఎనర్జీ ఆడిట్ నిర్వహించి, ఎక్కడ తగ్గించవచ్చో సూచనలు ఇవ్వాలన్నారు. కార్యాలయ సమయాలలో అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూ టర్లు ఆఫ్ చేయడం, ఎల్ ఈడి బల్బులు, స్టార్ రేటెడ్ పరికరాలు వినియోగం వంటి మంచి పద్ధతులను అధికారుల ద్వారా తెలియజేయాలన్నారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో ర్యాలీలు, హ్యూమన్ చైన్, బైక్ ర్యాలీ వంటి కార్యక్ర మాలతో విద్యుత్ ఆదా భవిష్యత్ రక్షణ వంటి నినాదాలతో ప్రచారం చేయాలని సూచించారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, అధికారిక వెబ్‌సైట్లు ద్వారా చిన్న వీడి యోలు, ఇన్ఫోగ్రాఫిక్స్, సందేశాలు ప్రచురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఇంధన పొదుపుపై అవగాహన ఉండాలని ఇంధన వాడకం నిత్యకృత్యమని వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయ డానికి ఇంధనం అవసరమన్నారు ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉందన్నారు. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నామ న్నారు. అను నిత్యం గృహెూ పకరణాలు అయిన లైటు, ఫ్యాను, టీవీ, సెల్ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోందన్నారు. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా జీవన యానం సాగదంటే అతిశయోక్తి కాదన్నారు. రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయనీ. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయనీ. ఇష్టా రాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్న దన్నారు. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మా రిందన్నారు అవసరాలకు మించి విని యోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే, అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. శక్తి రహితంగా ఏ పనీ సాధ్యం కాదన్నారు. అందుకు తగిన సాధనం ఇంధనమే, మనకు తెలియ కుండానే మనం ప్రతి క్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నామ న్నారు. ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనా లుగా ఉపయోగ పడుతున్నాయనీ. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవ సరాలను ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. ఈ నేప థ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిం దన్నారు. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభా వితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదేవే ఇంధన వనరులనీ



అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఆంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిం దన్నారు ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకు పోతున్నాయనీ ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగు లుస్తుందన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదు లుగా బయో ఇంధన వనరులను, బయో డీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధార పడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారం అవుతామని ఇకనైనా గ్రహించి. పునరుత్పాదక ఇంధన పథకా లకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నదన్నారు. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యా వరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందు బాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షకు ఇంజనీర్ బి. రాజేశ్వరి ఇంజనీరింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 16 డిసెంబర్ 2025

# భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులు మన అమరజీవి పొట్టి శ్రీరాములు: జిల్లా కలెక్టర్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జెసి శివ్ నారాయణ్ శర్మ. అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులు అని, అమరజీవి అని, వారి సేవలు చిరస్మరణీయం భావితరాలకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనంతపురము కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారిని స్మరించుకుంటూ, నేటి రోజును ఆత్మార్పణ దినంగా మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జెసి శివ్ నారాయణ్ శర్మ, సంబంధిత అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారు తమిళనాడు రాష్ట్రం మద్రాసు లో జన్మించారని, స్వాతంత్ర ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారని, 1952 సం.లో ఆయన సుమారు 58 రోజులు అకుంఠిత దీక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన తర్వాత అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. 1953 అక్టోబర్ 1 న తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూలు రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. వారి సేవలు ఆదర్శనీయం చిరస్మరణీయం అని, అంతటి గొప్ప వ్యక్తి గురించి తెలుసుకోవడం భావితరాలకు కూడా తెలియజేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.ఓ రామకృష్ణారెడ్డి, ఎస్డీసీలు తిప్పేనాయక్, మల్లికార్జునుడు, ఆనంద్, రామ్మోహన్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొని ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి







అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎఫ్.ఎస్.ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 462 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉండడానికి వీలు లేదని, క్వాలిటీ చెక్ ఆడిట్, పోస్ట్ ఆడిట్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఆడిట్ కి సంబంధించి చాలా వరకు చేపట్టడం జరిగిందని, ఆడిట్ చేపట్టని వారికి ఆయా శాఖల ఉన్నతాధికారులు మెమోలు జారీ చేయాలన్నారు. అర్జీలు మళ్ళీ రాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వర్ణాంధ్ర కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ వివరాల నమోదులో తప్పు డేటా ఎంట్రీ జరగకుండా చూసుకోవాలన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ తప్పుగా డేటా ఎంట్రీ చేయరాదని, మండలాల వారిగా అధికారులు ఈ విషయమై పరిశీలన చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంధ్ర కార్యక్రమం వచ్చే శనివారం చేపట్టాలని, ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్‌లు నిర్వహించాలని, డీఐసి జీఎం, ఏపీఐఐసి జెడ్ఎంలు చెత్త నుంచి సంపద తయారీపై పారిశ్రామిక వ్యవస్థాపకులకు అవగాహన కల్పించాలని, పీఎం సూర్య ఘర్, రెనెవబుల్ ఎనర్జీల ఉత్పత్తిపై అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్డీసిలు రామ్మోహన్, తిప్పేనాయక్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో పలువురు మృతికి నివాళులర్పించిన 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జింకా నాగ సుబ్బమ్మ (68) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి నాగ సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాగ సుబ్బమ్మ కుమారుడు బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ ను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జింకా నాగ సుబ్బమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం ధర్మవరం పట్టణం 36వ వార్డ్ కొత్తపేట గీతా మందిరంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు శంకర లక్ష్మీనారాయణ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయము అందజేశారు. జనసేన పార్టీ చేనేత కుటుంబాలకు ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేశ ఖండన కార్యక్రమానికి హాజరైన పరిటాల శ్రీరామ్

### పలు సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చిన బిల్వంపల్లి గ్రామ ప్రజలు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం రూరల్ మండల పరిధిలోని బిల్వంపల్లి గ్రామానికి చెందిన బాల ఓబులేసు, బాల నరసింహులు పిలుపు మేరకు వారింట జరిగిన కేశఖండన కార్యక్రమానికి ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. బాలా ఓబులేసు కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్వంపల్లి గ్రామ ప్రజలు గ్రామంలోని పలు సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకు వచ్చారు. పెన్షన్లు తొలగించారని కొత్త పింఛన్లు ఇవ్వాలని వారు పరిటాల శ్రీరామ్ ను కోరారు. త్వరలోనే కొత్త పింఛన్లు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామంలో కడుతున్న రచ్చ కట్ట పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వెంటనే పనులు జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పరిటాల శ్రీరామ్ ను గ్రామ ప్రజలు కోరారు.. రోడ్లు బురద మయంగా ఉండడంతో అక్కడున్న ప్రజలను ఆరా తీయగా నీరు వెళ్లడానికి దారి లేదని అన్నారు. వెంటనే వారితో చర్చిస్తూ ఈ నీటిని పక్కనే ఉన్న బావిలోకి వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు, మేకల రామాంజనేయులు, విజయ సారధి, ఏలుకుంట్ల రమణ, బిల్వంపల్లి బాబు, రవి, ముచ్చురామి కిష్ట, బాలా ధనుష్ , నేలకోట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## నూతన రహదారి నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో నూతన రహదారి నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివా సరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున భూమిపూజ చేశారు. పట్టణంలోని హోండా షో రూం ప్రక్కన ఉన్న నిర్మాణానికి రూ.92.50 కోట్ల నిధులతో తయారు చేయగా కౌన్సిల్ ఆమోదం మేరకు రహదారి నిర్మాణానికి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రహదారి గుంతల మయమై పాదాచారులకు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. వర్షాలు పడినప్పుడు రహదారి మొత్తం బురదమయం అవుతుందని, ప్రజల ఇబ్బందులను గుర్తించి ఈ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రహదారి పూర్తయితే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో త్వరలోనే నూతన రహదారులు, కాలువల ఏర్పాటుతోపాటు మౌలిక సలపాయల కల్పన చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో పలువురు మృతికి నివాళులర్పించిన 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జింకా నాగ సుబ్బమ్మ (68) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి నాగ సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాగ సుబ్బమ్మ కుమారుడు బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ ను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జింకా నాగ సుబ్బమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం ధర్మవరం పట్టణం 36వ వార్డ్ కొత్తపేట గీతా మందిరంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు శంకర లక్ష్మీనారాయణ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయము అందజేశారు. జనసేన పార్టీ చేనేత కుటుంబాలకు ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న వైకుంఠ ఏకాదశి

### -భక్తులకు ఉత్తర ద్వార దర్శనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పేట వేంకటరమణ స్వామి దేవాలయంలో ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ తెలిపారు. 30వ తేదీ తెల్లవారుజాము నుండే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ముక్కోటి ఏకాదశి ధనుర్మాసంలో వచ్చే ఒక ముఖ్యమైన హిందూ పండుగ అని తెలిపారు. దీనిని వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రోజుగా భావించడం జరుగుతుందని, ఈ రోజున విష్ణువు వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని భక్తుల విశ్వాసం. భక్తులు ఉత్తర ద్వారం నుండి స్వామిని దర్శిస్తే కోటి జన్మల పుణ్యం లభిస్తుందని నమ్ముతారని పేర్కొన్నారు. ముక్కోటి దేవతలతో స్వామి భూలోకానికి దిగివస్తారని పురాణాలలో పేర్కొనడం జరిగిందన్నారు. ఉత్తర ద్వార దర్శనం చేయడం దీని ప్రధాన విశేషం. ఇందుకోసం దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం పొంది స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలబడాలి

### -సొంత నిధులతో క్రీడా దుస్తులు అందించిన ఎంఈఓలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన జట్లు ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలవాలని ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మి లు ఆకాంక్షించారు. హిందూపురం కు చెందిన ఉపాధ్యాయుల జట్టు క్రికెట్ పోటీల్లోనూ, మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. దీంతో ఆయా జట్లకు ఎంఈఓ లు సొంత నిధులతో సోమవారం క్రీడా దుస్తులను అందజేశారు. ఉపాధ్యాయులు మరింత మెరుగైన ఆట తీరును ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలుగా నిలిచి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన వస్త్ర వ్యాపార సంఘం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులందరూ సచిన్ టెండూల్కర్ ను ఆదర్శంగా తీసుకొని, ఆటలో మంచి ప్రావీణ్యం సంపాదించి, క్రమశిక్షణతో పేరు ప్రతిష్టలు సంపాదించుకొని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేషాద్రి రెడ్డి, సభ్యులు సలీం భాష, మురళి, పి ఆర్ టి ప్రసాద్, పి ఆర్ టి హరి, కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### -నింకంపల్లిలో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా సోమవారం నింకంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికి తోడు నింకంపల్లి రోడ్డు నుండి పైప్ లైన్ రోడ్డును కలుపుతూ ఒక కిలోమీటర్ వరకు నూతన రహదారితో అనుసంధానం చేస్తామన్నారు. దీనివలన ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని, వార్డులో నూతనంగా రహదారులు, కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అన్ని ప్రాంతాల్లోనూ వీధి దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డైమండ్ బాబా, అంజి, జబీవుల్లా, గోపినాథ్, వెంకటేష్, శంకరప్ప, బీజేపీ నాయకులు ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థల కబ్జాపై ఆర్డీవోకి వినతిపత్రం: తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్- బియస్పాపి డిమాండ్

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని మారుతి నగర్‌లో ప్రజల సామూహిక అవస రాల కోసం రిజర్వ్ చేయబడిన ప్రభు త్వ స్థలాన్ని లక్ష్మీపతి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించిన విషయంపై ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బహు జన సమాజ్ పార్టీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్ మద్దతుతో ఆర్డీవో కార్యాలయములో ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మారుతి నగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల కోసం కేటాయించిన స్థలాన్ని ఒక వ్యక్తి స్వంత ఆస్తిగా వాడుకోవడం అన్యాయమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎలాంటి హక్కులు లేకుండా సంవత్సరాలుగా ఆక్రమణ కొనసాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆర్డీవో ను నిలదీశారు. వెంటనే లక్ష్మీపతిపై చర్యలు తీసుకొని ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని కబ్జా తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, సంబంధిత రికార్డులను పరిశీలించి, అక్రమంగా ఆక్రమించబడినట్లయితే చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకొని ఆక్రమణ తొలగిస్తామని, ప్రజలకు న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మారుతి నగర్ ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పురం వాసుల ప్రతిభ

### -బంగారం, రజత పతకాలు కైవసం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో మైదానంలో నిర్వహించిన ఏడవ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో హిందూపురం పట్టణానికి క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారం, రజత పతకాలను కైవసం చేసుకున్నారు. హిందూపురం పట్టణానికి చెందిన చెందిన విశ్రాంత డి.ఎస్.పి.వి.వి గిరిధర్, మలుగూరు జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ పాల్గొని ప్రతిభ చూపారు. నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ మాస్టర్ అసోసియేషన్ ఈ పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. 60 ఏళ్లు పైబడిన షాట్ పుట్, డిస్క్ త్రో విభాగంలో గిరిధర్ ప్రతిభ చూపి రెండు బంగారు పతాకాలు సాధించగ హేమర్ త్రో లో ప్రతిభ చూపి వెండి పతకం సాధించారు. అదే విధంగా 55 ఏళ్లు పైబడిన గ్రూపు విభాగంలో షాట్ పుట్, డిస్క్ త్రో లో ఎన్.రమేష్ రెండు వెండి పతకాలను, జావెలిన్ త్రో విభాగంలో రజత పథకం సాధించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వీరు కనిపించిన వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ నుండి మూడు రోజులపాట రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ లో జరిగే నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటున్నారు. హిందూపురం పట్టణానికి చెందిన ఇరువురు జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం పట్ల స్థానిక క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# రచ్చబండ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల మండలం కొర్రపాటి పల్లి పంచాయతీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక రచ్చబండ కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా. మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగా. ఈరోజు ఇక్కడ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని. గత వైసిపి ప్రభుత్వంలో. నాయకులకు కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదని వారు అసంతృత్తులు ఉన్నారన్న విషయాన్ని తెలుసుకొని. పార్టీ అధ్యక్షులు జగన్ అన్న ఇప్పుడు గ్రామ కమిటీల ద్వారా పార్టీకి కష్టపడి పనిచేసే వారికి వివిధ కమిటీల ద్వారా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి సరియైన గౌరవం గుర్తింపు ఆర్థికంగా అన్ని విధాల సహకారం ఉంటుందని. నీతి. నిజాయితీ .నిబద్ధత .కలిగిన వారిని మాత్రమే కమిటీలో వేసుకోవాలని. మద్యానికి డబ్బులకు అమ్ముడు పోయే వాళ్లను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వేసుకోవద్దని ఆయన జగనన్న చెప్పారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్. 6. హామీలను.పూర్తిగా నెరవేర్చలేదని. సంపద సృష్టిస్తామని చెప్పిన. చంద్రబాబు ఇప్పుడు అప్పులు సృష్టిస్తున్నారని ఈ 18 నెల కాలంలో రెండు లక్షల 66 వేల కోట్లు అప్పులు చేశారని. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందని రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు లేవని రైతుల అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గత వైఎస్ జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు ప్రభుత్వ ద్వారా అందేవి అని అలాగే ఇన్పుట్ సబ్సిడీ ఉచిత రైతు బీమా పథకం ప్రభుత్వమే చెల్లించేదని. గిట్టుబాటులేని పంటలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే చేసే కొనుగోలు చేసేదని. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని. ఇప్పుడు ప్రజలందరూ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని. ఇప్పుడు ఎలక్షన్ జరిగిన వైయస్సార్ పార్టీ భారీ మెజారిటీ. వస్తుందని. సర్వేలు చెబుతున్నాయని కావున. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పి కృష్ణారెడ్డి. మాజీ సర్పంచ్ నాగేష్ .మాజీ సర్పంచ్ రవి.. డాక్టర్ మాబు. రామచంద్రుడు. రామయ్య. అంతోని. వైసీపీ కార్యకర్తలు అభిమానులు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలపై ప్రజలకు ఎనలేని సేవలు అందించినది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం - మళ్లీ జగనన్నని ముఖ్యమంత్రిగా చూద్దాం

ప్రజాభూమి,పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నడుం బిగించి, రాబోవు 2029 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేంతవరకు ఒక దీక్షతో పట్టుదలతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. సోమవారం స్థానిక 25 వార్డులో కౌన్సి లర్ మల్లికార్జున, వైకాపా నాయకులు రామకృష్ణా రెడ్డి, జస్వంత్ రెడ్డి, తుపాకుల సుబ్బు,తుపాకుల మహేంద్ర కుమార్ ఆధర్వంలో కోర్ కమిటీ సమావే శాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,



మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల మండల వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పార్నపల్లి కిషోర్ లు హాజర య్యారు. ఈ సందర్భంగా దివంగత వైఎస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, రాష్ట్రాలతో పాటు దేశంలో ఎవరూ కూడా ఇన్ని మెడికల్ కళాశాలలు నిర్మించ లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అలాంటి మెడికల్ కళాశాల ఫలాలు ప్రజలకు అందకుండా మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసి రాష్ట్ర ప్రజలను విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు.18 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో పాటు రాష్ట్రంలో దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. పరామర్శించడానికి వెళితే 307 కేసులు బుక్ చేస్తున్నారని, ఇలాంటి రాక్షస పాలన ఎప్పుడూ చూడలేదు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో అప్పులు చేసి ప్రజలకు పథకాలు అందించక వారు సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జెడ్పిటిసి ఎన్నికలలో చేసిన దౌర్జన్యం అందరూ చూశారన్నారు.ఈ రాక్షస పాలన పోవాలంటే ప్రతి ఒక్కరూ నడుం బిగించి కమిటీలుగా ఏర్పడి కలిసి మెలిసుగా వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ప్రతి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పని చేయాలనీ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండదండగా ఉండడమే కాకుండా, వారికి ఒక భరోసా కల్పించ దం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, బాలయ్య,రాజేష్, రాజా, చంటి, సురేంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ బస్ స్టాప్ దగ్గర నిరుపయోగంగా ఉన్న సులభ కాంప్లెక్స్ ను తొలగించండి

ప్రజాభూమి,పులివెందుల



జూబ్లీ బస్ స్టాప్ దగ్గర నిరుపయోగంగా ఉన్న సుల భ కాంప్లెక్స్ ను తొలగించాలని, అలాగే వార్డులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగింప చేయాలని 25 వ వార్డు ప్రజలు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లకు తెలియజేయడంతో వారు వార్డులో పర్యటించారు. జూబ్లీ బస్టాండ్ వద్ద ఉన్న సులభ కాంప్లెక్స్ నిరూప యోగంగా ఉందని, దీనివల్ల దుర్వాసన వెదజల్లు తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా రు అన్నారు. అలాగే జూబ్లీ బస్టాండ్ వెనుక ఒక ప్రైవేటు వ్యక్తుల స్థలంలో పిచ్చి మొక్కలు విపరీ తంగా పెరిగి పాములకు నివాసాలుగా ఏర్పడ్డాయి అన్నారు. పాములు అధికం అవడంతో వార్డులోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వార్డు లో శుభ్రత కరువైందని దీనితో దోమలు అధికమ వుతున్నాయని వారికి వివరించారు.అలాగే పాడు బడిన బీ సీ హాస్టల్ ను తొలగింప చేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ లకు తెలియజేశారు.

# గ్రామ కమిటీలే పార్టీ పట్టుకొమ్మలు

## - గ్రామ కమిటీలతో నూతనోత్సాహం
## - జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి
## - మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ కమిటీలే పార్టీకి పట్టుకొమ్మలని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం స్థానిక 6వ ఎంపిటిసి పరిధిలోని గురుగువీధి, ఎంపిటిసి పద్మా జయలక్ష్మీ, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా విభాగాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీటీసీ, కన్వీనర్ లు మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా నియామకమైన పదవుల పట్ల అంకిత భావం కలిగి బాధ్యతగా పని చేయాలన్నారు. దీంతో పాటు ప్రజల్లోకి పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు రోహన్ నాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, మైనారిటీ కన్వీనర్ షేక్షావలి, ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబిబుల్లా, రామచంద్రా రెడ్డి, చలపతి, ప్రవీణ్, సంపత్, గంగారావు, కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అరవింద్, బాబాఫక్రుద్దీన్, షుకూర్, ఖాదర్, సిలార్ బీ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

## - ఐసిడిఎస్ సైకాలజిస్ట్ సునీత

ప్రజాభూమి, వేంపల్లె




బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సునీత అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరై ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు, చట్టాలపై అవగాహన కలిగిండాలన్నారు. అలాగే సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దురాచారాలను రూపుమాపేందుకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాముఖ్యతపై, వీటి వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

## - చరిత్ర అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్

ప్రజాభూమి, వేంపల్లె

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్ కొనియాడారు. సోమవారం ఆ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడుతో పాటు ఖేదా, బార్డోలి ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ప్రజలను ఆకలి, అధిక పన్నుల బారి నుంచి కాపాడేందుకు చేసిన కృషితో సర్దార్ అని బిరుదు పొందారన్నారు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. అలాగే దేశ పరిపాలనకు మూల స్తంభాలైన ఐఏఎస్, ఐపిఎస్ ల ఎన్నిక, పరిపాలన పటిష్టతకీ గొప్ప పునాదులు వేశారన్నారు. దీనిపై ఉక్కుమనిషిగా కీర్తించబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డా.నాగలక్ష్మిదేవి, డా.మల్లేశ్వరమ్మ, మాధవరావు, షఫివుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, సమర్పణ వెలకట్టలేనివి - ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర




ప్రజాభూమి, వేంపల్లె

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, సమర్పణ లు వెలకట్టలేనివని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలైన సత్యం, అహింస లకు జీవితాంతం కట్టుబడిన మహనీయుడు అమరజీవి అని కొనియాడారు.అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఎమ్. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, సామాజిక సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర మహోన్నతమైందని వెల్లడించారు. అలాగే విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

## -భక్తులకు భిక్ష ఏర్పాటు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం కడప రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామీ దేవాలయం లో ఆలయ వ్యవస్థా పకులు రాము స్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటరమణ, గురు స్వామి వెంకట్రామి రెడ్డి,



అయ్యప్ప స్వామి దేవాలయ ఆలయ అర్చకు లు మధు, సాయి స్వాములు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, మణికంఠు డిని ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ వినాయక స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామిలకు పూజలు, హెూమాలు నిర్వహించారు.అనంతరం గురుస్వామి వెంకట్రామి రెడ్డి ఆలయ నిర్వాహకులు రాము స్వామి తోపాటు పడిమెట్ల పూజను ఘనంగా నిర్వహించారు ఈ మండల పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ శ రణాలు పలుకుతూ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు బిక్ష ఏర్పాటు చేశారు.

# మైసూరు - రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కడప వరకూ పొడగించాలి



ప్రజాభూమి,పులివెందుల

మైసూరు – రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కడప వరకూ పొడగించాలి అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఢిల్లీ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా ఎంపీ మాట్లాడుతూ మైసూరు – రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7 గంటల 30 నిమిషాలకు రేణి గుంట చేరుకొని సాయంత్రం ఐదు గంటల వరకు రేణిగుంటలో ఉంటుందని, దాదాపు 10 గంటల సమయం రేణిగుంటలో ఉండే బదులు ఆ రైలును కడప వరకు పొడిగిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. దింతో బెంగళూరు పోయే సాఫ్ట్వేర్ ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ప్రయోజనం కలుగుతుందని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి వివరించారు. అలాగే మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే రైలు ముద్దనూరు లో కూడా నిలుపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షు డు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడిరమణ, చంద్ర మౌళిలు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన జీవితం ప్రజాసాధికే అంకితమైందన్నారు. ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతతో ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, కనక, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, రాజశేఖర్ రెడ్డి, శ్రీరాములు, కలందర్ ,నాగరాజు, ఎల్లారెడ్డి, రాయుడు, సంపత్, అయ్యప్ప కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం స్లాబ్ పూర్తి

## దాతలకు కృతజ్ఞతలు తెలిపిన రాజు


ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గం సమీపంలో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం లో భాగంగా మొదటి స్లాబ్ పనులు సోమవారం పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి ఇంతవరకూ సహృదయం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు,మీడియా బృందంకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్లాబ్ పనులు చేస్తున్న వారందరికి వాసవి హెూటల్ సుబ్రహ్మణ్యం అల్పాహారం, మధ్యా హ్న భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో స్థల దాత పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా, పబ్బతి జూవెలర్స్ దక్షిణా మూర్తి,సేవాసమితి సభ్యులు రాజు, మహమ్మద్ రఫీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన యూరియా పాస్టేటు, తదితర ఎరువులను అందుబాటులో ఉంచాలి

**అధిక ధరలకు విక్రయిస్తున్న ఎరువుల దుకాణాదారులను కట్టడి చేయాలి ఏపీ రైతు సంఘం డిమాండ్.**



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో పోరుమా మిళ్ల మండల రైతు సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని రైతు సంఘం ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మొంత తుఫాను, దిత్వా తుఫాను మిగిల్చిన నష్టం నుండి కోలుకొని రైతులు రవి సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు కావలసిన యూరియా, తదితర ఎరువులను రైతులకు అందుబాటులో నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులకు అందించాలని అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల దుకాణా దారులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు, గిట్టుబాటు ధర లేక రైతులు ఆయన కాడికి దళారులకు అమ్ముకోవడం నష్టపోవడం జరుగుతున్నది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తద్వారా రైతులు నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోడూరుకేశవ పిడుగు పీరయ్య విష్ణు శ్రీనివాసులు బెల్లం భాష తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఆర్.మల్లవరంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్- వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట మండలంలోని ఆర్.మల్లవరం సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు రేణిగుంట పిహెచ్.సి వైద్యాధికారి డాక్టర్.చక్రపాణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, సర్పంచ్ ఎ.ముని వెంకట రామిరెడ్డి, సెక్రటరీ డి.మల్లికార్జున, స్థానిక నాయకుడు పి.చిన్నారెడ్డి, ఎంపిహెచ్ఈఓ జి.నాగరాజు, సిహెచ్ఓ అన్నపూర్ణ, సూపర్ వైజర్ శివశంకర్, ఎంఎల్ హెచ్ పి ఐషా, ఏఎన్ఎం జి.స్వరూప, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...




## తడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - తడ




తిరుపతి జిల్లా తడ మండలం పూడి కుప్పం కారూరు కొత్త కుప్పం గ్రామాలలో సెయింట్ గోబైన్ హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కంపెనీల సహకారంతో 66 లక్షల అంగన్వాడీ భవనాలను 60 లక్షల సీసీ డ్రైన్స్ ను స్థానిక ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని మేనకూరు, మాంబట్టు, అత్తివరం, శ్రీసిటీ సెజ్ లలోని కంపెనీలు యాజమాన్యం సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ఫండ్స్ తో కంపెనీ చుట్టు పక్కల గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. 66 లక్షల అంగన్వాడి భవనాలకు, 60 లక్షల సీసీ డ్రైన్స్ కు సహాయ సహకారాలు అందించిన సెయింట్ గోబైన్ హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కంపెనీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్, సచివాలయ సిబ్బంది, సుధాకర్ రెడ్డి, సెల్వం, నీలకంఠం, జీవ, ఇందుమతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## జీవన జ్యోతి భీమా యోజన పథకంను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు కేంద్ర ప్రభుత్వం, భీమా సంస్థలు ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు వారి భవితకు ఆర్థిక భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రజలు ఆయా భీమాపథకాలను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి అని పాపనాయుడుపేట బ్రాంచ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి పేర్కొన్నారు. ఏర్పేడు మండలం పాప నాయుడుపేట గ్రామంలో మురళి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆ విషయం తెలుసుకున్న వీడ్స్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ సుప్రియ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ నకు తెలియపరిచి నామినీ అయినా అతను భార్య దివ్యకు 2లక్షల రూపాయలు వరకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద వారికి చెక్ ఇచ్చి క్లెయిమ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడ్స్ సిఎఫ్ఎల్ క్లస్టర్ కో - ఆర్డినేటర్ కే. చెంచయ్య, ఏర్పేడు సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ సుప్రియ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## అన్నాభిషేకం అలంకారణలో శ్రీ మల్లేశ్వర స్వామి.!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డు నందు గల శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో తమిళ కార్తిక సోమవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఆర్. శివకుమార్ శర్మ ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం గావించి, అన్నాభిషేకం అలంకరణ నిర్వహించి, భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కోడూరు కు చెందిన రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ నరసింహులు ఉభయదారులుగా వ్యవహరించిరి.సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు డా"ఆర్. శివకుమార్ శర్మ సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించి, అలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అనంతరం ఆలయ ఆవరణంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ఉగ్రాణం ఉమాపతి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్

తిరుపతి జిల్లా గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో మినీ బైపాస్ పక్కన ఖాళీ స్థలంలో చెట్టుకు ఉరి వేసుకునే వ్యక్తి మృతి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలం చేరుకుని వివరాలు సేకరిస్తున్న రూరల్ ఎస్ఐ తిరుపతయ్య. మృతి చెందిన వ్యక్తి సెల్ ఫోన్ అదారంగా కోట మండలం, నెల్లూరుపల్లికి చెందిన దాసి.సుబ్బయ్యగా గుర్తించిన పోలీసులు. మృతదేహాన్ని శవ పంచినామా నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలింపు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది...



# గూడూరును జిల్లా చేయండి లేదా నెల్లూరు జిల్లాలో కలపండి - జేఏసీ డిమాండ్

- కోట రెడ్డి సంఘం భవన్ నందు గూడూరు జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గున్న బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఎం, సిపిఐ, పార్టీలు
- బహుజన ఐక్య వేదిక, సమాజ చైతన్య సమితి, రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్, బిటిఎఫ్, బ్రాహ్మణ సంఘాలు, జర్నలిస్ట్ యూనియన్
- రౌండ్ టేబుల్ సమావేశంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల జెఏసీ కమిటీ ఏర్పాటు
- నూతన జేఏసీ కమిటీకీ ఘన సత్కారం, అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



గూడూరు నియోజకవర్గం జిల్లా చేయాలి లేదంటే నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతూ..గూడూరు నియోజకవర్గం జేఏసీ డిమాండ్ చేసింది. కోట పట్టణం లోని రెడ్డి సంఘ భవన్ నందు గూడూరు జెఏసి ఆధ్వర్యంలో కోట, వాకాడు, చిట్టమూరు, మండలాలకు చెందిన ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్, బిటిఎఫ్, జర్నలిస్ట్ యూనియన్, బ్రాహ్మణ సంఘం, మైనార్టీ సంఘాలు, టీడీపీ, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, సీపీఎం, సీపీఐ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గూడూరు నియోజకవర్గం జెఏసీ కన్వీనర్ దశరధరామిరెడ్డి, జేఏసీ నాయుకులు జమాల్, శంకర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఏసీ కన్వీనర్ దశరధరామిరెడ్డి మాట్లాడుతూ..గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గూడూరు నియోజకవర్గంను అన్యాయంగా 150 కిలో మీటర్లు దూరంలో ఉన్న తిరుపతి జిల్లాలో కలిపారు. దింతో గూడూరు నియోజకవర్గం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 30 కిలో మీటర్లలో ఉన్న నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరును 150 కిలో మీటర్ల దూరంలో తిరుపతిలో కలపడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబులు యువగళం, గూడూరు ఎన్నికల సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి కూటమి ప్రభుత్వం రావడంతో నెల్లూరు జిల్లాలో గూడూరు కలుపుతామని మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేశారు. గూడూరును జిల్లా చేయడమా లేక గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలొ కలుపుతాము అని మరో సారి ప్రకటన చేయడం జరిగింది. మరో మంత్రి వర్గ సమావేశంలో గూడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లాలో కొనసాగేలా ప్రకటన చేసి గూడూరు నియోజకవర్గం ప్రజలను మరో సారి మోసం చేశారు. దింతో నాకు 70 ఏళ్ల వయస్సు ఉంది. అనారోగ్య సమస్యలు ఉన్నాయి. అయినా జెఏసీ స్థాపించి గూడూరు టవర్ క్లాక్ వద్ద రిలే దీక్షలు చేపట్టి ఉద్యమం చేస్తున్నాము. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో ఉద్యమాలు నేను చేయాలంటే అది సాధ్యమయ్యే పరిస్థితి కాదు అని దశరధ రామిరెడ్డి తెలిపారు. అందువలన ఉత్సాహవంతులైన వారితో మూడు మండలాల జేఏసీ కమిటీ వేసి కమిటీ ద్వారా ఉద్యమాన్ని ఉదృతం చేయాలనీ ఆయన తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కోట, వాకాడు, చిట్టమూరు, మండలాల ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు, బ్రాహ్మణ, మైనార్టీ సంఘాలు టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్, సిపిఎం, సీపీఎం, కార్మిక సంఘాలు, రిటైర్డ్ పెన్షన్ సంఘాలు, బహుజన ఐక్య వేదిక నాయుకులు పాల్గున్నారు. అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జేఏసీ నాయుకులు, అన్ని పార్టీల నాయుకులు, ప్రజా సంఘాల నాయుకులు వారి వారి అభిప్రాయాలూ తెలియజేశారు.




**నూతన జేఏసీ కమిటీ ఎన్నిక** : గూడూరు నియోజకవర్గం జేఏసీ అనుసంధానంగా కోట, వాకాడు, చిట్టమూరు మండలాల జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జేఏసీ కన్వీనర్ - పునబాక జనార్ధన్, కో- కన్వీనర్ - డా.ఉయ్యాల రామకృష్ణారావు, సెక్రటరీగా - మీజూరు మాధవ్, జాయింట్ సెక్రెటరీ - పారా హేమంత్ కుమార్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా - మీజూరు.మల్లికార్జునరావు, కోశాధికారి - జమ్మి ప్రసాద్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోముడు మండలాల అన్ని పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు, రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థలు, బ్రాహ్మణ సంఘాలు, బహుజన ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు...

# వాహనాలు నిలుపుతాం.. వ్యాపారాలు కూడా చేస్తాం..

- ప్రైవేటు వాహనాలకు పార్కింగ్ స్థలంలా కోట బాలికల ఉన్నత పాఠశాల ఆవరణం
- రోజూ..ఇక్కడే వ్యాపారాలు.. ఇష్టారీతిన వాహనాలు పార్కింగ్
- ఇచ్చట వాహనాలు నిలుపరాదు అనే పోలీసు హెచ్చరికలను పట్టించుకోని వైనం
- అసౌకర్యానికి గురవుతున్నకోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు,ఉపాధ్యాయ సిబ్బంది
- వాహనాల పార్కింగ్, వ్యాపారాల నిర్వహణ జరుగకుండా చర్యలు తీసుకోవాలి
- విజ్ఞప్తి చేస్తున్న పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు





ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతి రోజూ ఇష్టారీతిన వాహనాల పార్కింగ్, వ్యాపారాల నిర్వహణతో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కోట ఆర్టీసీ - క్రాస్ రోడ్డు మార్గంలోని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఈ పాఠశాలను రహదారి నుండి చూస్తే కనపడనంతగా ప్రహరీ ప్రక్కనే పదుల సంఖ్యలో వాహనాలు నిలిపేస్తున్నారు. వాహనాలను నిలిపే సమయంలో హారన్ సౌండ్లు, వ్యాపారాలు సాగించే నిర్వాహకులు కొనుగోలు దారుల గోల గోలతో రణగొణ ధ్వనులు తరగతి గదుల వరకు వినిపిస్తుండడంతో భోధనకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. విద్యార్థినుల ఏకాగ్రత దెబ్బ తినే పరిస్థితులు లేకపోలేదు. పరీక్షా సమయాల్లో ఐతే పరిస్థితి వర్ణనాతీతం. ఈ పాఠశాల ఆవరణలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉండడంతో పాఠశాలకు కార్యాలయానికి ఉమ్మడి దారి ఉండడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారి రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటు వ్యక్తులు తమ తమ వాహనాలతో నేరుగా ఈ మార్గం గుండా లోనికి దూసుకెళ్తున్నారు. ఈ వాహనాల రాకపోకలతో విద్యార్థినులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. పాఠశాల ప్రహరీ ప్రక్కనే వాహనాలు నిలపొద్దని ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం లేదు. మార్పు లేదు. ఇచ్చట వాహనాలు నిలుపరాదు అనే పోలీసు హెచ్చరికలనూ వారు లెక్క చేయడం లేదు. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో వాహనాల పార్కింగ్, వ్యాపారాల నిర్వహణ జరుగకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు కోరుతున్నారు...

# ఆర్.కె విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి.రామకృష్ణ రెడ్డికి అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి - తిరపతి టౌన్



తిరుపతి జిల్లాకు చెందిన ఆర్.కె గ్రూప్ అఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్కే రెడ్డికి ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తి డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ సంస్థ ద్వారా ఆయనను ఆంధ్రప్రదేశ్ వండర్ బుక్ అఫ్ చీఫ్ కో - ఆర్డినేటర్ గా నియమిస్తూ అధికారిక నియామక పత్రాన్ని ఇండియా చీఫ్ కో - ఆర్డినేటర్ డాక్టర్ బింగి.నరేంద్ర గౌడ్ అందజేశారు. డాక్టర్ రామకృష్ణ రెడ్డి విద్య, ప్రతిభా వికాసం, యువత శక్తి నిర్మాణం దిశగా చేస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆయన మార్గ దర్శకత్వంలో ఆంధ్రప్రదేశలోని ప్రతిభావంతులు అయిన వారి గుర్తించి వారి విశిష్ట విజయాలను అంతర్జాతీయ వేదిక పై నమోదు చేయడం, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ద్వారా ప్రపంచ గుర్తింపు కల్పించడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ..మన రాష్టంలో విద్యార్థులు, యువత, కళాకారులు, పరిశోధకులు, వినూత్న ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరికీ అంతర్జాతీయ అవకాశాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యత తనకు మరింత సేవాభావంతో పని చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. రికార్డు పొందిన ప్రతి రికార్డ్ గ్రహీతల రికార్డు వివరాలను రికార్డ్ బుక్కులో వస్తుందని రికార్డ్ బుక్కు ప్రతి సంవత్సరం జనవరిలో 170 దేశాల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం సందర్భంగా పలువురు విద్యావేత్తలు, అప్పుస్మా నాయకులు, సామాజిక కార్యకర్తలు పలువరు నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభిమానులు డాక్టర్ రామకృష్ణ రెడ్డిని అభినందిస్తూ..ఆయనకు లభించిన ఈ గౌరవం ఆంధ్రరాష్ట్రాన్నికే తలమణిక్యం అని పేర్కొన్నారు. డాక్టర్ తాతిరెడ్డి.రామకృష్ణ రెడ్డి సంస్థ విలువలను అర్థం చేసుకొని నిజాయితీతో అంకిత భావంతో పని చేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించాం. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయికి ప్రతిభను తీసుకెళ్లే మా ప్రయాణంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వసిస్తున్నాము అని అన్నారు.

# స్విమ్స్ - టిటిడి ప్రాణదాన పథకం క్రింద 1,748 మంది పేద రోగుల ఎంపిక

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ లో సోమవారం మధ్యాహ్నం 3.00 గంలకు స్విమ్స్ డైరెక్టర్ పాత కార్యాలయం కమిటి హాల్ నందు నిర్వహించాము. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ అధ్యక్షతన జరిగింది. టిటిడి అడిషనల్ ఎఫ్ఎ అండ్ సిఎఓ రవి ప్రసాద్, శ్రీపద్మావతి చిన్న పిల్లల హృదయాల డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ డి.గోపి, గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. డా.శ్రీనివాస్, ఎస్.వి.ఆర్.ఆర్. ఆర్.ఎం.ఓ. డా.సుబ్బలక్ష్మి, బర్డ్ హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్.రామ్మూర్తి, టిటిడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.కుసుమ కుమారి, స్విమ్స్ కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు సిబ్బంది పాల్గొని 1,748 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది. కార్డియాలజీ - 45, కార్డియో థొరాసిక్ - 142, ఇ.ఎన్.టి - 09, ఎండోక్రైనాలజీ - 01, జనరల్ సర్జరి - 88, రేడియాలజీ - 03, మెడిసిన్ - 180, మెడికల్ ఆంకాలజీ -13, న్యూక్లియర్ మెడిసిన్ - 06, నెఫ్రాలజీ - 516, న్యూరాలజి -165, న్యూరో సర్జరీ - 240, గైనకాలజి - 40, ఆఫ్తల్మాలజీ - 01, సైకియార్టి - 02, రేడియేషన్ ఆంకాలజీ - 22, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రోలజీ - 245, సర్జికల్ ఆంకాలజీ - 26, యురాలజీ - 04, మొత్తం 1,748 మంది పేషెంట్లను ఎంపిక చేయడం జరిగింది. పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించలన్నారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

మంగళవారం 16 డిసెంబర్ 2025

# హెల్మెట్ తో వాహనదారులు ప్రాణాలను రక్షించుకునే అవకాశం

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి
- నో హెల్మెట్ నో పెట్రోల్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్ పి లు
- హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాలలో మరణాల శాతం తగ్గించవచ్చు
- హెల్మెట్ ధారణ పై ప్రజలు స్వీయ భాధ్యత కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- హెల్మెట్ లేని వారికి జరిమానా విధించడం ఉద్దేశ్యం కాదు, ప్రజలు ప్రాణాలు కాపాడడమే లక్ష్యం
- జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

హెల్మెట్ ధరించిన కారణంగా రోడ్డు ప్రమాదాల నుండి వాహనదారులు తమ ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి సుమారు 700 మందితో ఏర్పాటు చేసిన నో హెల్మెట్ నో పెట్రోల్ ర్యాలీని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడితో కలసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 500 మంది ద్విచక్ర వాహనదారులు మరణిస్తున్నారని, వీరిలో చాలా వరకు హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలై మరణించారన్నారు. హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే వీరు ప్రాణాలతో ఉండే అవకాశం ఉండేదన్నారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా నో హెల్మెట్ – నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా నేటి నుండి జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంక్ లో హెల్మెట్ లేనిదే ద్విచక్ర వాహనాలకు ఇవ్వడం ఉండదని తెలిపారు. రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వాహనాలు నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు భాధ్యతగా హెల్మెట్ ధరించాలని, వారు భాధ్యత విస్మరించినట్లైతే వారి ప్రాణాలు కాపాడుకోవడంలో భాగంగా ప్రభుత్వం నిర్భంద చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. తిరుపతి పట్టణం అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని, ఇటువంటి పట్టణాలలో చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు రూపొందించుటకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువ శాతం మరణిస్తున్నారని, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకుని తమ కుటుంబాలతో సురక్షితంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించడం తమ ధ్యేయం కాదని, ప్రజల భద్రత తమ భాధ్యత అని అన్నారు. హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించడంలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించడం జరుగిందన్నారు. ద్విచక్ర వాహనాదారులు చిన్న ఆక్సిడెంట్ ల కూడా తలకు బలమైన గాయాల కారణంగా మరణిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో ఏ ఎస్ పి లు రవి మనోహరాచారి, డి శ్రీనివాసరావు,నాగభూషణం, డీఎస్పీలు, సిఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లా పర్యటన

- ఈ నెల 16, 17 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లా పర్యటన
- ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ
- భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ - పక్కాగా బందోబస్తు నిర్వహణ - జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఈ నెల 16, 17 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడుతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ భారత రాష్ట్రపతి ఈ నెల 17వ తేదీన తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలోని స్వర్ణ దేవాలయం దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా వేలూరు వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారని పేర్కొన్నారు. గవర్నర్, రాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబంధనల మేరకు పరీక్షించాలని ఆదేశించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలని తెలిపారు. ప్రముఖులకు భోజన, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఎయిర్‌పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ అంశాలు, కేటాయించిన విధుల్లో అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎస్‌ఓను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి నాగబాబు అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణ రావు, వెంకటరాముడు, శ్రీకాళహస్తి ఆర్‌డీఓ భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్‌ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, ఐబీ అధికారి శిరీషా, డీఎస్పీలు రామకృష్ణాచారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డీఎఫ్ఓ రమణయ్య, ఇంటెజెన్సీ అధికారి నాగబాబు, ఆర్టీఓ మురళీమోహన్, డీఎస్ఓ రాజు, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవ చౌదరి, డీఐపీఆర్ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు పొట్టిశ్రీరాములు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ చిరస్మరణీయుడని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్‌రాజు అన్నారు. సోమవారం పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1953, అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా నవంబర్ 1, 1956న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని అన్నారు. ఈ రాష్ట్ర అవతరణకు జరిగిన రాజకీయ పోరాట నేపథ్యాన్ని తలంచుకున్నప్పుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం గుర్తుకు రాక మానదదన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ సమన్వయ కర్త రామాంజులు, అధ్యాపకులు వాసుదేవరావు, చిన్నపాపమ్మ, కుమారి, భాష తదితరులు పాల్గొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన మహాపురుషుడు పొట్టిశ్రీరాములు అని పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పొట్టిశ్రీరాములు త్యాగనిరతిని వివరించారు. ఆయనను జ్ఞాపకాల్లో ఉంచుకొని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు పాటిస్తూ ఆకాంక్షలను నెరవేర్చాలని పొట్టి శ్రీరాములు చేసిన ప్రయత్నం తెలుగుప్రజల మదిలో ఆయనను అమరునిగా నిలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాల మహా ర్యాలీ

- తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట నుంచి ర్యాలీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు
- పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉత్సాహ పరిచిన చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కోటి సంతకాల మహా ర్యాలీకి చంద్రగిరి నియోజక వర్గం నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు. చంద్రగిరి నియోజక వర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నేతలు, చంద్రగిరి నియోజక వర్గం నుంచి 500 బైక్ లు, 50 కార్లులో సుమారు వెయ్యి మంది తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాలు, కండువాలతో బైక్ లు ముందు వెళుతుండగా వెన్నంటి కదిలిన కార్లు. తుమ్మలగుంట తెలుగు తల్లి విగ్రహం నుంచి వైకుంఠపురం ఆర్చి మీదుగా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్, శ్రీనివాస కల్యాణ మండపాలు మీదుగా పద్మావతీపురం చేరుకున్న ర్యాలీ. చంద్రగిరి నియోజక వర్గం నుంచి తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేరుకున్న ర్యాలీలో వచ్చిన చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి, చెవి రెడ్డి.హర్షిత్ రెడ్డిలతో పాటు పార్టీ క్యాడర్ ను అభినందించిన భూమన కరుణాకర్ రెడ్డి. తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన మహా ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలు నుంచి హాజరైన పార్టీ సమన్వయకర్తలు, ముఖ్య నేతలతో ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి...





# అమరజీవి ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

**పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైంది**
**నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని 73వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి జనసేన పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పూలమాలలో వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములను స్మరించుకుంటూ నాయుడుపేట బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు వాసి కావడంతో పాటు ఆంధ్ర రాష్ట్ర ఏర్పడడంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించి నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందన్నారు. తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రత్యేకంగా నిలిచిన శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం వల్లనే ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం సాధ్యమైందిని ఆయన చేపట్టిన నిరాహార దీక్ష దేశ రాజకీయ చరిత్రలో ఒక అమ్మాయిలు రాయిగా నిలిచిందన్నారు. నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ప్రజల కోసం త్యాగం చేయడమే నిజమైన దేశభక్తి అని ఆయన చాటి చెప్పారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి మరియు నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అట్ల.కృష్ణ రావు, బాలు శెట్టి, కుంపటి.శ్రీనివాసులు, జ్యోతీష్, వీర మహిళలు రోహిణి, హేమ, సల్మా, తదితరులు పాల్గొన్నారు...

# సిఐటియు మహా సభలకు తరలి రండి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే అఖిల భారత 18వ సిఐటియు మహాసభలకు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం.గురవయ్య పిలుపునిచ్చారు. సిఐటియు అఖిల భారత మహా సభలకు సంఘీభావంగా సోమవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్, వేడాం ఆటో స్టాండ్, పుచ్చలపల్లి.సుందరయ్య, భవనం వద్ద ఎర్ర జెండాలను ఎగురవేశారు. కార్పొరేట్ కు బానిసవుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకవసరమైన భవిష్యత్తు ప్రణాళికలను మహా సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. నాయకులు దాసరి.జనార్ధన్, గంధం.మణి, కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు...



# పుట్టెడు కష్టాల్లో సచివాలయ సిబ్బంది

**- సచివాలయాలను వేధిస్తున్న సిబ్బంది కొరత.**
**- ఉన్నవారికి డిప్యుటేషనలు,అదనపు భాధ్యతలు, సర్వేలు**
**- పని ఒత్తిడి పెరగడంతొ లీవులకు క్యూ కడుతున్న సిబ్బంది.**
**- పది మంది సిబ్బంది ఉండాల్సిన చోట ఇద్దరే దిక్కు, వారికి కూడా అదనపు భాధ్యతలు. - ఆశగా వచ్చిన ఉద్యోగాలు ఇప్పుడు భారం అవుతున్నాయా..?**



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

గత ప్రభుత్వం ప్రజలకు అన్నీ ప్రభుత్వ సేవలు సచివాలయాల్లోనే అందే విధంగా అందుబాటులోకి తెచ్చిన సచివాలయ వ్యవస్థ ఇప్పుడు కుంటు పడింది,పధి మంది సిబ్బంది ఉండాల్సి న చోట ప్రస్తుతం ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు.వారికి కూడా అదనపు భాధ్యత్యలు అప్పగించడంతొ సచివాలయ ఉద్యోగుల పరిస్థితి అత్యంత కష్ట తరంగా మారింది. తమ ఉద్యోగాల పరిస్థితిని అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకపోవడంతొ ఉన్న "అరా కొర సిబ్బంది" కూడా మెడి కల్ లీవులు పెట్టి వెళ్లి పోయేందుకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద క్యూ కడుతున్నారు.ఉన్న వారికి తప్పదు కాబట్టి అదనపు భాధ్యతలు నెత్తిన వేసుకుని ఆపసోపాలు పడుతూ ఉద్యోగాలు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ - పానగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పానగల్ శాఖ ఆధ్వర్యంలో తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రాంచ్ మేనేజర్ బి.నరేష్ ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ..ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యాజమాన్యానికి, అగర్వాల్ కంటి వైద్య హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది ఖాతాదారులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన చికిత్సపై సూచనలు ఇచ్చారు. పలు కంటి సమస్యలను గుర్తించి ఖాతాదారులకు తగిన జాగ్రత్తలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.నరేష్ మరియు సిబ్బంది ఎం.సోము, మల్లికార్జున్, చిట్టిబాబు, ప్రసాద్ కలిసి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు...

# వాకర్స్ అసోసియేషన్‌కు నూతన కమిటీ



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నగరి వాకర్స్ అసోసియేషన్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం స్థానిక పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన వాకర్స్ సమావేశంలో సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రామచంద్రన్, అధ్యక్షులుగా విశ్రాంత ఈవోపీఆర్డీ టి.లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా మనోహర్‌నాయుడు, కార్యదర్శిగా రాజశేఖర్, ఉపకార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా కుప్పయ్య, సలహాదారుగా డాక్టర్ భక్తవత్సలం నియమితులు కాగా కార్యవర్గ సభ్యులుగా రమేష్, రవి, సోమసుందరం, పాండు, ఉమాపతి, సతీష్, గోపి, మణి, మురుగన్, వేలు నియమితులయ్యారు. నూతన కమిటీకి సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ తరపున ఆరోగ్యపరమైన సదస్సులు నిర్వహించడంలోను, పలుసేవా కార్యక్రమాలు చేపట్టడంలో కమిటీ ముందడుగు వేస్తుందన్నారు.

# సంక్రాంతి వరకు సమయమివ్వండి

## -ఆర్డీవోకు నిర్వాహకుల. టిడిపి నాయకులు వినతి

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



జాతీయర రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డును ఆనుకొని ఉన్న మండపాలు, ఆలయాలు, విగ్రహాలు ఈ నెల 17వ తేదీన తొలగిస్తామని ఆర్డీవో అనుపమ సంబంధీకులకు నోటీసులు అందించిన విషయం విధితమే. ఇలా తొలగించే వాటిలో కొండచుట్టు మండపం కూడా ఉంది. ప్రతి ఏడాది కొండచుట్టు మండపం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలు జరగడం పరిసర గ్రామాల నుంచి 21 దేవతలు ఊరేగింపుగా వచ్చి ఇక్కడ సందింపు చేసుకోవడం పరిపాటి. ఈ వేడులకు ఇంకా నెల గడువే ఉండటంతో అప్పటివరకు కొండచుట్టు మండపం తొలగించకుండా గడువు ఇప్పించాలని ఉత్సవ నిర్వాహకులు, టిడిపి నాయకులు కలిసి సోమవారం ఆర్డీవో అనుపమకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనాదిగా ఈ ఉత్సవాలు నిర్వహించే వంశస్థులైన మణిగండ మాట్లాడుతూ మండపం సాళువ రాజుల కాలంలో నిర్మించబడిందని అనంతరం కార్వేటినగరం జమీందార్ల కాలంలో పరిరక్షించబడిందని ఆపై పాలేగార్లైయిన తాము మండపాన్ని పరామర్శిస్తూ ఉత్సవాలు బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. 600 యేళ్ల చరిత్ర ఉన్న ఈ మండపం వద్ద శతాబ్దాల తరబడి సంక్రాంతి పండుగ సందర్భంగా దేవతల సందింపు జరుగుతుందని ఉమ్మడి జిల్లాలో నగరిలో మాత్రమే ఈ వేడుకలు జరుగుతుందని ఆర్డీవోకు వివరించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చి ఉత్సవాలు వీక్షించడం, మండపంలోని వినాయకుని దర్శించుకోవడం జరుగుతుందని ఇంతటి ప్రాచుర్యం కలిగి గత చరిత్రకు సాక్ష్యంగా ఉన్న ఈ మండపాన్ని వచ్చే నెల 20వ తేదీ వరకు తొలగించక అలాగే ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఉత్సవాలు వస్తున్నందున వచ్చే నెల 20వ తేదీ వరకు అనుమతి ఇప్పించాలని కోరారు. ఆపై తొలగించడానికి తమకు అభ్యంతరం లేదని తొలగించిన పిదప సమీపంగా ఉన్న స్థలాన్ని కేటాయించి చారిత్రక విశిష్ఠత కలిగిన ఈ మండపాన్ని పునర్నిర్మించి ఇచ్చి చారిత్రక విశిష్టతను కాపాడాలని కోరారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారు జిల్లా కలెక్టర్ దృష్ఠికి తీసుకెళ్లి వారి ఆదేశానుసారం తగున్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, మనీ. నగరి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ . పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ. క్లస్టర్ ఎంబి సలీం .రాజా.కుప్పయ్య. వాసు. వాలంన్. గోపి. సోము. సుబ్రమణ్యం. శ్రీధర్.ఆకుల అశోక్. రమేష్.తదితరులు పాల్గొన్నారు

# భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులని, వారి సేవలు చిరస్మరణీయమని,భావితరాలకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ .వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నందు ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారిని స్మరించుకుంటూ, నేటి రోజును ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అమరజీవి పొట్టి శ్రీరాములు తమిళనాడు రాష్ట్రం మద్రాసు లో జన్మించారని, స్వాతంత్ర ఉద్యమాలలో ఆయన చురుగ్గా పాల్గొన్నారన్నారు, 1952 సం.లో ఆయన సుమారు 58 రోజులు అకుంఠిత దీక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైనరన్నారు.ఆ తర్వాతనే అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారన్నారు. 1953 అక్టోబర్ 1 న తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూలు రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంతటి గొప్ప వ్యక్తి గురించి అందరూ తెలుసుకోవడమే కాకుండా భావితరాలకు కూడా తెలియజేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పి డి శోభన్ బాబు, ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ ఏ. ఓ రమేష్, సంబంధిత శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ది వన్ అండ్ ఓన్లీ

## ఆఫర్డబుల్ మెన్స్ సెలూన్‌ను ప్రారంభించిన చినబాబు

ప్రజాభూమిప్రతినిధి – నగరి






నగరి మున్సిపాలిటీ పరిధిలో రిలయన్స్ మార్ట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ది వన్ అండ్ ఓన్లీ ఆఫర్డబుల్ మెన్స్ సెలూన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ పరిశ్రమల అభివృద్ధి డైరెక్టర్ నల్లపనేని మురళీమోహన్ ( చిన్నబాబు) సెలూన్ షాప్ ప్రొప్రైటర్ అనిత రెడ్డి ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ నేటి యువత మరింత ఆకర్షణీయంగా, అందంగా ఉండడానికి కేశ సౌదర్యంపై శ్రద్ద.తీసుకుంటున్నా రన్నారు.అలాంటి వారికి ఈ సెలూన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరి పట్టణ అధ్యక్షులు జి.గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్, పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ.ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సైదలి, క్లస్టర్ ఎంబి సలీం,టిడిపి నాయకులు, కన్నయ్య, సిటీ సుబ్రహ్మణ్యం, మునిరత్నం నాయుడు,శ్రీధర్,కుప్పయ్య,వేలావడి పంచాయతీ అధ్యక్షులు నన్నే బాయ్, యాసీన్, టి ఆర్ముగం,ఏ అశోక్, ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి వినాయక స్వామి ఆలయంలో భక్తులకు కార్తీకమాస వనభోజనాలు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం



నారాయణవనం మండలంలోని సముదాయం గ్రామంలో వెలిసిన టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ శక్తి వినాయక స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వివిధ పుష్పలతో సుమనో హరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆ తర్వాత 11 గంటలకు ప్రతి సంవత్సరం కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో భాగంగా కార్తీక మాస ఆఖరి సోమవారం సందర్భంగా అర్చకులు దినేష్ ఉసిరి చెట్టుకు పూజలు చేసి ధూప దీప నైవేద్యం సమర్పించి భక్తులకు కార్తీక మాస వన భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక మాస వనభోజనాలు చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 363 అర్జీలు

## -పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:





ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ– 225, పంచాయతీ రాజ్ – 19, స్కిల్ డెవలప్మెంట్ – 1, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ – 4, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ – 13, సెర్ప్ – 12, పబ్లిక్ హెల్త్ – 5, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ – 10, సెకండరీ హెల్త్ – 2, పోలీస్ – 16, బి. సి వెల్ఫేర్ – 1, ఫారెస్ట్ – 1, వాటర్ రిసోర్సెస్ – 5, నేషనల్ హై వేస్ – 2, హౌసింగ్ – 4, ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ – 4, అగ్రికల్చర్ – 2, స్కూల్ ఎడ్యుకేషన్ – 5, సివిల్ సప్లైస్ – 7, టి.టి.డి – 2, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ – 1, ఏ.పి.ఐ.ఐ.సి – 1, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి – 1, డిసేబుల్ వెల్ఫేర్ – 2, లీడ్ బ్యాంక్ మేనేజర్ – 1, సోషల్ వెల్ఫేర్ – 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ – 3, ఆడిట్ ఆఫీసర్ – 1, సివిల్ సప్లైస్ – 1, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సొసైటీస్ – 1, ట్రాన్స్కో – 1, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ – 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ – 2, ట్రైబల్ వెల్ఫర్ – 1, మైనారిటీ వెల్ఫేర్ – 2 వెరసి మొత్తం 363 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధులెన్ని

- సాధించిన పురోగతికి సంబంధించి, కేంద్ర పర్యాటక శాఖను వివరాలు కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- తక్షణం స్పందించిన భారత ప్రభుత్వం, కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో



ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఏసీఏ పథకం కింద, గత ప్రభుత్వ హయాంలో కేంద్ర పర్యాటక శాఖ ఆంధ్రప్రదేశ్కు కేటాయించిన నిధులెన్ని అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వాన్ని కోరారు.ఇందుకు కేంద్ర పర్యాటక శాఖ సానుకూలంగా స్పందించి, సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందజేసినట్లు ఆయన తెలిపారు.న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో, ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, రోజుకో అంశానికి సంబంధించి.కేంద్ర ప్రభుత్వ శాఖలను వివరాలను కోరుతూ. లిఖిత జవాబు రాబడుతున్న విషయం విదితమే.తాజాగా సోమవారం ఆంధ్రప్రదేశ్ కూటమి ఎంపీల బృందంతో కలిసి , ఏ సి ఏ పథకం కింద పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు,గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో అమలు పరచిన ప్రాజెక్టు ప్రతిపాదనల జాబితా.వాటికి సంబంధించిన ఆమోదం, స్థితి.గత ఐదేళ్లలో ఏసీఏ పథకం కింద మంజూరైన ప్రాజెక్టులు, వ్యయం, నిధుల మంజూరు, విడుదల, ఆమోదించిన వివరాలు.అలాగే ఆమోదించిన ప్రాజెక్టుల అంచనా గడువు, సాధించిన భౌతిక పురోగతి.అదేవిధంగా అభివృద్ధి పనుల కారణంగా స్థానభ్రంశం చెందిన ఇళ్లు, దుకాణాలకు ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయం అందిస్తుందా, అయితే, అందించిన పునరావాస సహాయం వంటి వాటికి సంబంధించిన వివరాలను సంవత్సరాల వారిగా లిఖిత పూర్వకంగా అందించాలని కోరారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తక్షణం స్పందించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఏపీ కూటమి ఎంపీల బృందం కోరిన సమాచారాన్ని సంబంధిత శాఖ లిఖిత పూర్వకంగా తమకు సమాధానం ఇచ్చిందనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ మీడియాకు వెల్లడించారు.పర్యాటక శాఖ తన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం, కేంద్ర ఏజెన్సీల సహాయ పథకం కింద, పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ఏజెన్సీలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చెప్పినట్లు తెలియజేశారు. ఈ పథకం కింద, మంత్రిత్వ శాఖ మొత్తం 66 ప్రాజెక్టులకు ?948.78 కోట్లు మంజూరు చేసిందని తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పర్యాటక ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం కోసం కేంద్ర ఏజెన్సీల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం నిరంతర ప్రక్రియగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందిన ప్రతిపాదనలను నిర్దేశిత మార్గదర్శకాలు, షరతులను సూచనగా పరిశీలించి, ఆయా ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని భారత ప్రభుత్వం అందిస్తుందనీ ఆయన పేర్కొన్నారు. మార్గదర్శకాల ప్రకారం, పునరావాస ప్యాకేజీని అమలు చేయడానికి సంబంధిత కేంద్ర ఏజెన్సీ బాధ్యత వహిస్తున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి తెలియజేసిన వివరాలను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. తాను అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్జీవమైన భూమిని జీవమైన భూమిగా మారుద్దాం

## - సర్ఫ్ సహాయ ప్రాజెక్టు అధికారి ధనుంజయ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం




గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయంపై నారాయణవనం లోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో సోమవారం వ్యవసాయ నిబంధన శాఖల ఉద్యోగులు ఎంఎస్ కార్యవర్గ సభ్యులు వివో ఏ లకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లక్ష్యాలపై సమన్వయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సర్ఫ్ సహాయ ప్రాజెక్టు అధికారి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ల ను ఖర్చు తగ్గించి ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు నిర్జీవమైన భూమిని జీవమైన భూమిగా మార్చే విధానాలను మహిళా రైతు సంఘాలు సభ్యులు చేపట్టాలని అన్నారు. ప్రతి మహిళా రైతు జీవితంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా ప్రకృతి వ్యవసాయంలో 9 సూత్రాలను పాటించాలన్నారు. ఎటువంటి రసాయన ఎరువులు పురుగు మందులు కలుపు మందులు విరి విరిగా వాడుకూడదని తెలిపారు. ప్రతి రైతు జీవామృతం బీజ రక్ష, ఘనజీవామృతం జీవామృతం గోమూత్ర ఎరువు ఉపయోగాలపై అవగాహన పొందాలన్నారు. ఏపీ సి ఎన్ ఎఫ్ యూనిట్ ఇన్చార్జ్ వై నిరోషా మాట్లాడుతూ కాషాయ ద్రావణాలు నిమ్మాస్త్రం, అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం, దశ పర్ణి, తూటి కాడ, వావిలాకు, పిచ్చి తులసి మారేడు పత్రం కషాయాలను పుల్లటి మజ్జిగను రైతులు వినియోగించుకోవాలన్నారు. వివిధ వ్యవసాయ పంటలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పాటించవలసిన విధానాలు అందరూ అవగాహన పొంది పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు నాగేంద్రరావు, అరుణ కుమార్ రాజేశ్వరి నిమ్మి అకౌంటెంట్ మల్లికా మండల సమైక్య అధ్యక్షులు వివో ఏలు నేషనల్ నేచురల్ పామింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లోకి "స్మైల్ ఎకో" ఉత్పత్తులు : లాంఛనంగా తరలించిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:






శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉత్పత్తులను మొట్టమొదటగా సోమవారం మార్కెట్ లోకి విడుదల చేశారు. కంపెనీ మేనేజింగ్డైరెక్టర్ మల్లికార్జున పరుచూరి సమక్షంలో శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి లాంఛనంగా కంపెనీ ఆవరణ నుంచి ఉత్పత్తుల వాహనాన్ని తరలించారు. వ్యక్తిగత పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ న్యాప్కిన్స్) తయారు చేసే ఈ కంపెనీ ఈ ఏడాది 5న వి ఎస్ ఎం ఎల్ మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభమైంది. శరవేగంగా ఉత్పత్తులు మొదలుపెట్టి సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే తొలి ఉత్పత్తులను విజయవాడకు పంపింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ తొలి ఉత్పత్తుల విడుదలతో వాణిజ్య కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శ్రీసిటీలో అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ మద్దతు తమ వ్యాపార అభివృద్ధిలో కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. స్మైల్ ఎకో ఉత్పత్తులు మార్కెట్ కు విడుదల పట్ల కంపెనీ ఎండీ, సిబ్బందికి నిరీషా సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. స్థానికుడు, శ్రీసిటీ ఉద్యోగి నుంచి పారిశ్రామికవేత్తగా మల్లికార్జున పయనం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్థానిక యువతకు మరింత ఉపాధి కల్పించే దిశగా కంపెనీ ఇంకా వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తిరుపతి డివిజన్ యూనిట్ ఏకగ్రీవ ఎన్నిక..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:




ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, తిరుపతి డివిజన్ యూనిట్ – తిరుపతి జిల్లా ఎన్నికలు శాంతియుతంగా, నియమావళి ప్రకారం విజయవంతంగా నిర్వహించబడినవి. నోటిఫికేషన్ ప్రకారం స్వీకరించిన నామినేషన్లలో ఎటువంటి పోటీ లేకపోవడంతో, క్రింది పదవులకు క్రింది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఇందులో అధ్యక్షుడుగా పుత్తూరు డిప్యూటీ తహసిల్దార్ ఎం. అశోక్ రెడ్డి, కార్యదర్శిగాచంద్రగిరిమండల డిప్యూటీతహసిల్దార్ ఎస్. దివాకర్, కోశాధికారిగాతిరుపతి రూరల్ డిప్యూటీ తహసిల్దార్ ఎం. మోహన్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ గాతిరుపతి డివిజనల్ పరిపాలన అధికారి. ఝాన్సీ లక్ష్మి,వైస్ ప్రెసిడెంట్ గాపాకాల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పి. కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ గావడమాల పేట డిప్యూటీ తహసిల్దార్ జి. కృష్ణమ్మ, వైస్ ప్రెసిడెంట్గా చిన్నడిప్యూటీ తహసిల్దార్ మరి.భాస్కర్, జాయింట్ సెక్రటరీగాతిరుపతి పట్టణ డిప్యూటీ తహసిల్దార్ జి. రామచంద్ర,జాయింట్ సెక్రటరీ చంద్రగిరి సబార్డినేట్ ఓఎస్ ఆర్. పురుషోత్తం,జాయింట్ సెక్రటరీగా తిరుపతి ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ బి.సుధాకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తిరుపతి పట్టణ జూనియర్ అసిస్టెంట్ కె. లోకేశ్వర్, రామచంద్రాపురం జూనియర్ అసిస్టెంట్ ఎన్. వంశీకృష్ణ,ఎర్ర వారి పాలెం జూనియర్ అసిస్టెంట్ టి. పవన్ కుమార్, ఆర్డీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బి.మంజునాథ్,లను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. అధ్యక్షపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎం. అశోక్ రెడ్డి మరియు వారి టీమ్‌ను, తిరుపతి జిల్లా అధ్యక్షులు సిద్దాల శివ ప్రసాద్,జిల్లా సెక్రటరీగోపినాథ్, జిల్లా కోశాధికారి రూప్‌చంద్, తిరుపతి పట్టణతహసిల్దార్ వి. సురేష్ బాబు, చిన్న గుట్టిగల్లుతహసీల్దార్ భాగ్యలక్ష్మి, ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో సంఘ బలోపేతం కోసం నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సమిష్టిగా సేవ చేస్తుందనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. కమిటీ మొత్తం సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# నొ హెల్మెట్ - నో పెట్రోల్ ర్యాలీ ప్రారంభించిన గూడూరు డీస్పీ గీతా కుమారి

- హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత
- హెల్మెట్ ధరించండి - జీవితం కాపాడుకోండి
- మీ ప్రాణం..మీ కుటుంబానికి అమూల్యమైనది
- నో హెల్మెట్ - నో పెట్రోల్ అమలు
- హెల్మెట్ అవగాహనకు 100 బైకులతో ఘన ర్యాలీ
- గూడూరు డీస్పీ గీతా కుమారి, కోట ఎస్సై పవన్ కుమార్, తాసిల్దార్ జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ నాయక్, వాకాడు ఎస్సై నిఖిల్

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట నుండి కోట క్రాస్ రోడ్ వరకు నొ హెల్మెట్ – నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు డిస్పీ గీతా కుమారి, మరియు కోట తాసిల్దార్ జయ జయ రావు, లు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా.. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా..నో హెల్మెట్ – నో పెట్రోల్ నిబంధనను కఠినంగా అమలు చేస్తూ..ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కోట మెయిన్ రోడ్డు నుండి కోట క్రాస్ రోడ్డు వరకు హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 100 ద్విచక్ర వాహనాలు పాల్గొని ప్రజలకు బలమైన సందేశాన్ని అందించాయి. ఈ అవగాహన ర్యాలీని గూడూరు డిఎస్పి గీతా కుమారి మరియు కోట తాసిల్దార్ జయ జయ రావు, కోట ఏంపిడివో దిలీప్ నాయక్, కోట కోట ఎస్సై పవన్ కుమార్, వాకాడు ఎస్సై నిఖిల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు డీస్పీ గీతా కుమారి, స్వయంగా హెల్మెట్ ధరించి స్కూటీ నడిపి ర్యాలీలో పాల్గొనడం ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. గూడూరు డీస్పీ గీతా కుమారి, మాట్లాడుతూ..నేటి యువత వేగం, నిర్లక్ష్యం కారణంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ప్రాణ నష్టం అధికంగా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాల్లోనూ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ చట్ట భయంతో కాదు కుటుంబ భవిష్యత్తు కోసం ధరించాలి అని స్పష్టం చేశారు. మీ ఒక్క నిర్లక్ష్య నిర్ణయం మీ తల్లిదండ్రుల కన్నీళ్లకు కారణం కావచ్చు. మీ ఒక్క మంచి నిర్ణయం వారి జీవితానికే భరోసా అవుతుంది అని యువతను ఉద్దేశించి భావోద్వేగంగా పిలుపునిచ్చారు. ప్రతి యువకుడు తన స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కోట తాసిల్దార్ జయ జయ రావు, లు మాట్లాడుతూ..హెల్మెట్ ధరించడం పోలీసుల కోసం కాదని, అది పూర్తిగా మీ ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో అత్యధికంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతే ఉంటున్నారని వీరిలో చాలా మంది హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.



హెల్మెట్ ఒక భారంలా అనిపించవచ్చు. కానీ అదే మీ జీవితానికి రక్షణ కవచం అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి అని వాహనం పై వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టంగా చెప్పారు. పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదని రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సోషల్ మీడియా రీల్స్, వీడియోల కోసం నిర్లక్ష్యంగా బైక్ నడపకుండా యువత తమ జీవిత విలువను గుర్తించాలన్నారు. మీ స్నేహితుడు హెల్మెట్ లేకుండా బైక్ ఎక్కితే అతడిని ఆపడం. అదే నిజమైన స్నేహం అని పేర్కొన్నారు. ఈ బైక్ ర్యాలీ కోట నుండి కోట క్రాస్ రోడ్డు వరకు ముగిసింది. ర్యాలీ మార్గమంతా ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో స్పందిస్తూ హెల్మెట్ అవగాహన సందేశాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డీస్పీ గీతా కుమారితో పాటు కోట ఎస్సై పవన్ కుమార్, కోట తాసిల్దార్ జయ జయ రావు, కోట ఎంపీడీవో దిలీప్ నాయక్, వాకాడు ఎస్సై నిఖిల్, మరియు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు...

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు నాణ్యమైన సేవలు అందాలి

- గర్భిణులు బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- అంగన్వాడీలకు నియామక పత్రాలు, మొబైల్ ఫోన్ లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. సోమవారం పిచ్చాటూరులోని ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మినీ అంగన్వాడీల నుంచి అంగన్వాడీ కార్యకర్తలుగా ప్రమోట్ అయిన వారికి, అలాగే కొత్తగా నియమితులైన కార్యకర్తలకు అపాయింట్మెంట్ లెటర్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



అనంతరం ప్రభుత్వము అంగన్వాడీ కార్యకర్తలకు అందించిన మొబైల్ ఫోన్లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ% ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలను చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు తప్పనిసరిగా, క్రమం తప్పకుండా అందేలా చూడాలని సూచించారు. ప్రతి లబ్ధిదారుడు ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అలాగే అంగన్వాడీల ద్వారా చిన్నారులకు కాన్వెంట్ స్థాయి విద్య అందించే బాధ్యత కార్యకర్తలు, హెల్పర్లపై ఉందని పేర్కొన్నారు. పిల్లల బౌద్ధిక, శారీరక అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఎక్కడైనా అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నా, కేంద్రాల నిర్వహణలో సమస్యలు ఉన్నా సీడీపీఓ ద్వారా తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సౌభాగ్య, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, తహసీల్దారు సుబ్రమణ్యం, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అధికారి అమరావతి, ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇలంగోవన్ రెడ్డి, ఆరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నో హెల్మెట్ - నో పెట్రోల్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

## - శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి







ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

నో హెల్మెట్ – నో పెట్రోల్ అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. నేటి నుంచి నో హెల్మెట్ – నో పెట్రోల్ కార్యక్రమం అమల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ముత్తరాశి పాలెం హెచ్. పి.పెట్రోల్ బంకు దగ్గర సీఐ నాగార్జున రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. సిఐ మాట్లాడు తూ..హెల్మెట్ ఉన్న వాహనదారులకు మాత్రమే పెట్రోలు పొస్తారని అదేవిధంగా హెల్మెట్ లేని వాహనదారులు పెట్రోల్ కోసం వస్తే వాళ్లతో సీఐ మాట్లాడుతూ.. హెల్మెట్ ఒక బరువు కాదని, కుటుంబం మన పై పెట్టుకున్న బాధ్యత అని సీఐ అన్నారు. మన ప్రాణాలు, తల్లిదండ్రుల ఆశలు, భార్యా పిల్లల భవిష్యత్తు అన్నీ మన చేతుల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత అప్పుడు హెల్మెట్ పెట్టుంటే బాగుండేది అని అనుకునే పరిస్థితి ఎవరికీ రాకూడదన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పెట్రోల్ పోసుకోవాలని సీఐ సూచించారు. నో హెల్మెట్ – నో పెట్రోల్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మరోసారి హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వస్తే కేసులు నమోదు చేస్తామని వాహనదారులను సిఐ హెచ్చరించారు...

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

## - శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతులకు మెరుగైన సౌకర్యాలు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తానని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య తెలిపారు సోమవారం శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రంగినేని చెంచయ్య నాయుడు అధికారికంగా పదవీ బాధ్య



తలను స్వీకరించారు. బాధ్యతల స్వీకరణకు ముందు ఆయన డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లను దర్శించుకు న్నారు. ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు పొందిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు, కూటమి నాయకులతో కలిసి నేరుగా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చేరుకున్న రంగినేని చెంచయ్య నాయుడు, మార్కెట్ కమిటీ రిజిస్టర్‌పై సంతకం చేసి చైర్మన్‌గా తన పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యకర్తలు, కూటమి నాయకులు రంగినేని చెంచయ్య నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ స్థలాన్ని పరిశీలించిన -చైర్మన్ మర్రి ప్రమీల

ప్రజభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం స్థలమును చైర్మన్ మర్రి ప్రమీల వైస్ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థలంలోని చెట్లును శుభ్రం చేయించి రైతు బజార్, చేపల మార్కెట్ సంబంధించి కోట్ల నిర్మాణానికి (ప్రపోజల్)అనుమతులు కొరకు శాసనసభ్యులు ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ పి. రవిచంద్ర,ఇంగిలాల. భుజిగేంద్ర రావు,ధనశేఖర్, పోలమ్మ,దారా. సురేష్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకాదశి ఉత్సవంలో కళ్యాణ వెంకన్న

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం



తిరుపతి జిల్లా మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో స మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ మాడవీధులలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బృందావనం రూఫ్‌టాప్ రెస్టారెంట్ ప్రారంభం

## - రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో తలపా దామోదరం రెడ్డి హాజరు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణానికి అతి సమీపంలో, హైవే వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బృందావనం (రూఫ్‌టాప్) రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొని రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణానికి ఆనుకుని, హైవే సమీపంలో ఏర్పాటు చేసిన ఈ రూఫ్‌టాప్ రెస్టారెంట్ ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ శ్రీనివాస ఆలయానికి తిరుపతికి చెందిన ఎన్.నిత్యశ్రీ దంపతులు సోమవారం ఉదయం భక్తి శ్రద్ధలతో 24 వెండి కాసులతో రూపొందించిన విలువైన వెండి కాసుల హారాన్ని స్వామివారికి విరాళంగా సమర్పించారు.



ఈ సందర్భంగా ప్రత్యేకంగా 24 వెండి కాసులతో తయారు చేసి గండ పేరుండంతో శోభాయ మానంగా పొదిగిన వెండి కాసుల హారాన్ని దాత ఎన్.నిత్యశ్రీ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ ఏఈవో దేవరాజులకు అందజేశారు. ఆలయ ఆచారాల ప్రకారం ఈ హారాన్ని స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల భక్తి భావాన్ని ఆలయ అధికారులు ప్రశంసిస్తూ..ఈ విరాళం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. స్వామి వారి అనుగ్రహంతో దాత కుటుంబానికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రావణ్ కుమార్, శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



సిఐటియు 18 వ ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి4 2026 తేదీ వరకు అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల సందర్భంగా రాష్ట్ర కమిటీ రాష్ట్రమంతటా వాడవాడలా సిఐటియు కార్మిక జెండాలు ఎగరవేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా సత్యవేడులో సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఎగురవేసి అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మెలుగు రమేష్ తెలియజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సత్యవేడు సిఐటియూ ఆఫీస్ ముందు సిఐటియు కార్మికుల జెండాను సిఐటియు సీనియర్ నాయకులు దేశాండీ అరుణాచలం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని గత స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ పాలకులను పారద్రోలుట కోసం కుల మత భేదం లేకుండా ఐక్యంగా పోరాటం చేసి బ్రిటిష్ వాళ్ళను ఏ విధంగా తరిమికొట్టామో ఆ రకంగా మనదేశంలోని పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను చేస్తూ కార్మికులను ఆర్థికంగా మానసికంగా కుంగదీస్తు బానిసలుగా మార్చాలని చూస్తున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను ఎదిరించటానికి కార్మిక వర్గం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు ఇవ్వడం కోసమే డిసెంబర్ 31 వ తారీకు నుండి జనవరి 4 వ తేదీ వరకు విశాఖపట్నంలో ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు ఐదు రోజులపాటు చర్చించి మరో స్వాతంత్ర పోరాటానికి పిలుపునిస్తారన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునుస్వామి తిరుమలరెడ్డి మండల నాయకులు కృష్ణయ్య విజయభాస్కర్ కోలాపురి ఎలయ్య అందేరి పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది

**అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు ఆత్మహత్య నివారించాలి**
**పి నారాయణస్వామి సిపిఐ జిల్లా కార్యదర్శి, సి మల్లికార్జున రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**
**జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలోధర్నా**

ప్రజాభూమి, పుట్లూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు దివాలా తీస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లి కార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పం డించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిం చాలంటూ భారత కమ్యూనిస్ట్ పార్టీ, ఆంధ్రప్ర దేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు సిపిఐజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ అధ్యక్షతన అనంతపురం కలెక్టరేట్ వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగానారాయణస్వామి, మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పత్తి, అరటి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి ఇలా ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పంట ను కొనుగోలు చేస్తామన్న మాటలు తప్ప ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదన్నారు. ఫలితంగా జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహ త్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభు త్వం, ముఖ్య మం త్రి రైతులు ఈ పరిస్థితుల్లో ఉన్నప్ప టికీ వారిని ఆదుకోవడానికి వాళ్ల సమస్య పరిష్కరిం చడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు




రాయలసీమ అనంతపురం జిల్లా ని హార్టికల్చర్ హబుగా చేస్తామని చెప్పి మాటలకే పరిమితమై నరు తప్పఎటువంటి చర్యలు చేపట్టడం లేదు రైతులు పండించినటువంటి పంటలకు మార్కెట్ సౌకర్యం గాని గిట్టుబాటు ధర కల్పించే విష యంలో పూర్తిగా చేతులు ఎత్తేశారు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది అలా చేయకపోవడం వల్ల వ్యాపార స్తులందరూ సిండికేట్లుగా మారి రైతుల కు అన్యాయం చేస్తున్నారు ధరలతో అమాంతం తగ్గించి రైతు పుట్ట కొడుతు న్నారు అందుకోసమే ఇప్ప టి కై నా రైతులు పండిం చిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లు కల్పించాలని అలా కాని పక్షంలో ప్రభుత్వమే పంటను కొనాలన్నారు. ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుం బాల ను పరా మర్శిం చి.. వారికి 25లక్షల పరిహారం ఇవ్వడం తో అప్పులు మాఫీ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి నారాయణస్వామి రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు బండి రామకృష్ణ దుర్గ ప్రసాద్ రైతుల సం ఘం రాము ఆనందు రాజు రెడ్డప్ప సూర్యనారా యణ అక్కులప్ప కుల్లాయప్పవెంకట్రాముడు నరసింహారెడ్డి సుంకన్న పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తాం - జిల్లా సాధన సమితి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులతో కలిసి జిల్లా సాధన కోసం ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామని జిల్లా సాధన సమితి అధ్యక్షులు ఇందాద్, కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం న్యాయవాది ఇందాద్ కార్యాలయంలో జిల్లా సాధన సమితి నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం పట్టణ కేంద్రంగా జిల్లాను ప్రకటించాలనే డిమాండ్ తో ప్రతి ఒక్కరూ కదిలి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా సాధనతోనే హిందూపురం పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. దీనికోసమే రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. జిల్లా సాధనలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజాసంఘాల నుంచి మద్దతు కోరే విధంగా సమావేశంలో తీర్మానం చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సమితి నాయకులు బాబావలి, నూర్ మహమ్మద్, ఉమర్ ఫారూఖ్ ఖాన్, జమీల్, కదిరిష్, నరసింహమూర్తి, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి

**భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన మండల కార్యదర్శి పెద్దయ్య**

ప్రజాభూమి, పుట్లూరు



గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని కావున రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శిపెద్దయ్య సోమవారం డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలి, రాష్ట్రంలో 2,50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగుయినది. సుమారు 13 లక్షల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా, మద్దతు ధర కింటాకు 2,400 రూ " ఉన్నప్పటికీ వ్యాపారస్తులు 1600 నుంచి 1700 మధ్యలోనే కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంతవరకుకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అనంతపురం జిల్లాలో లక్షలాది రూపాయలు అప్పులు చేసి రైతులు అరటి పండిస్తే పంట చేతికి వచ్చినాక కిలో ఒక్క రూపాయి, కూడా ధర రావటం లేదు. వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతులఆదాయాన్ని గండి కొడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో అరటి రైతులు ఉన్నారు. వ్యవసాయం ఉద్యాన పంటలతో పాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారింది. ఎగుమతి, దిగుమతి విధానాలు స్వదేశ రైతాంగం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దేశ రైతాంగానికి నష్టం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. వ్యవసాయం తీవ్ర సంక్షోభం లో కూరుకుపోయింది. రైతాంగఆత్మహత్యల పరం పరం కొనసాగుతున్నది. ఇది చాలదన్నట్లు రైతు ప్రయోజనాలకు నష్టం చేసే విధంగా సీడ్ బిల్లు, విద్యు త్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టడం విచారకరం. ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలకు కొనుగోలు నిబంధనలు సడలించి, మద్దతు ధర కొనుగోలు చేస్తామని, అరటి రైతులకు న్యాయం చేస్తామని, ఉల్లి రైతులకు ఎక్కారుకు 50 వేల ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20,000 రూ " అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారు. వీటిని ఏ ఒక్కటి అమలు చేయలేదు. కావున వెంటనే అరటి రైతులను ఆదుకొని ప్రభుత్వ రైతులకు చెప్పిన వాగ్దానం అమలు చేయాలని చెప్పి భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి, బాలు, డి హెచ్ పి డి మం" అధ్యక్షులు పెద్దన్న, నడిపి నారాయణ, దేవరాజు, పుట్లూరు నారాయణ, మీసాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అనంత సుస్థిర వ్యవసాయ వేదిక మిల్లెట్ మేళా




ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఎన్జీఓల ఫోరమ్ అయిన అనంత సుస్థిర వ్యవసాయ వేదిక జనవరి 8 నుండి 10 వరకు అనంతపురంలో మూడవ ఎడిషన్ మిల్లెట్ మేళాను నిర్వహిస్తోంది. సహజ వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్ స్థానిక వినియోగంపై దృష్టి సారించి 2026 మిల్లెట్ మేళాకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆవిష్కరించారు. మిల్లెట్లు, తృణధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఈ ప్రయత్నం చేసినందుకు ఏవిఎస్ఎస్ సభ్య ఎన్జీఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు. "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మా లైన్ విభాగాలు వేదికతో సహకరిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అసియన్ ఫ్రటెర్నా ఎకాలజీ సెంటర్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లా రెడ్డి, టింబక్టు ప్రతినిధి శ్రీకాంత్, రెడ్స్ డైరెక్టర్ భానుజ ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వైస్సార్సీపీ నూతన గ్రామ కమిటీల నియామకం

ప్రజాభూమి, వేముల



మండలంలోని వేముల గ్రామపంచా యతీ సంబంధించినటువంటి నూతన గ్రామ కమిటీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివా రెడ్డి, జడ్పిటిసి కోగటం భయపు రెడ్డి, వేముల ఎంపిపి చల్ల గంగాదేవి, వెంకటనారాయణ, సర్పంచ్ నాగప్ప ఎంపీటీసీలు వైఎస్ఆర్ సీపీ నాయకులు,మహిళలు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.




# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## -అవగాహన ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్) 2025, అదే విధంగా అక్రమ లే అవుట్లను సక్రమం చేసుకోవాడానికి ఎల్అర్ఎస్ పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. బిపిఎస్, ఎల్అర్ఎస్ పథకాలపై పట్టణ వాసులకు అవగాహన కల్పించడం కోసం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అద్వర్యంలో సోమవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, మున్సిపల్ ఉద్యోగులు ఎన్టీఆర్ సర్కిల్ నుండి గురునాథ్ సర్కిల్ మీదుగ మున్సిపల్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు సద్భావనా సర్కిల్ లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, పురపాలక సంఘ వ్యాప్తంగా అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడానికి కోసం బిపిఎస్ పథకాన్ని తీసుకురా వడం జరిగిందన్నారు. 1985 జనవరి 1వ తేదీ నుంచి 2025 అగస్టు 31 వరకు అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలతో పాటు అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసిన భవనాలన్నింటిని ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. హిందూపురం పురపాలక సంఘంలో దాదాపు 400 వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. దీంతో పాటు సచివాలయాల్లో ఉన్న ప్లానింగ్ కార్యదర్శులతో పాటు పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది ఇంటింటి సర్వే చేపడతామన్నారు. ప్రతి భవనాన్ని పరిశీలన చేసి అనుమతులు లేని భవనాలు ఎన్ని ఉన్నాయి, అనుమతులు పొందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఎన్ని నిర్మాణాలు ఉన్నాయి అనే విషయాలపైన సమగ్ర సర్వే చేయిస్తామన్నారు. అక్రమ నిర్మాణం అని గుర్తించిన వెంటనే వారికి నోటీసు ఇచ్చి బిపిఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని సూచించడం జరుగుతుందన్నారు. అప్పటికి వారు స్పందించకపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు అలాంటి నిర్మాణాలను కూల్చివేస్తామ న్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇప్పటికే పురపాలక సంఘంలో దా దాపు 90 వరకు అక్రమ నిర్మాణాలను గుర్తించి ఛార్జ్ షీట్ వేయడం జరిగిందని తెలిపారు. వీరు కూడా బిపిఎస్ పథకం ద్వారా సక్రమం చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశమిచ్చినట్లు వివరించారు. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకుని అనుమతులు ఇచ్చిన ఉత్తర్వులను కోర్టులో చూపిస్తే అలాంటి కేసులు కొట్టివేయడం జరుగుతుందన్నారు. వచ్చే 2026వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశమిచ్చినట్లు తెలిపారు. ఆక్రమ నిర్మాణాలను క్రమబద్దీకరణ చేసుకొనే యజమానులు రూ.10వేలు చెల్లించి ఆన్ లైన్ ద్వారా దరఖా స్తులను చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి మొత్తం ఎంత చెల్లించాలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఆయా భవనాల యజమానులకు వివరించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు అక్రమ లేఅవుట్లు సక్రమం చేసుకోవడానికి సైతం ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగిందని, ఈ రెండింటిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. అయితే ప్రభుత్వ భూములు, ఎండోమెంట్స్, నదీతీరం, వాగు వెంబడి, మాస్టర్ ప్లాన్ లో రోడ్లు, ఓపెన్ స్పేస్, ఉద్యానవ నాలకు వినియోగించే స్థలాలు, 2025 ఆగస్టు 31 తర్వాత జరిగిన నిర్మాణాలు, కోర్టులో వివాదాలు ఉన్న వాటికి అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్ తో పాటు మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపల్లి కొండేశ్వరాలయంలో ఇకపై ఆన్లైన్ సేవలు

నాగలాపురం ప్రజాభూమి ప్రతినిధి



భక్తుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖలోని ప్రముఖ పుణ్యక్షేత్రంలలో ఆన్లైన్ సేవలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా తిరుపతి జిల్లా నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు ఆన్లైన్ సేవలు, అభిషేకాలు, వసతి గృహములు, ఈ-హుండీ, డొనేషన్స్, గోశాల, నిత్య అన్నదానం విరాళములు చెల్లించుటకు ఆలయ చైర్మన్ డి.పద్మనా భరాజు సహకారంతో, ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత పర్యవేక్షణలో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో తెలిపారు.

# వైసీపీని వీడి పలువురు టీడీపీలో చేరిక

కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి భారీ చేరికలు...
సుమారు 50 మంది
పిచ్చాటూరు మండల వైసీపీ నాయకులు..



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు : పిచ్చాటూరు మండల కేంద్రంలో సోమవారం వైసీపీని వీడి సుమారు 50 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పిచ్చాటూరు లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పిచ్చాటూరు మండల వైసిపి నాయకులు త్యాగరాజు మురళి, కుప్పయ్య, హరి మల్లీశ్వరి,మంజుల, రోజారమణి ప్రధాన నాయకులతోపాటు కార్యకర్తలు సుమారు 50 మంది చేరారు.సోమవారం పిచ్చాటూరు టౌన్ లో సురుటుపల్లి చైర్మన్ పద్మనాభ రాజు సీనియర్ నాయకులు సతీష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కూరపాటి శంకర్ రెడ్డి వైసీపీ నుండి టిడిపిలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు<నాయుడు నాయకత్వం లో రాష్ట్రానికి రాజధాని అమరావతి ఏర్పాటుకూ ఆయన చేస్తున్న కృషి మరియు ఆయన వెళుతున్న విధానాలతో పాటు సంక్షోభంలో ఉన్న సత్యవేడు నియోజ కవర్గ అభివృద్ధి కోసం అందరిని ఏకతాటిపైకి తీసుకు వచ్చిన శంకర్ రెడ్డి విధానాలు నచ్చి టీడీపీ లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతి రాజధాని రాష్ట్రఅభివృద్ధి కి చేపడుతున్న విధానాల నచ్చి ఈరోజు తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి సాధారంగా స్వాగతం పలుకుతూ అందరం కలిసి కట్టుగా సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేద్దాం అని సత్యవేడు టీడీపీ ప్రోగ్రాం కోఆర్డి నేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వార్డు కమిటీలతో బలోపేతమై పార్టీ అభివృద్ధికి కృషిచేసి జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకుందాం

## పార్టీని బలోపేతం చేద్దాం జగనన్న బాటలో నడుద్దాం
## 21వవార్డులోఅనుబంధ విభాగ కమిటీల సమావేశం

ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 21వవార్డు లో అనుబంధ విభాగాల కోర్ కమిటీ సమావేశాన్ని వార్డు కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధ ర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు నడవాలంటే కార్యకర్తలు బలంగా ఉండాలన్నారు. పార్టీని బలోపేతం చేద్దాం జగనన్న, అవినాష్ రెడ్డి ల బాటలో నడుద్దాం అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కృంగిపోయిందన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తు న్న కుట్రాలను తిప్పి కొట్టాలన్నారు. 29 2029 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనంద రిపై ఉందన్నారు. జగనన్న పాలనలో ప్రతి కార్య కర్తకు న్యాయంజరుగుతుందన్నారు.వైసిపిపట్టణ అనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలో పేతం చేయడమే లక్ష్మన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే సార్వత్రికఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకు డు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రభు త్వ వైఫల్యాలను వార్డులోని ప్రజలకు వివరించా లన్నారు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కనక, రాయుడు, రాజేష్ నాయుడు, శ్రీరాములు, నాగరాజు,వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంతవైద్య శిబిరం..పాల్గొన్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపుల పాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఆసు పత్రిలో ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవా రం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భం గా ప్రభుత్వ దంత వైద్య కళాశాల( కడప) వైద్యులు, పీజీ విధ్యార్థుల ఆధ్వర్యంలో ఈ శిబిరా న్ని ఏర్పాటు చేశారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ వై ద్య శిబిరం నేడు మంగళవారం కూడా అందుబాటులోకి ఉంటుందని, ట్రిపుల్ ఐటీ చూట్టు ఉన్న గ్రా మాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు ఉచి త దంతవైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్, క్యాం పస్ కోఆర్డినేటర్ పవన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, వైద్యులు జ్యోత్స్న, సుశాంతి, శేషారెడ్డి, దశరథ్, ఆర్కేవ్యాలీ ఆసుపత్రి వైద్యుడు డా.ప్రభాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం

## -సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్మిక హక్కుల సాధన కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియూ అఖిల భారత మహాసభల సందర్భంగా సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలో మున్సిపల్ కార్యలయం ఎదుట, సివిల్ సప్లై గోడౌన్, టాటా ఏసీ గూడ్స్, స్టాండ్, పెనుకొండ రోడ్డు ఆటో స్టాండ్, కల్లూరు అటో స్టాండ్, మున్సిపల్ వర్కర్స్, డివిజన్ ఇందిరా పార్క్, 2వ డివిజన్ రైల్వే రోడ్డు, 3వ డివిజన్ చిన్న మార్కెట్, 4వ డివిజన్ నూతన మార్కెట్, 5వ డివిజన్ రైల్వే రోడ్డులో సిఐటియూ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివవాసులు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం ద్వారా సంక్రమించిన కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యా యం చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సన్నద్ధమై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.



ఆంధ్రప్రదేశ్ వేదికగా జనవరి నెలలో విశాఖపట్నంలో జరిగే సిఐటియు అల్ ఇండియా మహాసభలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. ఆర్. రాము, మునిసిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మురళి, సహాయ కార్యదర్శి మంజు, ఉపాధ్యక్షు లు రామాంజనప్ప, చంద్ర, నరసింహ, మూర్తి, మహిళా నాయకురాలు మహేశ్వరమ్మ, గంగరత్న. సివిల్ సప్లైయి హమాలీ యూనియన్ నాయకులు మూర్తి, మురళి, వెంకటేష్, మునిరాజ్, గోపి, అరుణ్, అటో యూనియన్ నాయకులు అంజి, నరసప్ప, బాబా, సంజీవ, గంగాధర, హరి, నాగేష్, రమేష్, అంజి, టాట గూడ్స్ యూనియన్ మోహన్, రాము, శ్రీధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
మంగళవారం 16, డిసెంబర్ 2025

# తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకుందాం

**మంత్రి కందుల దుర్గేష్**

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకుందామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలన్న అంశానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సోమవారం కడియంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన వెలుగుబంటి రామచంద్రారావు ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీ షిర్డీసాయి విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు స్ఫూర్తిదాతల విగ్రహావిష్కరణ మహోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాతఃస్మరణీయులైన చేళ్లపిళ్ల వేంకట శాస్త్రి, దివాకర్ల శాస్త్రి, దువ్వూరు సుబ్బమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దువ్వూరి సుబ్బమ్మ మనవరాలు దువ్వూరి రాజ్యలక్ష్మికి, నిర్వాహకులకు మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుత క్రీడా మైదానంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం షిర్డీసాయి విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. గురు



జాడ వేంకట అప్పారావు, చల్లపల్లి వేంకట శాస్త్రి గృహాలను, స్థలాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా వేంకట శాస్త్రి, దివాకర్ల శాస్త్రిల నాటకం కురుక్షేత్రాన్ని గుర్తుచేసుకున్నారు. తిరుపతి వెంకట కవులు రాసిన చెల్లియో చెల్లకో తమకు చేసిన యెగ్గులు సైచిరందరున్ తొల్లి, మామ ఎప్పుడు వచ్చితివి,జెండాపై కపిరాజు, అలుగుటయే యెరుంగని మహామహితాత్ముడు అజాతశత్రుడే అలిగిననాడు తదితర పద్యాలను స్మరించుకున్నారు. గత ప్రభుత్వం తెలుగును విస్మరించిందని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్యలో మాతృభాష విద్యాబోధనను తల్లిపాలు తాగి పెరిగిన పిల్లలతో, ఆంగ్లబోధనను పోత పాలతో తాగి పెరిగిన పిల్లలతో పోల్చిచెప్పారు. త్రిభాష సూత్రం అవసరాన్ని వివరించారు. అన్ని భాషలకు ప్రాధాన్యతనిస్తూనే తెలుగు అగ్రతాంబూలం ఇవ్వాలన్నారు. తెలుగుకు మరింత గుర్తింపు రావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. చేళ్లపిళ్ల వేంకట శాస్త్రి, దివాకర్ల శాస్త్రి, దువ్వూరు సుబ్బమ్మ విగ్రహాలను పుష్కరాల సమయంలో గోదావరి గట్టు మీద ఏర్పాటు చేయాలని తెలుగు సాహితీ కార్యక్రమాలు, నిర్వహణ కమిటీ చైర్మన్, కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ చేసిన వినతి సముచితం అన్నారు.

అందుకు కృషి చేస్తామన్నారు. గతంలో జరిగిన నంది నాటకోత్సవాలను ఉదహరిస్తూ సరైన విధానంలో పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తే నేటికీ కూడా ఆదరణ ఉంటుందన్నారు. నేటికీ లండన్ లో థియేటర్ ఆర్ట్స్ కి నేటికి ఆదరణ ఉందన్నారు. గతంలో హామ్లెట్ అనే నాటకాన్ని ప్రదర్శించి నప్పుడు సినిమా థియేటర్ కంటే ఎక్కువగా జనం వచ్చిన ఘటనను ఉదహరించారు. ఢిల్లీలోని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా లాంటి విభాగాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయాల్సిం దిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను అభ్యర్థించానని, సూత్రప్రాయంగా అంగీకరించారని అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో స్థలం సూచిస్తే అందులో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలుగుభాషను పెంచి పోషించి నప్పుడే తిరుపతి వేంకట కవులకు ఘన నివాళి అర్పించిన వాళ్లమవుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, దువ్వూరి రాజ్యలక్ష్మి, తెలుగు సాహితీ కార్యక్రమాలు, నిర్వహణ కమిటీ చైర్మన్, కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ , హాస్యబ్రహ్మ శంకరనారాయణ, అవధానులు ధూళిపాల మహాదేవ మణి, తాతా సందీప్ శర్మ, ఆకెళ్ళ బాలబాను తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి

- డివిజనల్ రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేసిన పాత్రికేయ బృదం
- ప్రెస్ క్లబ్ లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలి
- ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ నిర్వహణ మరియు ఎన్నికల నిర్వాహణ కొనసాగాలి
- భారీసంఖ్యలో కలక్టరేట్‌కు హాజరైన పాత్రికేయ బృందం



**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సోమవారం కలక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్)లో డివిజనల్ రెవిన్యూ అధికారి (డిఆర్ఓ) టీ. సీతారామ మూర్తికి వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో సుమారు 6సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహిచకపోగా ప్రెస్ క్లబ్ లావాదేవీలపై చర్చించకుండా, ప్రెస్ క్లబ్ ఆస్తిని అన్యాక్రాంతానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకాధికారిపర్యవేక్షణలో కొన్నాళ్ళు పాటు ప్రెస్ క్లబ్ నిర్వహణ కొనసాగాలని అనంతరం ఆయన పర్యవేక్షణలోనే ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలని అభ్యర్థనలతో వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్ కు సుమారు 40 మంది వర్కింగ్ జర్నలిస్టులు హాజరై ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని, అలాగే లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలని నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సి. హెచ్.రాజు, వైస్ చైర్మన్ మారంపూడి సోమరాజు, కన్వీనర్ దుమ్ముల అబ్రహాం లింకన్, కో కన్వీనర్ వెలుగూరి రవి కుమార్, ఆర్గనైజర్ గాదె గిరీష్ కుమార్, గౌరవ సలహాదారు పొక్కులూరి రామమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ దేవులపల్లి అన్నపూర్ణ విశాలాక్షి, పోతుల వెంకటేశ్వరావు, ఇందుగల దామోదర్, సింగంశెట్టి సూర్య రాఘవేంద్ర, నమ్మి శ్రీనివాసరావు, తోటకూర పురుషోత్తం, మీడియా కో-ఆర్డినేటర్స్ మాదన వి.వి. రమేష్, కుడెల్లి రత్న కిషోర్, సభ్యులు ఎల్. బలరామ్, మురళి, ఎన్. సత్య సాయి రామ్, జి.సోమశేఖర్, వి.ఏస్.బి. సురేష్, నిడదవోలు సాయి, నజీర్, రాఘవ, సత్యనారాయణ, వీరబాబు, మహేష్, సత్యనారాయణ, మహేష్, గణేష్, దుర్గా ప్రసాద్, రాంబాబు, నాగరాజు, యాకుబ్, చిట్టిబాబు, సంగీత్, జానీ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

**సమస్య త్వరితగతిన పరిష్కరించాలి:-**
**డి.సి.ఓ. కి డివిజనల్ రెవెన్యూ అధికారి సూచనలు**

పాత్రికేయులు ఇచ్చిన వినతి పత్రంపై స్పందించిన డి ఆర్ ఓ సంభందిత ఐ అండ్ పి ఆర్ అధికారి డీపీ ఆర్ ఓ లక్ష్మి నారాయణ, జిల్లా కోపరేటివ్ అధికారి వేంకట రమణ కి పిర్యాదు పత్రం గురించి వివరణ అడిగారు. అందుకు స్పందించిన అధికారి గతంలో 8 నెలల క్రితం ఫిర్యాదు చేసిన పత్రంకి ఫైలు రికార్డులు అన్ని జతపరిచామని కలెక్టర్ కి నివేదించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. డివిజనల్ రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి మాట్లాడుతూ త్వరితగతిన ప్రెస్ క్లబ్ సమస్య పరిష్కార దిశగా కృషి చేయాలని పలు సూచనలు చేశారు. అలాగే పాత్రికేయులకు కూడా సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు.



## ప్రకృతి ఆరాధన సనాతన ధర్మంలో ఒక భాగం

**- హిందూ సమ్మేళనంలో ప్రజ్ఞానంద సరస్వతి స్వామిజీ**

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

పుణ్యనదుల్లో స్నానం చేయడం, ఆరాధించడం వలన అనుగ్రహం పుణ్యఫలం లభిస్తుందని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి స్వామిజీ పేర్కొన్నారు. ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల వేడుకలలో భాగంగా కాతేరు శ్రీ మార్కండేయస్వామి గుడి వద్ద హిందూ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామిజీ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించడం సనాతన ధర్మంలో ఒక భాగమన్నారు. ప్రకృతి బాగుంటే మనం కూడా బాగుంటామని అన్నారు. నూజిళ్ల రామ సుబ్రహ్మణ్యం వక్తగా పాల్గొంటూ, విదేశీ మోజు తగ్గించుకుని, స్వదేశీ భావన పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి భావాలను, జాతీయ భావాలను ఆర్ ఎస్ ఎస్ పెంపొందిస్తోందని వివరించారు. ఆదిమూలపు హరి వేదికపై ఉన్నారు. పిక్కి నాగేంద్ర, బళ్ల ప్రభాకర్, కొల్లి వెంకట నరసింహారావు, పిచ్చిక వెంకట రాంబాబు, తొగర సత్యనారాయణ, బివి రామారా వు, స్వామి సూర్య కిరణ్. కొత్తపల్లి హేమలత, ఏ శ్యామల, , సత్యకుమార్, నరసింహమూర్తి, ఆకుల నర్సవేణి, యానాపు ఏసు, తదితరులు పాల్గొన్నారు. భజన, దేశభక్తి గీతాలు, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గంగిన నాని, నున్న కృష్ణ, గంగిన జాహ్నవి సహకరించారు.

## వైసిపి నేత రమణారావు సేవలు ప్రశంసనీయం

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం. పేద ప్రజలకు అవసరమైన విద్య,వైద్యం ఇతర అవసరాల కోసం గుడ్ సీడ్ ఫౌండేషన్ స్థాపించి వారి సంక్షేమానికి పాటుపడుతున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. రమణారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం రమణారావు స్వగ్రామమైన చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేట లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేక్ ను ఎం ఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్,వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు,ప్రజా ప్రతినిధులు నాయకులు మధ్య రమణారావు సునీత దంపతులు కుటుంబ సభ్యులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని రమణారావు సునీత దంపతులు ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది దైవ సేవకులకు వికలాంగులకు నూతన వస్త్రాలను రమణారావు సునీత దంపతులు అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా రమణారావు సునీత దంపతులను ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులను దుశ్శాలువాలు కప్పి గజ మాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.






# ప్రణాళికాబద్ధంగా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి

**సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో నిడదవోలు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభించిన మంత్రి దుర్గేష్**

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

ప్రణాళికాబద్ధంగా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. సోమవారం వేదమంతోచ్ఛరణల మధ్య మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా నిడదవోలు మండలం సమిశ్ర గూడెం ఎంపీడీవో ఆఫీస్ లో స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ అధ్యక్షుడుగా మంత్రి కందుల దుర్గేష్ వ్యవహరించనున్నారు. డిప్యూటి కలెక్టర్ స్థాయి ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ప్రణాళికా విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమింపబడిన ఒక యంగ్ ప్రొఫెషనల్, గ్రామ సచివాలయాల నుండి ప్రత్యేకంగా ఎంపిక చేయబడ్డ 5 మంది ఉద్యోగులు వ్యవసాయం, ఆక్వా మరియు లైవ్ స్టాక్, పారిశ్రామిక, సేవారంగాలతో పాటు రియల్ టైం గవర్నెన్స్, పీ4 మరియు పబ్లిక్ ఇంటర్ఫేస్ కోఆర్డినేటర్లుగా పనిచేయనున్నారు. నియోజకవర్గ స్థాయి అభివృద్ధి ప్రణాళికల అమలుకు, సమన్వయానికి ఈ సీవీఏపీ యూనిట్ కీలక పాత్ర పోషించనుందని టీమ్‌కి తెలుపుతూ పలు సూచనలు చేశారు.

అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, నియోజకవర్గ అభివృద్ధిపై అధ్యయనం చేసి అమలు చేసేందుకు ఇదొక చక్కని వేదికగా ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాలకు ఇదొక నమూనాగా మారాలని టీమ్ కు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలు లక్ష్యంగా పనిచేద్దామన్నారు. పీ4 లో భాగంగా రాష్ట్రంలో పేదరికం లేకుండా, అధిక ఆదాయం కలిగిన హెల్తీ, హ్యాపీ సమాజం లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత, లాజిస్టిక్స్, బ్రాండింగ్, డీప్ టెక్, పర్యావరణ పరిరక్షణ తదితర 10 ప్రధాన సూత్రాలు అమలు చేయాలని సూచించారు. పీ4ను విజయవంతంగా అమలు చేయాలన్నారు. బంగారు కుటుంబాలను, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించి పేదరికం లేని సమాజానికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు చెందిన ఎంపిడివోలు, ఎంఆర్వోలు, ఎంపిటిసి, జెడ్పిటిసి సభ్యులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా సుబ్బారావు

**పాత్రికేయుడు సుబ్బారావు కవిగా రాణించడం అభినందనీయం**
**కొత్తపేట ఎమ్మెల్యే బందారు సత్యానందరావు**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - అధ్యాపకుడు పాత్రికేయుడు నటుడు గాయకుడు డాక్టర్ వివివిఎస్ సుబ్బారావు జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా రావడం అభినందనీయమని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక ఇటీవల ఆన్లైన్ జాతీయ కవితా పోటీలు నిర్వహించారు. "దగ్గరవుతున్న దూరాలు"(బంధాలు, బంధుత్వాలు) అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీల్లో కొత్తపేటకు చెందిన డాక్టర్ సుబ్బారావు తన ప్రతిభను కనబరిచి టాప్ 20 విజేతగా నిలిచారు. ఆ మేరకు శ్రీశ్రీ కళావేదిక అధినేత కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సంస్థ జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం, జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నూక సంపత్ కుమార్, జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల భాగ్యలక్ష్మి లు, విజేత సుబ్బారావు ను అభినందిస్తూ మెమొంటోను పంపించారు. ఇదే సంస్థ గతంలో నిర్వహించిన తెలుగు కీర్తి కిరీటం ఎన్టీఆర్ అనే అంశంపై సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచారు. ఆ(అపూర్వ బాల్యం) అనే అంశంపై కవితను అందించి టాప్ టెన్ విజేతగా నిలిచారు. అలాగే మరో కవితా సంస్థ ఇటీవల నిర్వహించిన జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా నిలిచారు. దానిని పురస్కరించుకుని గౌరవ శాసనసభ్యులు బండారు సత్యానందరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, తదితరులు కవి సుబ్బారావు ను అభినందించారు.

## మీకోసంలో తొమ్మిది అర్జీలు



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం నందు రామచంద్రపురం నందు జరిగిన మీకోసం కార్యక్రమంలో 9 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటనలో విషయాన్ని తెలియజేశారు. ఒంటరి మహిళా పింఛన్ ఇప్పించాలని ద్రాక్షారామం గ్రామం నుండి ఒకటి. ప్రమాదకరంగా ఉన్న చెట్లును తొలగించవలసినదిగా కాపవరం గ్రామం నుండి మరొకటి. అలాగే పంట పొలానికి బోదును ఏర్పాటు చేయాలని ,లేనివిధంగా భూమిని సర్వే చేయిచాలని మొత్తం అంగర గ్రామం నుంచి రెండు దరఖాస్తులు. రైతు భరోసా ఇప్పించమని సత్యవాడ గ్రామం నుండి ఒకటి. రీ సర్వే కు సంబంధించి షేప్ ఫైల్ ఇప్పించమని వేలంపాలెం గ్రామం నుండి ఒకటి. పొలం సబ్ డివిజన్ చేయమని రామచంద్రపురం నుండి మరొకటి. అక్వాకల్చర్ భూమిని వ్యవసాయ భూమిగా మార్చమని నరసాపురపుపేట నుండి ఒకటి . రేషన్ షాప్ ఇప్పించవలసిందిగా పసలపూడి గ్రామం నుండి మరోకటి దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

**-మంత్రి సుభాష్**



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్ కు రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్ గ్రామాల నుంచి 800 మంది అర్జీలు స్వీకరించినట్టు మంత్రి కార్యాలయం నుండి వెధవన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి కోరుతూ, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ అవకాశాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్స్ తదితర సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. మంత్రి సుభాష్ స్వయంగా ఆర్జీలు పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులును ఆదేశించారు. ఈ సందర్బంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతివారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే'గా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీ నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రాష్ట్ర హోమ్ మినిస్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు రేంజ్ ఐజి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగల పూడి అనిత ఏలూరు జరిగే గంగాలమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేశారు. నేపద్యంలో స్థానిక పోలీస్ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించి ఘన స్వాగతం పలికిన ఏలూ రు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్. అనంతరంజాతర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఐటియు 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### వాడవాడలో సిఐటియు జెండా ఆవిష్కరణలు



ప్రజాభూమి – కుకునూరు

విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సోమవారం నాడు మహాసభలు జయప్రదం కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో శ్రమ జీవుల స్వేచ్ఛ పతాకావిష్కరణ నిర్వహించారు. సిఐటియు జెండాను సాయికిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భవించి 55 సంవత్సరాలు అయిన సందర్భంగా విశాఖలో జరుగుతున్న 18వ అఖిల భారత మహాసభలో చాలా ప్రాధాన్యత కలవని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని దాన్ని ఎదుర్కునేందుకు ఈ మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు కార్మికుల కష్టంతో దేశంలో సంపద సృష్టించబడుతుందని ఆ సంపదలో కార్మికులు రావలసిన వాటా మరింత కొల్లగొట్టేందుకే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని విమర్శించారు కార్మికుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి కొద్దిమంది కార్పొరేట్ల పొట్టలను నింపి దేశాన్ని తీవ్రమైన ఆర్థిక అసమానతలు వైపు నడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు మహాసభలో ముగింపు సందర్భంగా జనవరి 4వ తేదీన భారీ బహిరంగ సభ విశాఖలో జరుగుతుందని తెలిపారు ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున కుకునూరు మండలంలోని కార్మికుల పెద్ద ఎత్తున ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి నాగేంద్రావు గిరిజన సంఘం మండల కార్యదర్శి లక్ష్మయ్య నాగలక్ష్మి సుజాత బాపనమ్మ అన్నపూర్ణ మంగ చందు సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## దేశయ రాష్ట్ర అవతరణకు అంకితమైన మహనీయుల స్మరణ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు, భారత స్వతంత్ర సమరయోధుడు, మాజీ కేంద్రమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ–2) ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయిని పి. పుష్పలత మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్ర సాధన సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచి, విభజితమైన భారతదేశాన్ని ఒకే జాతిగా ఏకీకృతం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన సేవలు భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖితమై ఉంటాయని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మహనీయుల ఆదర్శాలను అనుసరించాలని సంకల్పం చేశారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కరణ వేదిక కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమమును జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాలపై అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా "పేపర్‌లెస్" పద్ధతిలో నిర్వహించబడింది. ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్ ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. మొత్తం 38 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీలకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందినవి, అదనపు ఎస్పీ అడ్మిన్ ఫిర్యాదుదారు లతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు సూచించారు.

# రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాకు కారం తమ్మన్న దొర పేరు పెట్టాలి

### పిజిఆర్ఎస్‌లో ఆదివాసి జెఏసి



ప్రజాభూమి – బుట్టాయగూడెం

రంపచోడవరం కంద్రంగా ఏర్పాటైన పోలవరం జిల్లాలో పోలవరం ప్రాంతాన్ని చేర్చి, కారం తమ్మన్న దొర పేరుపెట్టాలని పి జి ఆర్ ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుచేసిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, కుక్కునూరు మాజీ సర్పంచ్ మడకం నాగేశ్వరావులు డిమాండ్ చేశారు. ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో భాగంగా గత రెండు రోజులుగా ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో పర్యటిస్తున్న ఆదివాసి జేఏసీ అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర సోమవారం ఏలూరు జిల్లాలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని కలెక్టర్ కె వెట్రి సెల్విని కలిసి కుక్కునూరు, బుట్టాయగూడెం మండలాల సర్పంచ్‌లు చేసిన ఏకగ్రీవ తీర్మానలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు అమలు, ఏజెన్సీ ప్రాంతాల పరిపాలన సౌలభ్యం కోసం రంపచోడవరం కేంద్రంగా మరో ప్రత్యేక ఆదివాసీ జిల్లాను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రామారావు దొర, నూతనంగా ఏర్పాటుచేసిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్ ప్రాంతాన్ని కలపకపోవడం మిక్కిలి బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేసారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమైన పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలైన పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు పునరావాస మండలాలైన జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాలు రంపచోడవరం కేంద్రంగా ప్రకటించిన పోలవరం జిల్లాలో కలిపి ఉంచాలని, జిల్లాకు కారం తమ్మన్న దొర పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. టి.నరసాపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, గోపాలపురం మండలాలో వంద శాతం అదివాసీలు నివసిస్తున్న నాన్ షెడ్యూల్ లో ఉన్న 28 ఆదివాసీ గ్రామాలను ప్రకటిత పోలవరం జిల్లాలో కలపాలని కోరారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పూనెం కన్నప్ప రాజు దొర, మూల్యం బాలకృష్ణ, ఆదివాసీ జెఏసి ప్రతినిధులు ఎస్ పార్థసారథి, ఎస్ ప్రసాద్ లు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా ఏర్పాటుపై కలెక్టర్‌కు ప్రజా ప్రతినిధుల వినతిపత్రం



ప్రజాభూమి – బుట్టాయగూడెం

పోలవరం జిల్లా ఏర్పాటు కోరుతూ వివిధ రాజకీయ పార్టీలు జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజా సమస్యల జిల్లా పరిష్కార వేదికపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగ్గులోతు మోహన్ రావు, అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి తదితరులు మాట్లాడుతూ కోట రామచంద్రపురం కేంద్రముగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నియోజకవర్గంలో ఉన్న మండలాలను, నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలుపుతూ పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా రంపచోడవరం డివిజన్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి, దానికి పోలవరం పేరు పెట్టడం సరికాదని కాదన్నారు. పోలవరం నియోజకవర్గం మండలాలను మరియు నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలను కలుపుతూ ప్రత్యే క జిల్లా ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్ర ముగా కోట రామచంద్రపురం ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే పోలవరం నియోజక వర్గంలో నిర్వాసిత గ్రామాల ప్రజలు నివసిస్తున్నారని, ఈ నేపథ్యంలో జనాభాగా చూసుకున్న ఓటర్లు గాని జనాభా కానీ చాలా ఎక్కువ మందితో పోలవరం నియోజకవర్గం ఉంటుందని, పోలవరం నియోజవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడం శాస్త్రీయ అవసరమని అన్నారు. అందుకే ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోలవరం నియోజక వర్గం జిల్లా ఏర్పాటు కోసం ఏలూరు కలెక్టరే టులో పిజీఆర్ఎస్ లో వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి, పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి, ఆదివాసి గిరిజన ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కోర్స గంగరాజు, కెచ్చేల ముక్కారెడ్డి, తెల్లం సింహాచలం, ఎంపీటీసీ పోసి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనముగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడని తెలిపారు. పుట్టింది: 16 మార్చి 1901, నెల్లూరు జిల్లా వృత్తి: స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాటం మరణం: 15 డిసెంబర్ 1952 ఉపవాస దీక్షలో వారి ప్రాణాలను మహనీయులుగా పేర్కొన్నారు. భారతదేశంలో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలపురుషుడని, తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశాడు అన్నారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. 1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదలఎలా ఉండాలో నేర్పుతుంది. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి మనం గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించాలని నేటితర యువతీ యువకులకు ఆదర్శప్రాయుడని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీజి ముని రాజా,ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐ భాస్కరరావు, ఏ .ఓ షేక్ మస్తాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు చుక్కలు – నిండు జీవితానికి



ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి

ఈ నెల 21, 22, 23 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆగిరిపల్లి లో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఒక్క చిన్నారి కూడా మిస్సవకుండా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆగిరిపల్లి, ఈదర, సగ్గురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారు లైన డాక్టర్ జగన్మోహన్రావు, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సునంద, డిటి పవన్ కుమార్, హాస్పిటల్స్ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, సూపర్వైజర్స్, ఎం ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని నిర్ణయించారు.

## నేటి నుండే శ్రీ శోభనాచల క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నంసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీ గోదాదేవి అమ్మవార్ల ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమ వుతున్నాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి సిహెచ్. సాయి తెలిపారు. ఈ సందర్భంగా నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి ఉత్సవం, జనవరి 11, 14 తేదీలలో భోగి – గోదా కళ్యాణం, 15వ తేదీన మకర సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ధనుర్మాస పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంతకృష్ణలు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సమస్యల పరిష్కార కోసమే పల్లెకు ఎమ్మెల్యే కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు లేకుండా చేయడమే తన ప్రధాన లక్ష్యమని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా చేపట్టిన 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామస్థులు తమ సమస్యలపై ఎమ్మెల్యే కి పిర్యాదులు సమర్పించారు. అనంతరం రాచన్నగూడెం, జిల్లెళ్లగూడెం, లంకాలపల్లి గ్రామాల క్రీడాకారులకు ప్రోత్సాహకంగా వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, ప్రధాన కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వనమా వెంకటేశ్వరావు, శివాజీ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బండారు అనిల్, బోడపాటి వెంకటేశ్వరావు, కొప్పుల కార్తీక్, గొడుగుల కిరణ్, వీరమల్ల శ్రీను, పేరుబోయిన దాము, బరగడ రాజు, తోట పండు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశానికి స్ఫూర్తిదాయక మహనీయుడని వక్తలు పేర్కొన్నారు. సత్యం, అహింస మార్గంలో నడుచుతూ తెలుగు ప్రజల ఆకాంక్షను సాధించేందుకు ఆయన తన జీవితాన్నే అర్పించారని తెలిపారు. నిరాహార దీక్షతో రాష్ట్ర సాధనకు బాటలు వేసిన మహోన్నత త్యాగశీలి పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆగిరిపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకట రత్నం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆగిరిపల్లి పెద్దకో తాయి సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీజీ ల విగ్రహాల వద్ద పొట్టి శ్రీరాముల వారి చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్య వైశ్య ప్రముఖులు జూలూరు చంద్రమౌళీశ్వర రావు, మదుపల్లి గోపాల్, వై.నరసింహా మూర్తి, ఎస్.సాంబశివరావు, కే.ముక్తేశ్వర రావు, వై.ప్రణీత్, వై.రాంబాబు పాల్గొన్నారు.

## వేగంగా సబ్ స్టేషన్ నిర్మాణ పనులు



ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు

పెదపాడు మండలంలోని కొనికి గ్రామంలో పూర్తిగా రైతులందరూ ఆక్వా పరిశ్రమ మీదే ఆధారపడ్డారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో లో వోల్టేజీ సమస్య ఈ పరిసరాల్లో ఎక్కువగా ఉంది. విషయాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి స్థానిక నాయకులు తెలియజేయగా విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి రైతులలో వోల్టేజ్ సమస్య తీర్చే విధంగా గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టారు. ఇటీవలే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతూ ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్నలో వోల్టేజి సమస్య తీరుతుందని స్థానిక రైతులు ఆనంద వ్యక్తం చేశారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ప్రతిభకు పేదరికం అడ్డుకారాదని, పేద మెరిట్ విద్యార్థులకు అందరూ తోడ్పాటును అందించాలని రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు డాక్టర్ కోసూరు రామకృష్ణ ఆనంద రాజు అన్నారు. స్థానిక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన పేద మెరిట్ విద్యార్థినికి ఫీజు నిమిత్తం ఏడు వేల ఐదు వందల రూపాయలు స్కాలర్షిప్ అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వాధ్యక్షుడు షేక్ పీర్ సాహెబ్, కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేదిలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ

**సఖినేటిపల్లి, ప్రజాభూమి ప్రతినిధి.**



సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామం ఆదర్శ నగర్ లో స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ విగ్రహావిష్కరణ చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు సరెళ్ల విజయ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, కొండేటి వెంకటేశ్వరరావు, ఎరుబండి నాగేశ్వరరావు (చిన్ని) మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాబా ఆశీస్సులు తో ప్రజాసేవలో తృప్తి.

**శివకోటి మధుసూదనరావు.**

**నాలుగు లక్షల విలువచేసే దుప్పట్లు చీరలు పంపిణీ.**

**హాజరైన వారికి ప్రసాదం రూపంలో భోజన పేకట్లు పంపిణీ .**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిది.**



బాబా ఆశీస్సులతో ప్రజాసేవ ద్వారా సంతృప్తి పొందగలుగుతున్నామని బాబా భక్తులు శివకోటి మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ద్రాక్షారామంలోశ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ సోషల్ వెల్ఫేర్ విశాఖపట్నంకు చెందిన శివకోటి మధుసూదనరావు ఆధ్వర్యంలో 800ల మంది వృద్ధులకు,మహిళలకు,వికలాంగులకు, నిరుపేదలకు సుమారు 4 లక్షలు విలువ చేసే దుప్పట్లు, చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. వీటితో పాటు తమ బృందం స్వయంగా వండిన భోజనం ప్యాకెట్లు, బాబా వారి ప్రసాదం అందజేసారు. ఈసందర్భంగా ట్రస్ట్ అధినేత మధుసూదనరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుండి తమ బృందం 50 మంది సభ్యులుతో విశాఖపట్నం నుండి ద్రాక్షారామ వచ్చి పేద ప్రజలకు బాబా ఆశీస్సులు తో సేవ చేయడం మా అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ద్రాక్షారామ బెస్తావీధిలో తమ బృందం స్వయంగా భోజనం వండి ప్యాకింగ్ చేసి వచ్చిన వారందరికీ పంపిణీ చేశామని తెలిపారు.ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ పి.సుజాత దంపతులు విచ్చేసారు.మా సంస్థ ప్రతీ రోజూ విశాఖపట్నం లో కే.జీ.ఎచ్ వద్ద 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాబా ఆశీస్సులుతో తాము నిత్యం పేద ప్రజలకు చేస్తున్న సేవలు ఎంతో తృప్తిని కలిగిస్తున్నాయని మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాట్ల అప్పారావు, యాట్ల నాగేశ్వరరావు, మాకం కామేశ్వరరావు, విసా ప్రగడ కృష్ణమూర్తి, మాకం పద్మావతి, యాట్ల రోజారాణి , యాట్ల విజయ, యాట్ల లక్ష్మీ, మాకం లక్ష్మీ మరియు ట్రస్ట్ సభ్యులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావుకి సాంబశివరావు దంపతులు పరామర్శ.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిది.**



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు ఇటీవల తల్లి పరమపదించిన సందర్భంగా రాష్ట్ర టీడీపీ బి.సి సెల్ కార్యదర్శి పెంకే సాంబశివరావు వారి సతీమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ సర్పంచ్ సతీష్ రావును వారి స్వగృహంలో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.డా: బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ రొక్కాల సత్తిబాబు,తాళ్ళరేవు మండల బిజెపి ఇంచార్జి దూడల శంకర నారాయణ కాంట్రాక్టర్ కాకిలేటి రాంబాబు,గ్రామస్థులు తదితరులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును పరామర్శించారు.

## సీఆర్ఎంటి సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



రావులపాలెం - సీఆర్ఎంటి ఉద్యోగుల ఆత్మగౌరవ దీక్షా శిబిరం నుంచి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఆర్ఎంటి ప్రతినిధులు గౌరవ జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ఐఏఎస్ ని కలసి, తమ సమస్యలను వివరంగా వివరించారు. సీఆర్ఎంటిలకు ఎదురవుతున్న సమస్యలు, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, భద్రతా అంశాలు తదితర విషయాలను కలెక్టర్‌కు అవగాహన కల్పిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించాలని వారు కోరారు. సీఆర్ఎంటి ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## కుంచే రమణారావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ చింతాఅనురాధ

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి ,**



అమలాపురం వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కుంచే రమణరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ , ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దంగేటి రాంబాబు ,మోటూరి సత్యం కాపు ,నక్క చంద్రశేఖర్ , అంబికా శ్రీను యనమదల పల్లంరాజు గతదితరులు పాల్గొన్నారు,ద

## రహదారులు మంజూరుపై కాజులూరు కూటమి శ్రేణులు హర్షం.

**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిది.**



కాజులూరు మండల పరిధిలో సుమారు 16 కోట్ల రూపాయలతో తొమ్మిది రహదారి మంజూరు పట్ల కాజులూరు మండలం కూటమి శ్రేణులు వర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో ఉమ్మడి పార్టీ కార్యాలయం నందు ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల కేంద్రంలో కూటమి శ్రేణులు సమావేశం నిర్వహించారు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రామచంద్రపురం స్థానిక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు, ఇందులో భాగంగా నియోజకవర్గానికి కొత్తగా రోడ్లు వేయడానికి ప్రత్యేకంగా కాజులూరు మండలానికి సుమారు 15 .97 కోట్ల రూపాయలు కేటాయించడాన్ని మండల ప్రజానీకంతో పాటు మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు, అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలల కాలంలో రామచంద్రపురం నియోజకవర్గానికి 155 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేశారని, మంత్రి సుభాష్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సంకల్పానికి అద్దం పడుతుందని అన్నారు .గొల్లపాలెం కుయ్యేరు రోడ్డు పూర్తి చేయడం కూడా నాలుగు నెలల సమయంలోనే మంత్రి సుభాష్ చేతుల మీదుగా పూర్తవుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కృష్ణ చైతన్య, తెలుగుదేశం మండల క్లస్టర్ ఇన్చార్జి వనుం వీరబ్రహ్మం, జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, జనసేన ప్రసార కమిటీ అధ్యక్షులు చోడిశెట్టి శ్రీనివాస్ , యాళ్ల రవికుమార్, సొసైటీ అధ్యక్షులు యాళ్ళ వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షులు యాళ్ళ సత్యనారాయణ, వార్డ్ మెంబర్స్ పడాల పాండురంగ యాళ్ల సత్తిబాబు, జగన్నాథ వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పుల్లెపు నాని కూటి రంజిత్ కుమార్, జనసేన గ్రామ అధ్యక్షులు కమిడి వీరబాబు అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలకు కామవరపుకోట జడ్పీహెచ్ ప్లస్ విద్యార్థిని ఎంపిక

**ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట**



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బొల్లిపోయిన శ్రావణి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి పాఠశాల మరియు జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. 9వ తరగతి చదువుతున్న శ్రీ కుమారి బులుబోయిన శ్రావణి సాఫ్ట్బాల్ పోటీల నందు ఇటు వల జడ్పీహెచ్ఎస్ వీరవాసరంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 గర్ల్స్ సాఫ్ట్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి జి శ్యామల దేవి గారు శిరీష్ గారు షణ్ముఖం గారు వెల్లడించారు. పాఠశాల యాజమాన్యం ప్రశంసలు. విద్యార్థి సాధించిన ఈ అపూర్వ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు వివిఎస్ గౌహరాజు గారు స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్, పేరెంట్స్ ,ఈ విద్యార్థిని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామలాదేవిగారి ప్రోత్సాహం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామలాదేవి గారు మాట్లాడుతూ విద్యార్థిలో క్రీడా నైపుణ్యం ఉందని జాతీయస్థాయిలోనూ పథకం సాధించే సత్తా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మల్లికార్జున స్వామికి విశేష పూజలు

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



మార్గశిర మాస బహుళ ఏకాదశి సందర్భంగా ఆగిరిపల్లి గ్రామం శోభనగిరి గట్టుపై గల బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలరసాభిషేకం, స్నపన, ప్రత్యేక అలంకరణ, సహస్రనామార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి చే నీరాజన, మంత్రపుష్పం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## 250 కోట్లతో 220/33 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం....

**వైసిపి ఐదేళ్లలో ఒక్క విద్యుత్ సబ్ స్టేషన్ నోచుకోలేదు - మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**

**శాశ్వతంగా తీరనున్న ప్రజల విద్యుత్ కష్టాలు.**

**ప్రజాభూమి ప్రతి నిధి , పాలకొల్లు**




పాలకొల్లు నియోజకవర్గంలో 250 కోట్లతో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామని, అందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర జలవనూర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. పాలకొల్లు లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి సంబంధించి తొలిగా 160 కోట్లు నిధులు మంజూరు కాగా రెండో దశలో మరో 90 కోట్లు మంజూరు కానుందన్నారు. దీనికి అవసరమైన 12.84 ఎకరాల స్థలంను లంకలకోడేరు లో సేకరించడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో ప్రజలకు శాశ్వతంగా విద్యుత్ కష్టాలు తీరుతాయి అన్నారు. ఇప్పటివరకు పాలకొల్లు నియోజకవర్గంలో 130 కేవి విద్యుత్ సబ్స్టేషన్ నోచుకోలేదన్నారు. పక్కనే ఉన్న నరసాపురం, ఆచంట, భీమవరం నియోజకవర్గాల్లో ఉన్నాయని, వీటి ద్వారా విద్యుత్ వినియోగించుకుంటున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టాలని ఆలోచన చేసి లంకలకోడేరులో ఐదు ఎకరాల స్థలమును సేకరించిన ప్రభుత్వం మారడంతో ఆ పార్టీ నాయకులు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని 220/33 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి నిధులు తీసుకువచ్చానని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో కొత్తగా 6 విద్యుత్తు సబ్ స్టేషన్ లను తీసుకువచ్చానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ మొదటి సంవత్సరంలోనే నాగరాజు పేటలో విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభంతోపాటు మేడపాడుకు మరొకటి మంజూరు అయింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల విద్యుత్ కష్టాలను పట్టించుకోలేదని, కనీసం ఒక్క విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణాన్ని ఆ నాయకులు చేయలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండబట్టే అభివృద్ధి, సంక్షేమ అమలు జరిగేలా ప్రతిక్షణం పని చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి రామానాయుడు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర్ రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, బోనం చినబాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, శిడగం సూరి, బొప్పన హరి కిషోర్, బిట్టా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను నివారించేందుకు చర్యలు తీసుకోండి

**యు.కొత్తపల్లి ప్రజా భూమి**

**గుమ్మడి వారి హాఫ్ సారీ కార్యక్రమం లో ఉచ్చిల రవి ,**

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి ,**



గుమ్మడి చినబాబు ( చిట్టిబాబు ), గుమ్మడి స్వాతి దంపతుల కుమార్తె శరణ్య హాఫ్ సారీ కార్యక్రమం నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగిందని తెలిపారు, కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు ఉచ్చిల రవి కుమార్ , బిల్డర్ సిహెచ్ విజయ్ కుమార్, పల్లె కృష్ణ, బడుగు యాకోబ్ , గుబ్బల శ్రీనివాస్, జక్కరయ్య, ఉచ్చిల ప్రశాంత్, వినయ్, ప్రసాద్ నాయుడు, గోపి, నరేష్, భాను, సత్య నారాయణ, పెనుమాల రవి, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ,

## అమలాపురం లో పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ జనార్దన రావు కళ్యాణ మండపంలోనూ, పొట్టి శ్రీరాములు సర్కులర్ బజార్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లా డుతూ త్యాగమూర్తుల త్యాగాలను గుర్తించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేశారని వాటితో పాటు రాష్ట్ర రాజధాని అమరా వతిలో సుమారు 8 ఎకరాల స్థలంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు శరవేగముగా పనులు జరిపించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి త్వరలోనే జాతికి అంకితం చేయ నున్నారని త్యాగ మూర్తులు త్యాగాలను రాబోయే తరాల వారు గుర్తుంచు కునే విధంగా కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, సుబ్బాలమ్మ దేవస్థానం ధర్మకర్తల పాలకమండలి చైర్మన్ అప్పన వీరన్న మున్సిపల్ మాజీ చైర్మన్, పెచ్చెట్టి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నేతాజీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, వరదా సూరిబాబు తదితరులు పాల్గొని పొట్టి శ్రీరాము లుకినివాళులర్పించారు.

## వైసీపీ యువజన విభాగం నేత కొమ్మిన నరేష్ మృతి

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



మండలంలోని గుంటుపల్లి పంచాయతీకి చెందిన ఏలూరు జిల్లా వైసీపీ యువజన విభాగం నేత కొమ్మిన నరేష్ ( 46 ) సోమవారం ఉదయం చెరువులో పడి మృతి చెందారు. గుంటుపల్లి పక్కనే ఉన్న చెరువులో చేపలకు మేత వేసేందుకు వెళ్లిన నరేష్ ప్రమాద వశాత్తు తెప్ప తిరగబడడంతో మృతిచెందారు. అందరితోనూ కలివిగిగా ఉండే నరేష్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పంచాయతీలో వైసీపీలో కీలక నాయకుడిగా ఉండడంతో పాటు జిల్లా స్థాయిలో పార్టీ పరంగా యాక్టివ్‌గా ఉంటున్నారు. పోస్టుమార్టం అనంతరం నరేష్ మృతదేహాన్ని కొల్లివారిగూడెంలోని స్వగృహానికి తరలించారు. నరేష్ పార్థీవదేహానికి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కీసరి సరితా విజయ్ భాస్కర్‌రెడ్డి, దెందులూరు మండల వైసీపీ అధ్యక్షులు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నానితో పాటు పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులు అర్పించారు. మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణతో పాటు పలువురు వైసీపీ నాయకులు తమ సంతాపం తెలిపారు.

## సీఐటీయూ జెండా ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఆగిరిపల్లి మెయిన్ బజార్ తో పాటు నెక్కలం గొల్లగూడెం గ్రామంలో ఉన్న కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. రాజు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం. నరేష్, ఎస్. కోటేశ్వరరావు, కిరణ్, కె.వి.కె. ప్రసాద్, ఆర్. చంటి, ఆర్. రామకృష్ణయ్య, అయ్యప్ప, సిహెచ్. శ్రీను తదితరులు పాల్గొనగా, కుశలవ కంపెనీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాయంకుల ఆధ్వర్యంలో భారీగా తరలిన వైసీపీ శ్రేణులు

**- మండలంలో 10,500 సంతకాల సేకరణ**

**- 54 కార్లతో ఏలూరుకు భారీ ర్యాలీ**

**ప్రజాభూమి ప్రతినిధి,కామవరపుకోట**



రాష్ట్రంలో మెడికల్ కాలేజ్‌లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ ర్యాలీకి కామవరపుకోట మండలం నుంచి భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివెళ్లారు. నియోజకవర్గం నుంచి వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ఆధ్వర్యంలో మొత్తం 48 వేల సంతకాల సేకరణ జరగగా.. కామవరపుకోట మండలంలో మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 10,500 సంతకాల సేకరణ జరిగింది. సోమవారం ఏలూరులో జరిగిన నిరసనకు మండలం నుంచి రాయంకుల ఆధ్వర్యంలో మొత్తం 54 కార్లతో భారీ ర్యాలీగా వైసీపీ నాయకులు తరలి వెళ్లారు. రామన్నపాలెంలో మండల వైసీపీ కార్యాలయం దగ్గర నుంచి కొత్తూరు, ఆడమిల్లి, తడికలపూడి ఊరి చివర వద్దకు మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రారంభమైన ర్యాలీని విజయరాజు జెండా ఊపి ప్రారంభించగా.. ఏలూరు వరకు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు, మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కీసరి సరితా విజయ్‌భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల సంబర మహోత్సవం

**డాక్టర్ బెనర్జీ ని అభినందించిన మంత్రి నిమ్మల**


**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం గవరపేట గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వర సంబర మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన డాక్టర్ మల్ల వెంకట బెనర్జీ గ్రామంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంతో డాక్టర్ బెనర్జీని దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి నాయకులు మల్ల వెంకట మురళి, ఎల్లపు లోకేశ్వరరావు, వై వి సత్యనారాయణ, సూరిశెట్టి ఆదినారాయణ, దాడి వీరబాబు, బీశెట్టి ధార వెంకట శివ, పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, శ్రీ అష్ట బుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అయిన రేపాక ప్రవీణ్ భాను పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసిన అర్పించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మోటూరి నర సింహ మూర్తి, శ్రీకాకుళం మైధిలి, కామేశ్వరరావు, బోగవిల్లి నాగభూషణం, మామిడి వెంకటేశ్వరరావు, లీలా భవనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం ఎక్కడ? బాధితుల గోడు వినిపించేదెవరు?




**అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కుప్పం వాసుదేవా చారి**

**ప్రజా భూమి తొండూరు, :**
న్యాయం అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం. కానీ నేటి సమాజంలో అదే న్యాయం కోసం బాధితులు సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చట్టాలు ఉన్నప్పటికీ, వ్యవస్థలు ఉన్నప్పటికీ, అన్యాయానికి గురైనవారి గోడు గాలిలో కలిసిపోతోందన్న ఆవేదన సర్వత్రా వినిపిస్తోంది. "న్యాయాన్ని కాపాడే వారు లేరా?" అనే ప్రశ్న ప్రజల నోట తరచుగా వినిపిస్తోంది. చిన్న ఘటనల నుంచి తీవ్రమైన నేరాల వరకూ అనేక కేసులు న్యాయస్థానాల్లో పేరుకుపోతున్నాయి. వాయిదాల మీద వాయిదాలు, సాక్ష్యాల సేకరణలో జాప్యం, న్యాయ ప్రక్రియలోని సంక్లిష్టత వల్ల బాధితులు మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్నారు. కొన్నిసార్లు న్యాయం దక్కే సరికి జీవితం దెబ్బతిన్న స్థితిలో ఉంటుంది. దీంతో ఆలస్యమైన న్యాయం అన్యాయంతో సమానమనే భావన ప్రజల్లో బలపడుతోంది. పోలీసు వ్యవస్థ నుంచి న్యాయస్థానాల వరకూ రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి ఆరోపణలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రభావశీలులు చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేదలు, బలహీన వర్గాల వారు మాత్రం న్యాయ వ్యవస్థ గడప దాటడానికే భయపడుతున్నారు. న్యాయం డబ్బుతో కొలవబడుతోందన్న ఆరోపణలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. అయితే ఈ చీకట్లోనూ ఆశ కిరణాలు కనిపిస్తున్నాయి. నిజాయితీగల న్యాయమూర్తులు, ధైర్యంగా వాదించే న్యాయవాదులు, బాధ్యతాయుతంగా పనిచేసే కొంతమంది అధికారులు ఇప్పటికీ న్యాయాన్ని నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అన్యాయంపై గొంతెత్తే సామాజిక కార్యకర్తలు, పౌర సంఘాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ముందుకు వస్తున్నాయి. కానీ ఈ ప్రయత్నాలకు వ్యవస్థాగత మద్దతు లేకపోవడం పెద్ద సవాలుగా మారింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అత్యవసరం. కేసుల వేగవంతమైన పరిష్కారం, పారదర్శకత, సాంకేతికత వినియోగం, అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజల విశ్వాసం తిరిగి వస్తుందని వారు సూచిస్తున్నారు. అంతేకాదు, అన్యాయం చూసి మౌనంగా ఉండకుండా ప్రశ్నించే పౌరస్ఫూర్తి కూడా సమాజంలో పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. మొత్తానికి నేడు న్యాయం కోసం సాగుతున్న పోరాటం కేవలం కోర్టుల గదుల్లోనే కాదు%ఔ% వీధుల్లో, గ్రామాల్లో, ప్రజల మనసుల్లో కూడా జరుగుతోంది. న్యాయం ఒక వర్గానికో, ఒక వ్యక్తికో పరిమితం కాకుండా ప్రతి పౌరుడికి అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం, సమాజానికి భద్రత, భవిష్యత్తుకు ఆశ కలుగుతాయి.ద


## పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ పూర్తి చేసిన ఏపీ ప్రభుత్వం



**ప్రజా భూమి ప్రతినిధి అమరావతి:** పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో సరిపుచ్చిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. 6,100 మందిని రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు. వీరిలో 5,757 మంది ట్రైనింగ్ కు ఎంపిక అయ్యారు. సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, %ుూాుూా% కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్ లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. వీరందరికీ ఈ నెల నుంచి ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖలో నూతనంగా జాయిన్ అవుతున్న వారితో మంగళవారం సమావేశం కానున్నాను. మంగళగిరి ఎపిఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్ ను పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టింది. కొద్ది నెలల క్రితం మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం... నేడు 6,104 పోస్టులతో పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసింది. నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి గత ప్రభుత్వం మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. నియామకాల దగ్గరకు వచ్చే సరికి తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టింది. రిక్రూట్మెంట్ పై దాఖలైన 31 రిట్ పిటిషన్లు న్యాయస్థానాల్లో చట్టబద్ధంగా సమాధానం చెప్పి సమస్యను పరిష్కరించింది. పరీక్షలు కూడా రికార్డ్ టైమ్‌లో పారదర్శకంగా నిర్వహించారు. 60 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించారు. ఇప్పటికే అభ్యర్థులు ఆయా జిల్లాల్లో నియామక పత్రాలు తీసుకున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగా ఎంపికైన ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు కూడా హాజరవుతారు. పోలీసు శాఖలోకి కొత్తగా వస్తున్న వారికి స్వాగతం పలికేందుకు, వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు స్వయంగా సిఎం ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారు. ఈ నెల 22 నుంచి వారికి ట్రైనింగ్ ప్రక్రియ మొదలు కాబోతోంది.

## ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం: సీఎం చంద్రబాబు

**ప్రజా భూమి ప్రతినిధి హైదరాబాద్**



ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

## జిల్లాలో విజయవంత మైన కరపత్రాల సేకరణ కార్యక్రమం

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



డా:బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 7 నియోజక వర్గాల నుంచి మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ జిల్లా నియోజకవర్గల నుంచి సేకరించిన పత్రాలను సోమవారం ప్రజా ఉద్యమం విజయ వంతం చేయడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అమలా పురం పార్లిమెట్ కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ,జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ,అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ మరియు ఎమ్మెల్సీ తోట త్రిమూ ర్తులు,బొమ్మి ఇశ్రాయేల్, కుడుపూడి సూర్యనారా యణ రావు ,రాజోలు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు ,ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్,రామచంద్రాపురం నియోజకవర్గ కో-ఆర్డినే టర్ పిల్లి సూర్యప్రకాశ్ , గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అమలా పురం పార్లిమెంట్ పరిశీలకులు జక్కం పూడి విజయలక్ష్మి, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపరా యుడు ,రాష్ట్ర నాయ కులు చెల్లిబోయిన శ్రీనివాసరావు , వంట్టెద్దు వెంకన్న నాయుడు, యానం శ్రీను రాజు , పొగాకు శ్రీను,మరియు నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు ,

## పొట్టి శ్రీరాముల వర్ధంతి




**మహనీయుల త్యాగాలు గా విద్యార్థులు గుర్తించు కోవాలి**
**ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత**
**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**

శ్రీరాముల వర్ధంతిని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హిస్టరి, ఎకనోమిక్స్, పోలిటికల్ సైన్స్ విభాగాల ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు (1901-1952) తెలుగు ప్రజల కోసం, భాషా ప్రయుక్త ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవని అన్నారు. ఆయన గాంధేయవాదని స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ఆయన త్యాగం ఫలితంగా 1953లో తమిళనాడు రాష్ట్రం నుంచి విభజింపబడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం మే ఆయన ఆశయమని 58 రోజుల నిరాహారదీక్ష చేసిన తర్వాత 1952 డిసెంబర్ 15 తేది న మరణించారని ఆమె తెలిపారు. ఆనాడు పొట్టి శ్రీరాములు మరణ వార్త యావత్తు భారత దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించి, మూడు రోజుల తర్వాత ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిందని తెలియజేసారు.ఆ మహనీయుల జీవిత చరిత్రలు చదువుతూ వారిని గౌరవిస్తూ మనం కూడా ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ప్రిన్సిపల్ సునీత సూచించారు. ఈ కార్యక్రమమలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ డా. శివప్రసాద్ ఇతర అద్యపకులు వి రామ రావు , కె. సురేశ్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా, శ్రీ లక్ష్మి , కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా, సతీష్ పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

## పులివెందులలో అసలు ఏమి జరుగుతుంది ?

**మత ద్వేషాలు రెచ్చగొడుతున్నది ఎవరు ??**
**అధికారుల ధోరణి మతాల పై చిచ్చు పెడుతున్నారా ??**
**ప్రజాభూమి,పులివెందుల**

పులివెందులలో అసలు ఏమి జరుగుతుంది అని ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఎందుకంటే కొందరు మతాల చిచ్చు రగిలిస్తున్నారు. ఒక మతానికి సంబంధించి అధికారులు నోటీసులు ఇవ్వడంతో ఈ రచ్చ చాప కింద నీరుల పాకిపోయింది.కొందరు అధికారుల ధోరణి మతాల పై చిచ్చు పెడుతున్నా రా? అని ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఎందుకంటే పోలేరమ్మ గుడి వద్ద రోడ్డు పక్కన హిందువులు జైశ్రీరామ్ అనే ఒక జెండా నాటితే అధికారులు మొత్తం స్పందించారు. స్పందించడం అంటే జెండాను తొలగించాలని ముక్తకంఠంతో ముందుకు పోయారు. కొందరికి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలా ఉంటే గతంలో వేరే మతాలు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఆనాడు హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేసి నప్పుడు అధికారులు ఇప్పటివరకు ఎందుకు అలసత్వం వహించారు. ఆనాడు అధికారులు ఎందుకు స్పందించలేదు? ఈనాడు ఎందుకు ఆగమేఘాల మీద స్పందిస్తున్నారు. అధికారుల వెనక ఉండి నడిపిస్తుంది ఎవరు ?అనేది హిందూ సంఘాలలో ఒక ప్రశ్నగా మిగిలిపోయింది ఎందుకు అక్రమ కట్టడాలు తొలగించలేదు అని, అక్రమ కట్టడాలు తొలగించాలని ఎందుకు నోటీసులు ఇవ్వలేదు అని కొందరు హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అదే జెండాను తొలగించినప్పుడు ఇతర మతస్తులు నిర్మించిన కట్టడాలను తొలగింప చేస్తారా ?అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. భారతదేశంలోని చట్టాలు అన్ని మతాలకు ఒకటే విధంగా వర్తిస్తాయని, ఒకరికి ఒక విధంగా, మరొకరికి ఒక విధంగా వర్తించవు కదా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు జెండాతో పాటు ఇతర మతస్తులు ఏర్పాటు చేసిన అక్రమ కట్టడాలను తొలగిస్తారా వేచి చూడాల్సిందే. ఏది ఏమైనాప్పటికీ అందరికీ సమన్యాయం జరగాలని పలువురు కోరుతున్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాతః స్మరణీయులు

**మంత్రి కందుల దుర్గేష్**
**విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి**



దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు నాంది పలికారని, ఆయన త్యాగనిరతి వల్లే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన "అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణ దినం - భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం " కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ సహచర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రాలు ప్రెసిడెన్సీలుగా ఉన్న సమయంలో, భాషకు సంబంధం లేకుండా తెలుగువారు రెండవ పౌరులుగా పరిగణించబడిన నేపథ్యంలో 58 రోజులపాటు నిరవధిక నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్నారని అన్నారు. అనంతరం ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు ద్వారా దేశంలో వినూత్న మార్పుకు ఆయన మరణం నాంది పలికిందన్నారు. కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటులోనే కాదు, మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు భారత స్వాతంత్ర సమరంలో పాల్గొనడం జరిగిందని, ఊరు వాడ తిరిగి దళిత జనోద్ధరణకు కృషి చేశారని వివరించారు. ఈ క్రమంలో అనేక పర్యాయాలు నిరవధిక నిరాహార దీక్షలు చేయడంతో పాటు పలుమార్లు జైలుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని గుర్తించి, ఆయన స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు అమరావతిలో 58 అడుగుల అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. అంతే కాదు పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్న డిసెంబర్ 15 ను ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని, తద్వారా దేశం, జాతి, రాష్ట్రం కోసం ఆయన కష్టపడిన తత్వాన్ని భావితరాలకు అందించాలని క్యాబినెట్లో నిర్ణయించారని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాతః స్మరణీసీయులు అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని, జాతి పునర్నిర్మాణం కోసం పునరంకితం అవుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సమాజానికి పిలుపునిచ్చారు.

## రైతు బాగుంటే రాష్ట్రము బాగుంటుంది...

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్య ప్రభ**
**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేరు రిజర్వాయర్ నుంచి దిగువ ప్రాంతాల ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేశారు. శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తో కలిసిసాగునీటిని అధికారికంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ ప్రతిపాడు, పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం నియోజకవర్గాలకు చెందిన సుమారు 53 వేల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రస్తుతం 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నీటితో వేలాదిమంది రైతులు ప్రయోజనం పొందనున్నారని ఆమె పేర్కొన్నారు.వ్యవసాయం పటిష్టంగా ఉండాలంటే ముందస్తు చర్యలు అవసరమని భావించి, కాలువల్లో పూడిక తీత పనులు ముందుగానే చేపట్టడం, కాలువల అభివృద్ధి, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా వంటి చర్యలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే నినాదంతో కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యప్రభ రాజా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సీతానగరం ఆశ్రమంలో చిన్న జీయర్ స్వామిని కలిసిన ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర కమిటీ సభ్యులు



నూతనంగా నిర్మితమవుతున్న తూలగిరి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం (ఆంధ్రా భద్రాద్రి) అభివృద్ధి కమిటీ సభ్యులు విజయవాడ (సీతానగరం) చిన జీయర్ స్వామి ఆశ్రమంలో గల విజయకీలాద్రి పై శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నిర్మాణపు పనులు చివరి దశలో ఉన్న తూలగిరి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి క్షేత్ర ప్రారంభోత్సవానికి దివ్యమైన ముహూర్తాన్ని ఖరారు చేసి,ఆ పుణ్యకార్యం చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా జరిపించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించారు.గతంలో జరిగిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమానికి వచ్చిన సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం శ్రీ సీతారాముల విగ్రహాల ప్రాణ ప్రతిష్టకు మంచి ముహూర్తం పెట్టడంతో పాటు మీ ఆహ్వానాన్ని మన్నించి తప్పక విచ్చేస్తానని చిన్న జీయర్ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో అనంతపల్లి శ్రీనివాస్,సరళ దంపతులు,చాట్ల పుష్పా రెడ్డి, వెలుగూరి హరే రామ్,తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,పచ్చారి సూర్యప్రసాద్,కాలపురెడ్డి శ్రీనివాస్, కనపర్తి (తిరుమల శ్రీను),నేతి శ్రీనివాసరావు,కొమ్ముల లక్ష్మి, పొట్టి రమ తదితరులు ఉన్నారు.

## కళలకు పుట్టినిల్లు మన భారతదేశం : ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ.

**మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి: డాక్టర్ చప్పిడి.**

**రామచంద్రపురం ప్రజాభూమి ప్రతినిధి.**



కాకినాడ జిల్లా స్థానిక గాంధీ నగర్ గాంధీ పార్క్ కళావేదిక వద్ద గాంధీ పార్క్ ఫిట్నెస్ వాకర్స్ అసోసియేషన్ , ఆనందలహరి టీం ఆధ్వర్యంలో అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కేలిక సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టిల్లు అని భరతనాట్యం కూచిపూడి అలాగే యోగ వంటి అనేక సాంస్కృతిక కలలు భారతదేశంలోనే పుట్టాయని ఈ దేశ పౌరులమైనందుకు మనమందరం గర్వపడాలని అలాగే సోమవారం ఇక్కడ ఇంత చక్కటి నృత్య ప్రదర్శన ప్రదర్శిస్తున్న చిన్నారులందరికి దీవెనలు తెలియజేశారు ఇంతమంది చిన్నారులకు శిక్షణ ఇచ్చి ఈ కళలను బ్రతికిస్తున్న గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ కళలను కాపాడుకోవడం మన బాధ్యత అని, మనం నిత్యం ఎన్నో ఒత్తిడిల మధ్య బతుకుతున్నామని ఇటువంటి కార్యక్రమాలు చూసినప్పుడు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు అలాగే ఈ ప్రదర్శన ఇవ్వడానికి ఎంతో దూరం వైజాగ్, పాడేరు, మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఇంత చక్కని ప్రదర్శన ఇచ్చిన చిన్నారులు అందరు ముందు ముందు భవిష్యత్తులో ఎన్నో మంచి మంచి ప్రదర్శనలు ఇవ్వాలని కోరారు . అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులందరికీ ముఖ్య అతిథుల చేతులమీదుగా మెడల్స్ బహూకరించి సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోడి వెంకట్ సత్యవతి, భీమా, చలపతి, సూరిబాబు అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి కలిదిండి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రవీణ్, వనుం ఉపేంద్రనాథ్, ప్రియ, దేవంత్, ఆకుల శ్రీనివాస్, బండి సుజాత, దీప్తి, మోనా, వాసు తదితరులు పాల్గొన్నారు.

# స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్ గా అమరావతిలో అమరజీవి స్మృతివనం

**పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతిని అగ్రపథాన నిలిపేలా సుపరిపాలన**
**మూడు రాజధానుల పేరుతో గత పాలకుల మహా కుట్ర**
**గత పాలనలో రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి**
**అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి**
**పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

విజయవాడ, డిసెంబర్ 15: భావితరాలకు గుర్తుండిపోయేలా అమరజీవి పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆయన పోరాడిన 58 రోజులకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పొట్టిశ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం సత్కరించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి తెలుగు ప్రజల ఆస్తి అని అన్నారు. తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కలను ప్రాణాలు తృణప్రాయంగా అర్పించి 58 రోజుల్లోనే సాకారం చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములని సీఎం కీర్తించారు. అమరజీవి మరణంతో తెలుగు ప్రజలు ఉద్యమ బాట పట్టారని.. ఉద్యమ తీవ్రతను గుర్తించిన నాటి ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ఇస్తామని 1952 డిసెంబర్ 19న ప్రకటించారని అన్నారు. అమరజీవి త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం అవతరించిందని. కర్నూలు రాజధానిగా 1953, అక్టోబర్ 1 నుంచి తెలుగు ప్రజలకు స్వయం పాలన మొదలైందని వివరించారు. ఆ తర్వాత 1956,నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ భాషా సంయుక్త రాష్ట్రంగా ఏర్పాటైందని అన్నారు. ఈ తేదీలపై కొందరు రాజకీయ దుమారం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందుకే అమరజీవి ఆత్మార్పణ చేసిన దినాన్ని డే ఆఫ్ శాక్రిఫైస్ గా నిర్వహిస్తున్నట్టు సీఎం తెలిపారు. 2026 మార్చి 16న శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని...ఆ మహనీయుడిని శాశ్వతంగా స్మరించుకునేలా ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలిసేలా చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ఏడాది పాటు జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ 15న 58 రోజుల దీక్షకు గుర్తుగా, మనందరికీ స్ఫూర్తి నింపేలా రాజధాని అమరావతిలో శ్రీ పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. జయంతి రోజున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని,ఇందుకోసం 6.8 ఎకరాల స్థలం కేటాయించా మన్నారు. ఇందులో పొట్టి శ్రీరాములు స్మృతి వనం, అలాగే ఆయన జీవిత విశేషాలతో మ్యూజియం సిద్ధం అవుతోందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో ఇలా ఒకరి కోసం స్మృతి వనం నిర్మించడం ఇదే తొలిసారి అని.. ఇది శ్రీ పొట్టి శ్రీరాములుకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవమని ముఖ్యమంత్రి తెలిపారు.పొట్టిశ్రీరాములు త్యాగానికి గుర్తింపు ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. అందుకే 1985లో తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. 2003 ,మార్చి 10న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టి కేంద్రానికి పంపాం. ఆ తర్వాతే కేంద్రం జిల్లా పేరును పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నోటిఫై చేసింది. అలాగే చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షించాలని నిర్ణయించాం. భావితరాలకు గుర్తుండేలా దానిని మెమోరియల్ గా తీర్చిదిద్దుతాం. అలాగే ఆర్య వైశ్యుల సెంటిమెంట్ ను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుంది. ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమ్మవారు జన్మించిన పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామం పేరును వాసవీ పెనుగొండ అని మార్చాం. ఆర్య వైశ్యుల విన్నపం మేరకు కేస్ట్ సర్టిఫికెట్లలో మార్పులు చేస్తున్నామని సీఎం తెలిపారు. వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చినందుకు మహిళలు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియచేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.